తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 145 పేజీలు : 10+4 వెల : 8.00



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

నేడు నాగర్‌కర్నూలులో బిజెపి నవసంకల్ప సభ 3లో

కొత్త మలుపు తిరుగుతున్న సినీ నిర్మాత చౌదరి కేసు 7లో



## రష్యాలో తిరుగుబాటు!

అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగిన ప్రైవేటు మిలటరీ కంపెనీ చీఫ్ ప్రిగోజిన్

పలు సైనిక స్థావరాలు స్వాధీనం

మాస్కోవైపు కదులుతున్న వాగ్నార్ సైన్యం

ప్రిగోజిన్ అరెస్టుకు పుతిన్ ఆదేశం

**మాస్కో, జూన్ 24:** ఉక్రెయిన్‌పై యుద్ధంప్రకటించి తనదారికి తెచ్చుకునేందుకు వినియోగించిన ప్రైవేటు సైన్యమే ఇపుడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఎదురుతిరిగింది. దీనితో పుతిన్ ఇపుడు తన వేలితో తానే కంటిని పొడుచుకున్నట్లుగా మారింది. రష్యాఅధ్యక్షుడు పెంచి పోషించిన వాగ్నార్‌ప్రైవేటు మిలిటరీ కంపెనీ చీఫ్ ఏకంగా రష్యా మిలిటరీ ప్రభుత్వంపై తిరుగుబాటును ప్రకటించారు. ఉక్రెయిన్ ప్రధాన నగరాలను స్వాధీనంచేసుకోవడంలో కీలకంగాపనిచేసిన వాగ్నార్‌సైన్యం తమకు సరైన ఆయుధసామగ్రి,బలగాలను అందించడంలేదని, పైగా క్షిపణి దాడులకుపూనుకోవడంపై వాగ్నార్‌చీఫ్ తీవ్ర ≫2

# 30 నుంచి పోడు పంపిణీ

## 4,01,405 ఎకరాలకు పట్టాలు సిద్ధం

### ఆసిఫాబాద్ జిల్లాలో ప్రారంభించనున్న సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** రాష్ట్రంలో ఈనెల(జూన్) 30వ తేదీ నుంచి గిరిజనులకు పోడు భూములపట్టాలను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నిర్ణయించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని అసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి అదే రోజున సిఎం కెసిఆర్ లాంఛ నంగా ప్రారంభించనున్నారు. మంత్రులు,ఎమ్మెల్యేలు వారి వారి జిల్లాలు,నియోజకవర్గాల్లో అదే రోజు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్నారు. కాగా, ఈనెల 24(శనివారం) నుంచి 30 వరకు గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ చేయాలని సిఎం కెసిఆర్ ఇదివరకే నిర్ణయించారు. పోడు భూములపట్టాల పంపిణీ, అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై ఇటీవల సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించిన సిఎం.. పోడు భూముల పంపిణీ కార్యక్రమానికి తానే స్వయంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఈనెల 26 నుంచి రైతుబంధు నిధులు జమ చేస్తుండటంతో నేటి నుంచి పట్టాలు పంపిణీ చేసి...కొత్తగా పోడు పట్టాలు పొందిన గిరిజనులకూ రైతుబంధు వర్తింపజేయాలని అధికారులను గతంలో ఆదేశించారు. రాష్ట్రంలోని మిగతా అన్నదాతల మాదిరిగతానే వీరికి రైతుబంధు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వమే పోడు పట్టాలు పొందిన రైతుల బ్యాంకు ఖాతాల వివరాలను ఆర్థిక శాఖకు అందించేలా చర్యలు తీసుకోవాలని స్త్రీ,శిశు సంక్షేమ, గిరిజన శాఖ



మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆదేశించారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. శనివారం నుంచి పట్టాల పంపిణీ ప్రారంభం కావాల్సి ఉండగా.. కొన్నిఅనివార్య కారణాల చేత ఈనెల 30వ తేదీకి మార్చవలసి వచ్చింది. జాతీయ ఎన్నికల కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తుండడం,అందుకు సంబంధించి శుక్రవారం,శనివారం జిల్లా కలెక్టర్లకు శిక్షణాతరతులు నిర్వహిస్తుండటం అదేసందర్భంలో ఈనెల29న బక్రీద్ పండుగ కూడా వుండటం,వీటన్నిటి నేపథ్యంలో ప్రకటించిన కార్యక్రమాన్ని జూన్30కి మార్చడం జరిగింది. జూన్ 30న కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి సిఎం కెసిఆర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. పలువురు గిరిజనులకు సిఎంస్వయంగా పట్టాలు అందించనున్నారు. ≫2

## కొనసాగిన అవినాష్ విచారణ

### వివేకా హత్యకేసు:

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు శనివారం ఏడు గంటల పాటు సుధీర్ఘంగా విచారించారు. వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం ఇది ఐదవసారి. గత శనివారం సిబిఐ విచారణకు హాజరైన అవినాష్ రెడ్డి ఆదివారం కూడా 20 నిమిషాల పాటు రావడం తెలిసిందే. ఈసారి మాత్రం ఉ దయ పపది గంటలకు ≫2

# 'మెట్రో'ను విస్తరించండి

## అనుమతివ్వాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి హార్దీప్‌సింగ్ పూరిని కోరిన మంత్రి కెటిఆర్

### లింక్ రోడ్ల కోసం రూ.800 కోట్లు ఇవ్వండి

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రోరైలు ప్రాజెక్టు రెండోదశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అమోదం తెలపాలని పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హార్దీప్‌సింగ్ పూరిని కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి కెటిఆర్ శనివారం పలువురు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులను అందించారు. హైదరాబాద్ మెట్రోరైలు రెండవ దశకు అనుమతి ఇవ్వాలన్నారు. లకిడికపూల్ నుంచి బిహెచ్‌ఈఎల్ వరకు 26 కిలోమీటర్లు, నాగోల్ నుంచి ఎల్‌బినగర్ వరకు ఐదు కిలోమీర్ల మెట్రోకు ఆమోదంతో పాటు కేంద్రం ఆర్థిక సహాయం అందించాలని కేంద్ర మంత్రిని కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం మాదిరి పట్టణ పేదల కోసం ప్రత్యేక ఉపాధిహామి కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా అమలులోకి తీసుకునిరావాలంటూ మరో ≫2



శనివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పూరితో భేటీ అయిన మంత్రి కెటిఆర్



## ఢిల్లీకి రాజగోపాల్, ఈటల

### బిజెపి చీఫ్ నడ్డాను కలవనున్న నేతలు

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** అధిష్టానం పిలుపుతో శనివారం చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డిలు బయలు దేరి వెళ్లారు. శనివారం రాత్రి ఢిల్లీలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో ఏర్పడిన రాజకీయ పరిణామాలపై నడ్డాకు వారు వివరించారు. ఢిల్లీకి వెళ్లే ముందు రాజగోపాల్ మాట్లాడుతూ ఢిల్లీలో హైకమాండ్‌తో జరిగే సమావేశంలో తన అభిప్రాయాన్ని వివరిస్తానన్నారు. ప్రజల్లో ఉన్న అపోహలను పార్టీ తొలగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని, అందులో భాగంగానే మంత్రి కెటిఆర్‌కు కేంద్ర మంత్రులు అపాయింట్‌మెంట్ ఇస్తున్నారని, ఈ విషయాన్ని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్ర మంతి అమిత్ షాలు తలుచుకుంటే ఇప్పటికే తెలంగాణలో ≫2





శనివారం రాత్రి హైదరాబాద్‌లో భారీ వర్షం కురవడంతో రోడ్లపైకి చేరిన వరదనీరు

## కలకలం రేపిన మరో మెడికో ఆత్మహత్యాయత్నం!

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** రాష్ట్ర వ్యాప్తంగా సంచనలం సృష్టించిన మెడికో విద్యార్థిని ప్రీతి ఆత్మ హత్య సంఘటన మరువకమేందు జిల్లాలో మరో మెడికో ఆత్మహత్యయత్నానికి పాల్పడటం కలకలం రేపుతోంది. కేఎంసీలో పీజీ సెంకండ్ఇయర్ చదువుతున్న తాస్య తలనొప్పి తాళలేక మోతాదుకు మించి నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించింది. వెంటనే విద్యార్థినిని ఎంజిఎంకు తరళించగా వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. ఇప్పటికే సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులతో మెడికో ప్రీతి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఆ ఘటన మరువక ముందే మరో విద్యార్థిని ఆత్మహత్యకు యత్నించడం తీవ్ర సంచలనం రేపుతోంది.

# రష్యాలో తిరుగుబాటు!

>> ఆగ్రహం వ్యక్తంచేసాడు. దీనితో ఒక్కసారిగా అనూహ్యరీతిలో రష్యాపై దండయాత్రను ప్రారంభించాడు. మిలిటరీ స్థావరాలు ఉన్న రోస్తోవ్ ఆన్‌డాన్ నగరంలోకి ప్రవేశించి మిలిటరీ స్థావరాలను తమ అధీనంలోకి తెచ్చుకున్న వాగ్నార్‌చీఫ్ 62 ఏళ్ల యెవెగెని ప్రిగోజిన్ తాము రష్యా ప్రజలకోసం ప్రాణత్యాగంచేస్తామని ప్రకటించారు. తమసేవలు వాడుకున్న రష్యా రక్షణ మంత్రిత్వశాఖ తమపైనే దాడులకు పురిగొలిపిందని, తమసేనలు మాస్కోవైపునకు సైతం కదులుతున్నాయని ప్రకటించారు. తమను దేశద్రోహిగా అభివర్ణించడం రష్యా అధ్యక్షుడు చేసిన తప్పు అని పేర్కొంటూ సేనలను మాస్కోవైపు నడిపించడంతో ఇపుడు రష్యాకు సొంతనగరాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మిలిటరీస్థావరాలు, రోస్తోవ్‌లోని ఏరోడ్రోమ్ మా అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. మిలిటరీ నాయకత్వాన్ని గద్దెదించడమే తన లక్ష్యం అంటూ ప్రిగోజిన్ తెలిపాడు. రష్యా దక్షిణప్రాంత నగరం వోరోనెజ్‌లోని ఇంధన డిపో దగ్ధంచేసినట్లు మేయర్ వెల్లడించారు. వాగ్నార్ తిరుగుబాటుదారులే ఈ దుశ్చర్యకుపాల్పడినట్లు తెలిపాడు. రక్షణమంత్రిత్వశాఖ అలసత్వం వల్లనే తమకు సరైన సమయంలో ఆయుధాలు, ఇతర యుద్ధ సామగ్రి అందలేదని, అందువల్లనే వేల సంఖ్యలో సైనికులను కోల్పోయామని, మరింత నష్టం కలుగకుండా ఉండేందుకే తాము ఉక్రెయిన్‌నుంచి ఉపసంహరిస్తామని ఒకదశలో పుతిన్‌ను కూడా హెచ్చరించారు. తిరుగుబాటు నేతపై రష్యా ఎఫ్ఎస్‌బి సెక్యూరిటీ ప్రిగోజిన్‌ను పౌరయుద్ధాన్ని రెచ్చగొడుతున్నాడని, విద్రోహక చర్యలకింద కేసునమోదుచేసి వెంటనే ఆతడిని అరెస్టుచేయాలని ఆదేశాలు జారీచేసింది. మరోవైపు రష్యా రక్షణ దళాలు కూడాప్రిగోజిన్ మాటలు పట్టించుకోవద్దని, వాగ్నార్ విధులు కొనసాగించాలని ప్రోత్సహిస్తోంది. వారి భద్రతకు మాదే హామీ అని చెపుతోంది. గడచిన 16 నెలలుగా ఉక్రెయిన్‌పై నిర్వహించిన రష్యా దండయాత్రలో వాగ్నార్ కీలకపాత్రపోషించింది. అనేక నగరాలను స్వాధీనంచేసుకోవడంలో రష్యాసేనలకు సహకరించింది. మొత్తం 25వేలమంది ఉన్నామని, మరో 25 వేలమంది వరకూ పోరాటంచేస్తారని, అందరూ కూడా అవసరమైతే రష్యాప్రజలకోసం చనిపోతామంటూ టెలిగ్రామ్ సందేశం ఇచ్చాడు. ఉక్రెయిన్‌లోని తమసేనలపై నిర్వహించిన క్షిపణి దాడులవల్ల వందలాదిమందిచనిపోయారన్నారు. పిఎంసి వాగ్నార్ కమాండర్ల మండలి వెంటనే రష్యా సైనికమండలిని రద్దుచేయాలని నిర్ణయించి వెంటనే తిరుగుబాటుకు దిగుతున్నట్లుప్రకటించింది. ఈ అరాచకానికి ఒక ముగింపు పలకాలని చెపుతున్నారు. రోస్తోవ్‌నగరాన్ని స్వాధీనం చేసుకున్న వాగ్నార్‌సేనలు ఇపుడు మాస్కోవైపు దూకుడుగా పోతున్నాయి.

పరిస్థితిని గమనించిన రష్యాసేనలు రంగంలోకి దిగాయి. వీధుల్లో సైనిక వాహనాలు గస్తీతిరుగుతున్నాయి. అవసరమైతే బాంబులువేసి అయినా వాగ్నార్‌ను దారికితీసుకురావాలని రష్యా చూస్తోంది. సాయుధతిరుగుబాటుకు కుట్రపన్నారన్న అభియోగంపై ప్రిగోజిన్‌పై కేసునమోదుచేసి అరెస్టుకు ఆదేశాలు జారీచేసారు. ప్రస్తుతం రష్యాలోజరుగుతున్న పరిస్థితులపై నాటో దేశాలు బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, అమెరికా దేశాలు నిశితంగాపరిశీలిస్తున్నాయి. ఇదిలా ఉంటే రష్యామిలిటరీ హెలికాప్టర్లు తిరుగుబాటుదారుల కాన్వాయ్‌పై కాల్పులుజరిపాయి. ఇప్పటికే సగానికిపైగా రెబెల్ కాన్వాయ్ మాస్కోవైపునకు వెళుతుండటంతో ఇక మిలిటరీ హెలికాప్టర్లు పైనుంచి కాల్పులు ప్రారంభించాయి. ఇపుడు మాస్కో స్వాధీనంచేసుకుంటామని ప్రకటించిన వాగ్నార్‌చీఫ్‌ప్రకటనకు అనుగునంగానే అతిపెద్ద కాన్వాయ్ అటుగా సాగుతోంది. ఇదిలా ఉంటే వాగ్నార్‌సేనలకు స్టోమ్‌జెడ్ గ్రూప్‌మద్దతుపలికింది. రష్యాజైళ్లనుంచి బలవంతంగా నిర్బంధించిన ఖైదీల సమూహాన్ని స్టోమ్‌జడ్ అని పిలుస్తారు. రష్యా రక్షణశాఖ దీనిని ఏర్పాటుచేసింది.

**రష్యా భద్రతకు పెనుముప్పు-వ్లాదిమిర్‌పుతిన్**

వాగ్నార్ సాయుధ తిరుగుబాటుపై రష్యా అధ్యక్షుడు పుతిన్ స్పందించారు. భద్రతకు పెనుముప్పు అని ఇదొక అంతర్గత విద్రోహక చర్య అని పేర్కొన్నారు. ప్రిగోజిన్ తిరుగుబాటు ఒకవిధంగా ఒక సోదరుడు మరో సోదరుడిపై చేస్తున్న దాడిలాంటిదని, విద్రోహులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. రష్యా దేశప్రజలకోసం తిరుగుబాటుదారులను అణిచివేసేందుకు ఏస్థాయికైనా వెళతానని అన్నాడు. వెంటనే లొంగిపోవాలని హెచ్చరించారు. సొంతలాభంకోసం వాగ్నార్ చీఫ్ ద్రోహంచేస్తున్నారన్నారు. ఇప్పటికే ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహించిన పుతిన్ కట్టడి కార్యాచరణ వెంటనే అమలుచేయాలని ఆదేశాలు జారీచేయడంతో రష్యా మిలిటరీ ధళాలు, యుద్ధ ట్యాంకులు వీధుల్లోకి వచ్చాయి. హెలికాప్టర్లలో మిలిటరీ బయలుదేరి అక్కడక్కడా రెబెల్ కాన్వాయ్‌పై కాల్పులుజరిపింది.

**లొంగుబాటు ప్రశ్నేలేదు: ప్రిగోజిన్**

పుతిన్ ప్రసంగం వీక్షించిన వాగ్నార్‌చీఫ్‌ప్రిగోజిన్ లొంగిపోయే ప్రశ్నేలేదని స్పష్టం చేసారు. రష్యా అధ్యక్షుడు తనను తప్పుగా చిత్రీకరించారని, వాగ్నార్ యోధులను దేశద్రోహులుగా వర్ణించారని గుర్తుచేసారు. మాతృభూమిపై అధ్యక్షుడు ఘోర తప్పులుచేస్తున్నారని, మేమంతా దేశభక్తులమని దేశం కోసం ప్రాణాలిస్తామని ప్రకటించాడు. అధ్యక్షుడు లేదా ఎఫ్ఎస్‌బి మరో ఇతర ముఖ్యులో చెప్పారని లొంగిపోవడం అనేది మా సైన్యంలోనే లేదన్నాడు. ఇప్పటికే ఒకనగరం మాఅదుపులో ఉందని, మాసేనలు మాస్కోవైపు కదులుతున్నాయన్నారు. రష్యాకు త్వరలోనే కొత్త అధ్యక్షుడు వస్తారని, మిలిటరీ నియంతృత్వాన్ని రూపుమాపడమే తమ లక్ష్యమని వాగ్నార్ చీఫ్ పేర్కొన్నాడు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 847265
2nd Prize Rs.7000/- 79649
3rd Prize Rs.3500/-
04669 05493 11904 18983 19038
20425 28301 32886 41139 47802
4th Prize Rs.200/-
2842 3599 4228 5396 5729 6696 7073
7182 8167 8396
5th Prize Rs.100/-
2666 3586 4045 5209 6330 6540 8380
8641 9454 9823
6th Prize Rs.50/-
0116 1379 2698 4199 5691 7886 8687
0128 1479 2722 4336 5774 7890 8822
0363 1480 2745 4405 5780 7905 8916
0423 1492 3124 4452 5929 7914 8929
0501 1829 3130 4458 6339 7926 9129
0502 1851 3157 4541 6472 7994 9478
0860 1997 3159 4553 7044 8048 9514
0936 2090 3270 4683 7100 8069 9525
0952 2253 3300 4692 7312 8115 9880
1075 2437 3313 4806 7313 8165 9908
1089 2451 3469 4837 7372 8182
1169 2553 3843 5373 7472 8235
1228 2580 3949 5554 7622 8277
1301 2585 4134 5562 7649 8370
1355 2611 4176 5679 7773 8609

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 252937
2nd Prize Rs.7000/- 57876
3rd Prize Rs.3500/-
06730 07473 11859 31508 45516
60008 61170 66886 78183 80222
4th Prize Rs.200/-
1377 2181 3983 5017 6437 8245 8472
8763 9037 9483
5th Prize Rs.100/-
2690 3349 4224 4324 4985 6337 6853
7425 7600 7627
6th Prize Rs.50/-
0051 1124 2891 4069 5460 6732 8381
0099 1183 2947 4113 5464 6857 8454
0216 1313 3071 4151 5674 6955 8980
0415 1408 3100 4164 5773 7000 8991
0426 1693 3253 4218 5818 7275 9045
0521 1750 3258 4285 5836 7368 9578
0836 1760 3374 4346 5947 7489 9677
0902 1884 3470 4457 6112 7492 9794
0947 2017 3616 4514 6126 7504 9817
0960 2047 3675 4601 6148 7623 9966
0973 2254 3754 4896 6149 8080
0996 2355 3801 4984 6178 8182
1087 2389 3994 5049 6218 8201
1118 2411 4034 5159 6369 8352
1123 2639 4063 5217 6597 8354

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 189754
2nd Prize Rs.7000/- 98309
3rd Prize Rs.3500/-
15498 19731 53717 57499 67225
75031 87546 88341 96628 97739
4th Prize Rs.200/-
0100 3970 4356 5038 5330 7759 7791
7867 7919 7991
5th Prize Rs.100/-
0102 2265 3675 3921 5354 6006 6296
8283 8729 9104
6th Prize Rs.50/-
0185 2056 3697 4584 6665 8147 8940
0474 2136 3749 4819 6751 8149 9143
0547 2225 3752 4823 6778 8154 9174
0567 2246 3810 4994 6855 8264 9293
0624 2366 3901 4996 7093 8286 9463
0637 2399 3955 5025 7129 8316 9587
1054 2706 4017 5232 7230 8493 9645
1254 2901 4070 5243 7293 8564 9686
1261 3330 4091 5387 7378 8590 9807
1345 3335 4228 5435 7454 8621 9984
1355 3337 4235 5564 7703 8657
1546 3352 4242 5661 7849 8781
1634 3471 4467 5887 7879 8858
1774 3546 4481 5968 8049 8860
1870 3676 4543 6233 8060 8883

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 687771
2nd Prize Rs.7000/- 35790
3rd Prize Rs.3500/-
04959 15256 40446 41611 52693
62931 70610 72901 76996 91064
4th Prize Rs.200/-
0721 1026 1935 3444 4361 4533 4878
7599 9370 9518
5th Prize Rs.100/-
0412 0770 1381 2214 2613 5482 5528
6282 8902 9569
6th Prize Rs.50/-
0418 2326 3728 4737 6084 7957 9215
0682 2425 3785 4849 6225 7978 9251
0910 2578 3834 4924 6285 8078 9470
1181 2899 3860 5014 6354 8103 9471
1197 3173 3916 5060 6408 8128 9513
1307 3276 3920 5118 6522 8272 9555
1430 3331 3966 5139 6542 8291 9842
1510 3343 4107 5199 6567 8419 9852
1622 3476 4183 5369 6570 8714 9860
1824 3536 4262 5377 6586 8834 9970
1893 3560 4341 5410 6639 8840
1972 3633 4365 5416 6725 8883
2012 3672 4513 5718 7107 8922
2070 3700 4537 5974 7310 9054
2109 3712 4591 6049 7898 9094

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 454942
2nd Prize Rs.7000/- 34040
3rd Prize Rs.3500/-
08624 11369 30085 54696 54936
62467 66370 76889 83172 92294
4th Prize Rs.200/-
0239 0316 0903 1954 2932 4874 5118
5414 8233 8968
5th Prize Rs.100/-
0862 1081 1101 1780 2812 2899 4998
8131 9384 9739
6th Prize Rs.50/-
0318 1826 3441 5681 7138 7949 9323
0373 1993 3442 6050 7170 7957 9387
0392 2016 3734 6205 7214 8018 9426
0501 2237 3984 6330 7226 8118 9465
0741 2359 4127 6354 7246 8124 9544
0815 2407 4179 6502 7306 8288 9561
0894 2451 4301 6514 7329 8333 9605
0911 2512 4495 6589 7388 8547 9672
0927 2590 4501 6662 7406 8580 9758
1083 2658 4570 6679 7479 8871 9786
1088 2720 4657 6751 7513 8911
1357 2857 4805 6757 7627 9054
1475 3038 5110 6758 7662 9055
1550 3164 5283 7064 7748 9073
1728 3381 5603 7086 7786 9151

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 331793
2nd Prize Rs.7000/- 48298
3rd Prize Rs.3500/-
01681 09408 14719 26018 29310
61951 74072 79599 84859 89759
4th Prize Rs.200/-
1569 1729 2981 4393 5872 6942 7529
8614 9181 9745
5th Prize Rs.100/-
0328 1327 1786 3159 3835 5850 6070
6594 8051 9903
6th Prize Rs.50/-
0045 1528 3003 4685 6055 7782 9041
0053 1580 3009 4846 6062 8034 9098
0115 1744 3049 5002 6209 8079 9180
0121 1797 3173 5071 6262 8151 9380
0124 1883 3213 5184 6264 8220 9464
0131 2106 3275 5337 6286 8272 9544
0169 2112 3284 5422 6358 8307 9639
0334 2172 3335 5498 6390 8321 9730
0502 2343 3615 5639 6732 8348 9772
0525 2344 3649 5648 7002 8440 9860
0741 2379 3693 5688 7130 8470
0883 2394 3870 5765 7166 8554
1002 2632 4113 5772 7363 8557
1137 2677 4190 5828 7399 8709
1139 2968 4350 5974 7701 8964

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 549719
2nd Prize Rs.7000/- 69395
3rd Prize Rs.3500/-
03189 25221 35849 37203 37429
53992 55029 72689 81376 93469
4th Prize Rs.200/-
0082 0266 1719 3559 3935 6160 6523
7394 7926 8394
5th Prize Rs.100/-
0015 0843 0939 1140 1316 2492 3222
6579 6895 7379
6th Prize Rs.50/-
0022 1664 3174 4858 6134 7547 8593
0533 1996 3305 4922 6222 7859 8623
0575 2150 3422 4939 6234 7892 8841
0740 2231 3460 4942 6264 7959 8958
0803 2235 3492 4946 6311 7991 9115
0818 2418 3498 5055 6358 8123 9317
0856 2503 3879 5121 6505 8161 9581
1133 2614 3984 5318 6516 8162 9645
1288 2709 4439 5509 6617 8164 9722
1347 2727 4475 5532 6757 8186 9783
1359 2748 4524 5623 7082 8220
1395 2758 4686 5799 7164 8374
1419 2919 4687 6025 7211 8422
1421 2991 4689 6038 7375 8444
1490 3136 4726 6049 7421 8524

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 548629
2nd Prize Rs.7000/- 97061
3rd Prize Rs.3500/-
00742 17464 42541 48638 49198
66798 68129 78002 78158 83460
4th Prize Rs.200/-
1629 2030 3937 5060 6640 7603 9030
9267 9449 9645
5th Prize Rs.100/-
0974 4387 6105 6720 6983 7193 7435
7807 7935 9927
6th Prize Rs.50/-
0107 1113 2791 5079 7589 8987 9681
0204 1117 2813 5116 7605 9141 9718
0206 1155 2911 5294 7630 9166 9743
0252 1247 2965 5319 7744 9184 9785
0253 1288 3160 5330 7929 9306 9792
0292 1312 3281 5351 7951 9384 9829
0303 1466 3303 5619 7976 9388 9872
0502 1585 3702 5873 8065 9470 9945
0698 1750 3710 5925 8082 9546 9955
0725 1864 4002 6338 8130 9551 9970
0738 2034 4364 6541 8209 9603
0762 2292 4542 6930 8422 9640
0792 2473 4668 6991 8527 9660
0835 2659 4795 7389 8787 9671
0865 2701 4954 7546 8937 9676

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 829564
2nd Prize Rs.7000/- 64924
3rd Prize Rs.3500/-
25043 29302 41146 42824 50096
64873 70753 76567 78816 87549
4th Prize Rs.200/-
0042 0689 0857 2023 2063 3579 3961
6622 7524 7745
5th Prize Rs.100/-
0589 0722 2586 3493 3742 5488 6537
7486 8778 9422
6th Prize Rs.50/-
0006 1250 2281 4295 6023 7110 9102
0060 1318 2339 4476 6311 7260 9163
0068 1443 2433 4488 6350 7377 9190
0107 1531 2898 4544 6380 7657 9248
0330 1738 2999 4545 6423 7718 9510
0401 1810 3143 4615 6464 7991 9513
0406 1969 3194 4718 6488 8097 9542
0499 1977 3262 4840 6590 8127 9619
0506 2048 3430 4947 6598 8268 9625
0611 2058 3725 4967 6795 8278 9711
0828 2089 3862 5431 6810 8353
0889 2091 4155 5675 6874 8671
0970 2208 4222 5818 6898 8789
1100 2253 4266 5981 6936 8905
1189 2274 4276 6021 7098 9038

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 256299
2nd Prize Rs.7000/- 36826
3rd Prize Rs.3500/-
02775 04892 20084 20551 24815
55423 68162 86559 88166 98871
4th Prize Rs.200/-
0062 0204 0524 1023 2240 2527 2593
3620 3757 6482
5th Prize Rs.100/-
0357 1490 2127 2177 2928 4241 4512
7728 8094 8280
6th Prize Rs.50/-
0052 1188 3007 4254 5692 7490 8849
0153 1191 3073 4259 5772 7624 9027
0157 1205 3074 4400 5815 7662 9214
0232 1328 3211 4425 5977 7750 9259
0328 1465 3257 4426 6019 7848 9486
0399 1647 3420 4518 6450 7856 9499
0574 1707 3427 4567 6572 7986 9599
0686 1770 3544 4569 6630 8090 9663
0759 1895 3571 4676 6715 8164 9731
0827 1980 3711 5058 6872 8298 9947
0928 2207 3748 5205 6887 8340
0937 2308 3854 5589 6892 8412
0940 2618 3941 5607 7077 8462
1067 2852 4230 5674 7156 8677
1083 2945 4240 5682 7201 8824

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 583627
2nd Prize Rs.7000/- 37436
3rd Prize Rs.3500/-
15434 26713 37858 48433 59748
61205 72922 83720 94414 94711
4th Prize Rs.200/-
0018 3597 3912 4333 5027 6144 7888
8161 8822 9116
5th Prize Rs.100/-
0419 0715 1670 1697 3531 5306 5910
5983 7691 9085
6th Prize Rs.50/-
0141 1223 2954 4250 5490 7412 8694
0208 1228 3030 4280 5752 7421 8737
0232 1264 3086 4293 5858 7441 8811
0256 1459 3128 4427 5873 7516 8928
0291 1605 3172 4452 5896 7702 8967
0361 1608 3177 4511 5985 7949 8968
0603 1819 3211 4588 6193 8001 9595
0651 2179 3319 4698 6505 8075 9694
0845 2251 3393 4852 6790 8145 9718
0850 2253 3427 4877 6917 8318 9819
0940 2619 3618 5029 6973 8339
1124 2631 3867 5082 7100 8460
1147 2816 3880 5087 7131 8489
1156 2876 4156 5353 7270 8533
1212 2898 4228 5487 7298 8629

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 836808
2nd Prize Rs.7000/- 58789
3rd Prize Rs.3500/-
14497 25742 36477 47555 58499
69248 71440 82134 82986 93550
4th Prize Rs.200/-
4447 5351 5699 5818 5907 6399 7805
8276 8556 9811
5th Prize Rs.100/-
1463 4384 4613 4647 5092 5657 7329
8081 9300 9555
6th Prize Rs.50/-
0071 1735 3266 5200 6699 7778 9134
0151 1855 3409 5274 6778 7786 9178
0293 2039 3554 5289 6863 7969 9330
0409 2413 3752 5635 6899 8009 9368
0544 2554 3963 5656 6999 8304 9400
0570 2601 4059 5725 7011 8417 9430
0579 2647 4197 5820 7040 8571 9525
0627 2685 4217 6009 7151 8676 9898
0737 2797 4451 6060 7212 8694 9913
0814 2806 4474 6202 7283 8766 9955
1027 2900 4484 6251 7394 8833
1172 2921 4541 6305 7478 8836
1438 2993 4588 6379 7581 8923
1660 3021 4744 6435 7682 8982
1703 3158 4910 6503 7686 9002

# మహారాష్ట్రలో బిఆర్ఎస్ తొలి విజయం

## సర్పంచ్ స్థానం ఏకగ్రీవం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్24:** మహారాష్ట్ర రాజకీయాల్లోకి కొత్తగాఅడుగు పెట్టిన బిఆర్ఎస్ బోణి ప్రారంభించింది. తొలి ప్రయత్నంలో సర్పంచ్ పదవిని సొంతం చేసుకుంది. ఛత్రపతి శంభాజీనగర్ జిల్లా గంగాపూర్‌లోని సావ్‌ఖేడా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపరిచిన సుష్మా విష్ణు ములే సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సుష్మా విష్ణు ములూ సర్పంచ్‌గా ఎన్నికవ్వడంతో... బిఆర్ఎస్ పార్టీ మహారాష్ట్రతో పాటు గంగాపూర్ ఖుల్తాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టినట్లు అయింది. ఈఎంపిక ప్రక్రియను స్వయంగా బిఆర్ఎస్ నాయకులు పర్యవేక్షించి...గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎంపిక ప్రక్రియను చేశారు. సర్పంచ్ ఎన్నికలో సభ్యులందరి తరఫున సుష్మా విష్ణు మూలేనే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో మహారాష్ట్రలో బిఆర్ఎస్ అడుగుపెడుతూ తన ఉనికి చాటుకుంది. గంగాపూర్ నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి అధిక సంఖ్యలో ఇతర పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు వచ్చి చేరుతున్నారు. ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ అక్కడ పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది.

# అధిష్ఠానం పిలుపు..

## ఢిల్లీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. పార్టీలో నెలకొన్న పరిస్థితులపై ఆరా!

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** బిజెపి అధిష్టానం తెలంగాణలో నెలకొన్న పరిస్థితులుపై దృష్టిసారించింది. పార్టీలో నెలకొన్న పరిస్థిలపై అగ్రనేతలు ఆరా తీసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌తో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలను ఢిల్లీకి రావాలని సూచించింది. తాజాగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సైతం ఢిల్లీకి రావాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో శనివారం కార్యక్రమాలన్నింటిని రద్దు చేసుకుని ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. కాగా ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డిలతో అధిష్టానం నిర్వహించే భేటిలో పాల్గొననున్నారు. కర్ణాటక ఎన్నికల తరువాత తెలంగాణ బిజెపిలో నేతల మధ్య గ్యాప్ రావడంతో పాటు నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీలో ఉన్న స్తబ్ధతతను తొలగించాలని అధిష్టానం భావించింది. అసంతృప్తి నేతలను బుజ్జగించే పనిలో అధిష్టాం ఉంది. రాష్ట్రంలో పరిస్థితులపై జాతీయ అధ్యక్షులు నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈటల రాజేందర్, రాజగోపాల్‌రెడ్డిలు పార్టీకి ఎందుకు దూరంగా ఉంటున్నారన్న అంశాలపై ఆరా తీస్తున్నారు. నేతల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుకు చెక్ పెట్టాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంది. కాగా అధిష్టానం శుక్రవారం పిలుపురావడంతో చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌తో పాటు, రాజగోపాల్‌రెడ్డి శనివారం మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# కొనసాగిన అవినాష్ విచారణ

>> కోఠిలోని సిబిఐ కార్యాలయానికి వచ్చిన అవినాష్ రెడ్డి సాయంత్రం ఐదు గంటలకు వెళ్లిపోయారు. కాగా ముందస్తు బెయిల్‌కు ముందు పలుమార్లు అవినాష్ రెడ్డి సిబిఐ విచారణకు హాజరైనా గత మే నెలలో వరుసగా మూడుసార్లు విచారణకు రాకుండా దుమ్మా కొట్టడం విదితమే. ఒక దశలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు సిద్ధం అయ్యారనే వార్తలు కూడా వచ్చాయి. ఇదే సమయంలో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ గత నెల 31న ముందస్తు బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేయడంతో దీనిపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. అవినాష్‌రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే సమయంలో హైకోర్టు కొన్ని షరతులను విధించింది. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ విచారణకు హాజరు కావాలని ఆదేశించడంతో ఇందులో భాగంగా వివేకా హత్య కేసులో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన తరువాత అవినాష్ రెడ్డి ఐదవసారి సిబిఐ విచారణకు హాజరయ్యారు. ఇదే సమయంలో విచారణ నిర్వహించేందుకు సిద్ధంగా వున్న ఐదుగురు సిబిఐ అధికారుల బృందం అవినాష్‌ని విచారించింది. వివేకాహత్య జరిగిన రోజున అవినాష్‌కి వచ్చిన ఫోన్‌కాల్స్‌తోపాటు ఇతర అంశాల గురించి సిబిఐ అధికారులు ఆయనను ప్రశ్నించారని సమాచారం. సాయంత్రం ఐదు గంటల వరకు అవినాష్ రెడ్డిని సుధీర్ఘంగా విచారించిన సిబిఐ అధికారులు ఈ సందర్భంగా వీటితో పాటు మరిన్ని ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది.




మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై
శనివారం న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న ఆందోళనకారులు

# 30 నుంచి 'పోడు' పంపిణి

>> అనంతరం నూతనంగా నిర్మితమైన అసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి తన చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.

**4,01,405 ఎకరాల పోడు భూములకు పట్టాలు సిద్ధం**

తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాల పంపిణీకి సిద్ధమయ్యాయి. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,01,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాలను సిద్ధం చేశారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూరనుంది. మొదట ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. అయితే సాధారణ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ వచ్చింది. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో ఎలక్షన్ కమిషన్ బృందం సమావేశం జరుపుతోంది. దీంతో గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమం ఈ నెలాఖరుకు వాయిదా పడింది.

# 'మెట్రో'ను విస్తరించండి

>> ప్రతిపాదనను సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర పరిధిలో చేపట్టిన మిస్సింగ్, లింక్ రోడ్డు కార్యక్రమాలు వేగవంతంగా నడుస్తున్నాయన్నారు. ఇప్పటికే 22 మిస్సింగ్ లింగ్ రోడ్లను పూర్తిచేసామని, మరో 17 రహదారులు పూర్తికావొచ్చాయన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి పరిసర పురపాలికలకు మొత్తం 104 అదనపు కారిడార్లను నిర్మించేందుకు రూ.2400కోట్లు ఖర్చు అవుతుందన్నారు. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.800కోట్ల రూపాయలు అవుతుందని ఈ ప్రాజెక్టు కోసం నిధులను కేటాయించాలని కోరారు. హైదరాబాద్ నగరంతో భారీ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇప్పటికే పేరుకుపోయిన చెత్తను శుద్ధి చేయడంతో పాటు చెత్తను తరలించేందుకు అవసరాలను వాహనాలు, రవాణా కేంద్రాల నిర్మాణం వంటి వివిధ కార్యక్రమాల కోసం స్వచ్ఛ్ భారత్ మిషన్, కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం రూ.400కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయాలన్నారు. రూ.3050 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎయిర్‌పోర్టు ఎక్స్‌ప్రెస్ వే నిర్మానానికి 15శాతం నిధులను అందించాలని, రూ.450కోట్లు ఖర్చు అవుతాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో చేపడుతున్న ఎస్‌టిపిల నిర్మాణం కోసం రూ.3722కోట్లలో కనీసం 20శాతం రూ.744కోట్ల రూపాయలను కేటాయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిర్దేశించిన సిటిజన్ సెంట్రిక్ రిఫార్మ్స్ కింద బయోమైనింగ్, మానవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందని, వీటన్నింటి కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పురపాలికలలో చేపడుతున్న కార్యక్రమాలకు మొత్తం రూ.3777కోట్లు అవసరం అవుతాయని వీటి కోసం రూ.750కోట్లు కేటాయించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన శానిటేషన్ హబ్ కార్యక్రమంపై కేంద్ర మంత్రి హార్దీప్‌సింగ్ పూర్తి ప్రశంసలు కురిపించారు. ఇట్లాంటి వినూత్నమైన ఆలోచనలతో కూడిన శానిటేషన్ హబ్‌ల వలన పురపాలక అభివృద్ధిలో అనేక సవాళ్లకు సమాధానం దొరుకుతుందన్నారు. ఈ అంశంపైన తెలంగాణ రాష్ట్ర తన నమూనాను, ఆలోచనలను పంచుకోవాలన్నారు. త్వరలోనే తన మంత్రిత్వశాఖ ఢిల్లీలో ఏర్పాటు చేసే సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం పురపాలక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి కెటిఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఎస్‌ఆర్‌డిపి, లింకురోడ్లు, పారిశుధ్యం, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్, వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి అర్బన్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించేందుకు హైదరాబాద్‌కు రావాలని కేంద్ర మంత్రిని కెటిఆర్ ఆహ్వానించారు.



శనివారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి పీయూష్‌తో భేటీ అయిన మంత్రి కెటిఆర్

## వారం - వర్జ్యం

25-6-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం
ఉత్తరాయనం ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
సప్తమి రా.08-13; పుబ్బ ఉ.07-16
వర్జ్యం మ.03-07 ల 04-51
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా గడుపుతారు.

**వృషభం:** బంధు, మిత్రులతో మనస్పర్ధలకు ఆస్కారం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** ప్రశాంతత కరువవుతుంది. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**కర్కాటకం:** కుటుంబంలో మనస్పర్థలు. క్రయ-విక్రయాలు యథాతథం.

**సింహం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** శారీరక, మానసిక ఒత్తిడికి గురవుతారు. గృహ సౌఖ్యం.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. రుణాలు తీరుస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** వాహన యోగం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి.

**కుంభం:** మొండి బకాయిలు వసూలు. భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. అనుకోని ధన లాభ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వామపక్ష సీట్ల విషయం త్వరగా తేల్చాలి

## సిఎం అప్పాయింట్‌మెంట్ కోరిన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి , హైదరాబాద్, జూన్24:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో వామపక్షాల నేతలు చర్చలు జరపాలని నిర్ణయించారు. ఈనెల 21 మఖ్దూం భవన్‌లో సిపిఐ,సిపిఎం కార్యదర్శులు,ముఖ్యనేతలు సమావేశమై బిఆర్ఎస్‌తో చర్చలు జరపాలని ఏకాభిప్రాయానికి వచ్చారు.ఇందుకుగాను ఆ పార్టీ నేతలు సిఎం అప్పాయింట్‌మెంట్ కోరారు. ఒకటి,రెండు రోజుల్లో అప్పాయింటమెంట్ ఖరారు చేస్తామని సిఎంవో సమాచారం ఇచ్చింది. అప్పాయింట్‌మెంట్ ఖరారు కాగానే ముఖ్యమంత్రి కెసిఆర్‌తో సిపిఐ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం ఇతర నేతలు భేటీ కానున్నారు.ఎన్నికల్లో ఈ పార్టీలకు కేటాయించే సీట్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్‌పై వామపక్ష పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తుండటంతో సీట్ల విషయం త్వరగా తేల్చాలని,ఆలస్యం చేస్తే మొదటికే మోసం వస్తుందనే భావనలో వామపక్ష నేతలు ఉన్నారు.

## ఢిల్లీకి రాజగోపాల్, ఈటల

>> బిజెపిని అధికారంలోకి తీసుకుని వచ్చే అవకాశం ఉందన్నారు. కర్ణాటక ఎన్నికల తరువాత ప్రజల ఆలోచనలతో మార్పు వచ్చిందన్నారు. ఈ విషయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ మధ్య అవగాహన ఉందని అందరూ అనుకుంటున్నారని, ఈ విషయాన్ని అధిష్టానానికి చెప్తానన్నారు. ఈ అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందన్నారు.తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలు ఊహాగానాలు అన్నారు. కెసిఆర్‌ను గద్దెదించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.

# అభివృద్ధి, ఆరోగ్య రంగాల్లో తెలంగాణ అగ్రస్థానం



నిలోఫర్ ఆస్పత్రిలో ఎస్.ఎన్.సి.యు సెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, తలసాని, మహమూద్ అలీ

## ● నిలోఫర్ ఆస్పత్రిలో ఎస్.ఎన్.సి.యు సెంటర్‌ను ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, తలసాని, మహమూద్‌అలీ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జూన్ 24, ప్రభాతవార్త :** అభివృద్ధి, ఆరోగ్యరంగాల్లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నీతి అయో ర్యాంకింగ్స్‌లో రాజస్థాన్ 16, చతీష్‌ఘడ్ 10, హిమాచల్ ప్రదేశ్ 7, ఉత్తరప్రదేశ్ చిట్ట చివరి స్థానంలో ఉన్నాయని తెలిపారు. శనివారం నవజాత శిశువుల మరణాల శాతాన్ని తగ్గించేందుకు గాను నిలోఫర్ ఆసుపత్రిలో ఎస్.ఎన్.సి.యు సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు తన్నీరు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మహంతి, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుసేన్ మెరాజ్‌లు హాజరై ప్రారంభించారు. ఈ సదర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా నమోదవుతున్న మాతాశిశు మరణాల్లో 60శాతం పది దేశాల నుంచే అవుతుండగా అందులో భారత్ అగ్రస్థానంలో ఉదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్‌కి చెందిన యునిసెఫ్ ఇటీవల ప్రకటించడం సిగ్గుచేటన్నారు. నైజీరియా, పాకిస్థాన్, కాంగో, ఇథియోపియా, బంగ్లాదేశ్ వంటి దేశాలతో భారత్ పోటీ పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పరువు తీసిందన్నారు. ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో తల్లిబిడ్డల ఆరోగ్యాలకు కూడా మన దేశంలో భరోసా ఇవ్వలేకపోతున్నాం, ఇలాంటి అంశాల గురించి దేశ నాయకులు ఆలోచించాల్సింది పోయి రాజకీయాల గురించి మాట్లాడుతుండడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంఎంఆర్, ఐఎంఆర్ గణనీయంగా తగ్గించి దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా చేశారన్నారు. మరొకరికి జన్మనిచ్చే అమ్మకు, ఊపిరిపోసుకునే బిడ్డ ఆరోగ్యాలకు అనేక పథకాలు, కార్యక్రమాల ద్వారా సీఎం కేసీఆర్ భరోసా ఇస్తున్నారని తెలిపారు. మానవ సంపదే మహోన్నత సంపద అనే భావనతో సీఎం కేసీఆర్ పనిచేస్తూ, ప్రజల ఆరోగ్యం గురించి ప్రభుత్వం తలపిస్తే, ఓట్లు, సీట్లు, అనారోగ్య రాజకీయాలే పరమావధిగా ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేస్తుండడం సిగ్గుచేటన్నారు. నడ్డాలు, పాండేలు, సుక్విందర్ సింగ్, సుక్కులు సహా తెలంగాణ వచ్చి నీతులు చెప్పే బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆలోచించుకోవడంతో పాటు మా నుంచి నేర్చుకొని వెళ్లాలని సూచించారు.

విద్యా, వైద్య, వ్యవసాయ, ఐటీ, పరిశ్రమలు, సాగు, తాగునీటి రంగాలలో తెలంగాణతో పోల్చుకుంటే మీ పరిస్థితి ఎక్కడుందో తెలుసుకోవాలన్నారు. తెలంగాణ అగ్రస్థానంలో ఉంటే బిజెపి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు అధమ స్థానంలో ఉన్నాయని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రంతో పోటీ పడితే సంతోషిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు నీచ రాజకీయాలకు పాల్పడుతూ..అబద్దాలను పదేపదే మాట్లాడుతూ వాటికి గ్లోబెల్ ప్రచారం చేస్తున్నారని వాటిని కచ్చితంగా తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి. ఉషారాణి, నియో నటాలజీ విభాగం హెచ్ఓడి డాక్టర్ అలివేలు, డాక్టర్ సుధీర్, వైద్యులు కార్తీక్, స్వప్న, బద్రీనాథ్, సాదిక సిబ్బంది ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తక్షణమే ఏర్పాటు చేయండి

### సిఎస్ శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌తో సమావేశం

### ముగిసిన సిఇసి సభ్యుల బృందం పర్యటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 24:** అసెంబ్లీ ఎన్నికలు సజావుగా,సాఫీగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని, అవసరమైన సదుపాయాలు అన్నీ కల్పిస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ఎన్నికల సంఘం బృందానికి వివరించారు. అసెంబ్లీ ఎన్నికలపై సన్నద్ధతా సమీక్షలో భాగంగా ఈసీ ప్రతినిధుల బృందం... శనివారంనాడు సిఎస్,డీజీపి,వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైంది. ఎన్నికల నిర్వహణా కసరత్తు,ప్రణాళిక,కల్పించాల్సిన సదుపాయాలు,ఆర్వోల నియామకం, బదలీలు-పోస్టింగ్‌లు,నిధులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సన్నద్ధత, ఏర్పాట్లు సహా అన్ని అంశాలను సిఎస్ శాంతికుమారి వివరించారు. పోలీస్ శాఖ తరఫున తగిన ఏర్పాట్లు చేస్తామని,పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని డిజిపి అంజనీకుమార్ తెలిపారు. ఆయాశాఖలు చేయాల్సిన ఏర్పాట్లు,తీసుకోవాల్సిన చర్యలను కార్యదర్శులు వివరించారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని... వాటిని ఏర్పాటు చేయాలని ఈసీ బృందం అధికారులకు సూచించింది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయానికి వసతి,సీఈఓ కార్యాలయంలో అధికారులు,సిబ్బంది ఖాళీల భర్తీ సహా ఇతర అంశాలను త్వరగా పూర్తి చేయాలని సిఎస్‌కు చెప్పారు. వీలైనంత త్వరగా అన్నింటిని పూర్తి చేస్తామని సిఎస్ శాంతికుమారి హామీ ఇచ్చారు. అంతకు ముందు వరుసగా రెండో రోజు కూడా కలెక్టర్లు,ఎస్పీలు,పోలీస్ కమిషనర్లతో ఈసీ బృందం సమావేశమైంది. జిల్లాల వారీగా ఎన్నికల సన్నద్ధతను సమీక్షించింది. శనివారంనాటి సమావేశంతో ఈసీ బృందం మూడు రోజుల సమీక్ష ముగిసింది. అన్ని అంశాలను క్రోడీకరించి కమిషన్‌కు నివేదిక అందిస్తారు. దాని ఆధారంగా వచ్చే నెలలో కేంద్ర ఎన్నికల కమిషన్ పూర్తి కమిషన్ రాష్ట్ర పర్యటకు వచ్చే అవకాశం ఉంది.

## బండ్లగూడ కార్పొరేషన్‌లో 'డ్రగ్స్' కలకలం

### మాదకద్రవ్యాలతో తచ్చాడుతున్న విద్యార్థి అరెస్టు

### 5 గ్రాముల ఎండిఎంఎ, 14 ఇన్సులిన్ సిరెంజ్‌లు, మొబైల్ సీజ్

**హైదరాబాద్ (నార్సింగి), జూన్ 24, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర శివారుల్లోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో 'డ్రగ్స్' కలకలం రేగింది. కిస్మత్‌పూర్‌లో సినిమా పరిశ్రమకు చెందిన కేపీ చౌదరి ఘటన మరువక ముందే మరో ఘటన ఇక్కడే వెలుగు చూడడం గమనార్హం. శనివారం ఉదయం డ్రగ్స్‌తో తచ్చాడుతున్న ఓ విద్యార్థిని నార్సింగి పోలీసులు తమకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి 5.గ్రాముల ఎండిఎంఎ డ్రగ్, 2.ఇన్సూలిన్14సిరంజిలు, ఓ వేయింగ్ మిషన్, 1.మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కృష్ణా జిల్లా గన్నవరం ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావ్ కుమారుడు చిలకపాటి సాకేత్(20) విద్యార్థి. ఇతడు నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామం సన్‌సిటీ ప్రాంతంలో అనుమానాస్పదంగా తచ్చాడుతుండగా, ఇతడు డ్రగ్స్ విక్రయించేందుకు వచ్చాడన్న విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి సాకేత్‌ను పట్టుకున్నారు. అతడి వద్ద లభించిన డ్రగ్స్‌ను, ఇతర వస్తువులను సీజ్ చేశారు. ఇతను బెంగుళూరులో గుర్తు తెలియని వ్యక్తి వద్ద డ్రగ్స్ తీసుకున్నానని, బండ్లగూడ ప్రాంతంలో ఇతరులకు అందించేందుకు వచ్చానని పోలీసుల ముందుకు ఒప్పుకున్నట్లు తెలిసింది. ఇతడికి డ్రగ్ ఎవరు ఇచ్చారు? ఇక్కడ ఎవరికి అందజేసేందుకు వచ్చాడు? వంటి పూర్తి వివరాలు విచారణ అనంతరం వివరిస్తామని పోలీసులు తెలిపారు. ఇతడికి కేపీ.చౌదరికి ఏమైనా లింక్ ఉందా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఈ మేరకు అతడిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్‌టెస్ట్‌లో 96 శాతం అర్హత

### ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(పీఈసెట్)- 2023లో 96.50 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. పరీక్షకు 1769 మంది హాజరు కాగా.. వారిలో 1707 మంది ఉత్తీర్ణత సాధించారని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. శనివారం మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన వీసీ ప్రొఫెసర్ మల్లేషం, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, పీఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశం పాల్గొన్నారు. మొత్తం బీపీడీ, డీపీడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పీఈసెట్-2023ని నిర్వహించిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకున్న వారికి జూన్ 1 నుంచి 16 వరకు ఫిజికల్ టెస్టులను నిర్వహించారు. బీపీఈడీకి 1852 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1193 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 1153 మంది అర్హత సాధించారు. ఇక డీపీఈడీలో 1013 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 576 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 554 మంది అర్హత సాధించారు. బీపీఈడీలో 96.65 శాతం.. డీపీఈడీలో 96.18 శాతం మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో 17 బీపీఈడీ కాలేజీలు ఉండగా.. వాటిలో 1760 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఉన్న సీట్ల కంటే తక్కువ మంది(1760 సీట్లు.. 1153 మంది అర్హత) ఉత్తీర్ణత సాధించారు. అలాగే 4 డీపీఈడీ కాలేజీలు ఉండగా వాటిలో 350 సీట్లు అందుబాటులో ఉన్నాయి. డీపీఈడీలో 554 మంది అర్హత సాధించారు. ఈ కోర్సుల్లో చేరే వారి సంఖ్య క్రమంగా తగ్గుతుందని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌పై యూనివర్సిటీలు శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతిరోజూ కనీసం ఒక గంట ఫిజికల్ శ్రమ చేసేలా ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉండాలని సూచించారు.

## నేడు నాగర్‌కర్నూల్‌లో బిజెపి నవ సంకల్ప సభ

### హాజరుకానున్న జెపి నడ్డా

### ఆదివారంనాటి సభ సక్సెస్‌తో చరిత్ర సృష్టిద్దాం: బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** మహా జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం సాయంత్రం బిజెపి నిర్వహించేబోయే బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పార్టీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా ఈ బహిరంగ సభకు హాజరై దిశానిర్దేశం చేయనున్న నేపథ్యంలో ఈ సభకు ప్రాధాన్యత ఏర్పడింది. మోడి తొమ్మిది సంవత్సరాల పాలన పూర్తయి నేపథ్యంలో బహిరంగ సభకు నవ సంకల్ప సభ అని నామకరణం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు జెపి నడ్డా శంషాబాద్ విమానశ్రయానికి రానున్నారు. అక్కడి నుంచి నోవాటెల్ హోటల్‌కు చేరుకున్న అక్కడ బోజనం చేస్తాన్నారు.

అక్కడి నుంచి సంపర్క్ సే సమర్థన్‌లో భాగంగా టొలిచౌకిలోని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొ.నాగేశ్వరరావు, జుబ్లిహిల్స్ ఫిల్మ్‌నగర్‌లోని పద్మశ్రీ ఆనంద శంకర్ జయంతిల నివాసాలకు వెళ్తారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి తొమ్మిది సంవత్సరాల విజయాలను వివరించడంతో మోడి ప్రభుత్వం సాధించిన ప్రగతిపై పుస్తకాలను విడుదల చేస్తారు. అక్కడి నుంచి 4గంటలకు శంషాబాద్ విమానశ్రయానికి వెళ్లి ప్రత్యేక హెలికాప్టర్‌లో నాగర్ కర్నూల్‌కు చేరుకుంటున్నారు. నేరుగా జెడ్‌పి హైస్కూల్ మైదానంలో నిర్వహించే బహిరంగసభకు హాజరు అవుతారు. దాదాపు గంటన్నర పాటు సభలో ఉంటారు.

ఈ సందర్భంగా మోడి తొమ్మిది సంవత్సరాల పాలనలో సాధించిన ప్రగతి, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు కెసిఆర్ సర్కార్ వైఫల్యాలను వివరించనున్నారు. ఈ నేపథ్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ నాగర్ కర్నూల్ జిల్లాలో నిర్వహించే సభపై పోలింగ్ బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులతో టెకలికాన్ఫరెన్సు నిర్వహించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్‌తో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో బిజెపి దమ్ము చూపే అవకాశం ఉందన్నారు. ఆదివారం జెపి నడ్డా హాజరయ్యే బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో సక్సెస్ చేసి సత్తా చాటాలన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బిజెపిని దెబ్బ తీసేందుకు ఏ విధంగా కుట్రలు చేస్తు న్నాయో అందరికి తెలుసుకున్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎప్పటి నుండో కలిసి పోటీ చేస్తున్నారయన్నారు. పార్లమెంటు లోపల బయటా కలిసి బిజెపికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. తెలంగాణలో 30 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు కెసిఆర్ డబ్బులు పంచారన్నారు.

రెండు పార్టీలు ఎన్నిక కుట్రలు చేసినా ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు బిజెపినే ఆదరిస్తూ వస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌కు డిపాజిట్లు గల్లంతు చేస్తున్నారన్నారు. పెరుగుతున్న గ్రాఫ్‌ను దెబ్బతీసేందుకు కెసిఆర్, కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తప్పుడు ప్రచారాలో అయోమయం సృష్టిస్తూ కలిసి కుట్ర చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో జెపి నడ్డా హాజరయ్యే బహిరంగ సభ కీలకం కానుందని, మోడి తొమ్మిది సంవత్సరాల సాధించిన విజయాలతో పాటు కెసిఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టబోతున్నామన్నారు. ఈ తరుణంలో ప్రతి కార్యకర్త సభకు హాజరు కావడంతో పాటు తనతో పాటు ఒక్కో కార్యకర్త 50 మందిని తీసుకుని రావాలన్నారు. భారత్ మాతా కీ జై, జై శ్రీరాం, వందేమాతరం నినాదాలతో బహిరంగ సభ మారుమోగాలన్నారు. తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని, కలిసికట్టుగా పనిచేసి సభను విజయవంతం చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యాంటినార్కోటిక్ బ్యూరో ప్రచారం

### పాల్గొన్న సినీనటులు నిఖిల్, ప్రియదర్శి.. పెద్ద సంఖ్యలో హాజరైన విద్యార్థులు



శనివారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పరివర్తన పేరిట ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ నటులు నిఖిల్, ప్రియదర్శి తదితరులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** యువతను పీడిస్తున్న మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా యాంటి నార్కోటిక్ బ్యూరో కొత్త తరహాలో ప్రచార కార్యక్రమాన్ని చేబట్టింది. విద్యార్థుల్లో ఈ విషయమై చైతన్యం తీసుకువచ్చేందుకు బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శనివారం పరివర్తన పేరిట ఏర్పాటు చేసిన ఈ కార్య క్రమానికి సినీ నటులు నిఖిల్, ప్రియదర్శి, సిద్ధార్థ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిటీ కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాలను సమూలంగా నిరోధించేందుకు సర్కారు ఇటీవలే యాంటి నార్కోటిక్ బ్యూరో పేరిట కొత్త విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, స్మగ్లింగ్ అనేది నేడు సమా జంలో వున్న అతిపెద్ద సమస్యల్లో ఒకటని ఆయన తెలిపారు. ఈ సమస్య దేశ వ్యాప్తంగా వుందని, ముఖ్యంగా యు వత డ్రగ్స్ వలలో చిక్కుకుని విలవిల్లా డుతున్నారని ఆయన వాపోయారు. దేశంలో 11 కోట్ల మంది డ్రగ్స్ బానిసలుగా మారానని ఇది చాలా తీవ్రమైన అంశంగా ఆ యన అభివర్ణించారు. ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ దేశాల నుంచి వివిధ మార్గాలలో మాదకద్రవ్యాలను భారత్‌కు చేరవేస్తున్నారని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల కట్టడికి సర్కారీ విభాగాలు తమవంతుగా కృషి చేస్తున్నాయని, అయితే ఇదే సమయంలో ప్రజలు ముఖ్యంగా యువత దీనికి దూరంగా వుండాలని ఆయన కోరారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కమిషనర్ సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైనా యాంటి నార్కోటిక్ బ్యూరోతో రాబోయే రోజుల్లో మరింత మంది డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడతామని ఆయన తెలిపారు.

**మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి: నిఖిల్**

కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీనటుడు నిఖిల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువత ముఖ్యంగా విద్యార్థులు దూరంగా వుండాలని కోరారు. విద్యార్థి దశ అనేది అందమైన దశ దీనిని ఆస్వాదించాలని ఆయన కోరారు. జీవితంలో ఎదుగుదలకు ఈ దశ ఎంతగానో దోహదం చేస్తుందని, ఈ తరుణంలో యువత కచ్చితంగా మంచి నడవడికతో వుండాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాలకు దూరంగా వుంటేనే భవిష్యత్తు వుంటుందని ఆయన తెలిపారు. తాను విద్యార్థిగా వున్న సమయంలో ఆ తరువాత కూడా అనేకసార్లు కొందరు తనకు డ్రగ్స్ అలవాటు చేసేందుకు యత్నించారని, అయితే తాను వాటిని తిరస్కరించా నని నిఃల్ తెలిపారు. డ్రగ్స్‌కు తాను మొదటి నుంచి దూరంగా ఉంటానని, విద్యార్థులంతా ఇదే విధానాన్ని పాటించాలని ఆయన కోరారు. యువత సరదాగా పార్టీలకు వెళుతుం టారని, అయితే ఈ సమయంలోనే కొందరు డ్రగ్స్‌కు బానిసలుగా మారుతుంటారని, ఈ విషయంలో అందరు జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి పట్ల అప్రమత్తంతో వుండాలని, డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం వుంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు. రాష్ట్రాన్ని మాద కద్రవ్యాల రహితంగా మార్చేందుకు సర్కారు ఎంచుకున్న సంకల్పం త్వరలో సిద్ధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**సిగరెట్లకు కూడా యువత దూరంగా ఉండాలి: ప్రియదర్శి**

ఇదే కార్యక్రమంలో పాల్గొన్న సినీనటుడు ప్రియదర్శి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలే కాదు మద్యపానంతో పాటు సిగరెట్లకు కూడా దూరంగా ఉండాలని కోరారు. తాను ఒకప్పుడు సిగరెట్ కాల్చేవాడినని అయితే ఇప్పుడు మానేశానని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోలీసులు చేబట్టిన పరివర్తన కార్యక్రమం ఎంతో మంచిదని ఆయన అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు తీవ్రంగా వుంటాయని ఆయన అన్నారు. విద్యార్థులకు ఈ విషయంలో మరింత అవ గాహన కలిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సిపి గజారావు భూపాల్‌తో పాటు డిసిపిలు వెంక టేశ్వర్లు, గుమ్మి చక్రవర్తి, సునితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన బొలెరో వాహనం. ఇన్‌సెట్- మృతులు రవి, అశోక్, శంకర్‌ల (ఫైల్)

## షాద్‌నగర్‌లో ఘోర రోడ్డుప్రమాదం.. ముగ్గురు మృతి

### అదుపుతప్పి డివైడర్ దాటి

### ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన బొలేరో

**షాద్‌నగర్, జూన్ 24, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారి 44లో షాద్‌నగర్ వై జంక్షన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బొలెరో వాహనం అదుపుతప్పి డివైడర్ దాటేసి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టడంతో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. శనివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు ఘటనా స్థలంలోనే మృత్యువాత పడగా మరో ఇద్దరు ఆసుపత్రికి తరలిస్తుండగా చనిపోయారు. షాద్‌నగర్ సిఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ నుంచి వనపర్తి వైపు వస్తున్న బొలేరో వాహనం షాద్‌నగర్ వై జంక్షన్ వద్దకు రాగానే పూర్తిగా అదుపుతప్పి డివైడర్ మీదుగా అవతలి వైపువెళ్లి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలకు చెందిన వారు ముగ్గురు మృత్యువాత పడ్డారు. పాన్‌గల్ మండలం మందాపూర్‌కు చెందిన ఆశోక్ (28), తెల్లరాళ్లపల్లి తండాకు చెందిన శంకర్ (32), నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం నారియానాయక్ తండాకు చెందిన రవి(30)గా పోలీసులు గుర్తించారు. ఈ దుర్ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## సింగరేణి ఎన్నికలు నాలుగు నెలలు వాయిదా

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** సింగరేణిలో గుర్తింపు సంఘానికి జరగాల్సిన ఎన్నికలన అక్టోబరు నెల వరకూ వాయిదా వేయాలని హైకోర్టు ఆదేశించింది. ఎన్నికల నిర్వహణకు కొంత గడువు కావాలని సింగరేణి యాజమాన్యం దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు విచారణ చేపట్టింది. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తునన కారణంగా జిల్లా అధికారులు సింగరేణి ఓటర్ల లిస్ట్ తయారీకి గడువు కావాలన్న వాదనను ఆమోదించింది. అక్టోబరు 1వ తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని, వాటిని మూడు నెలల్లో పూర్తి చేయాలని జస్టిస్ బి విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎస్టీ కమిషన్ ఎందుకు ఏర్పాటు చేయలేదు?

### తెలంగాణ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** షెడ్యూల్డు తెగల కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్వల్ భుయాన్, జస్టిస్ ఎన్ తుకారంజీలతో కూడిన డివిజన్ బెంచ్ తెలంగాన ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషన్ కార్యదర్శి, జాతీయ ఎస్టీ కమిషన్ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. షెడ్యూల్డు తెగల కమిషన్ ఏర్పా చేయకపోవడంపై సరైన కారణాలు తెలియచేయాలని ఆదేశించింది. 40 లక్షల మంది గిరిజన జనాభా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల కమిషన్‌ను ఏర్పాటు చేయలేదని భూక్యా దేవానాయక్ దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం విచారించిఇ. పిటీషనర్ తరపు న్యాయవాది వాదనలు వినపిస్తూ రాష్ట్ర కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ సవరణ బిల్లు, 2013, రాజ్యాంగంలోన ఆర్టికల్ 338 (ఎ) (9) ద్వారా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.



## స్వల్పకాలిక వరి వంగడాలు సాగు చేయాలి

### విత్తనాలకు కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సీజనులో వరిలో స్వల్పకాలిక వంగడాలను సాగు చేయాలని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి సూచించారు. వర్షాలు ఆలస్యం అయినందున వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో జరిగిన సమావేశంలో వరిలో కూనారం సన్నాలు, 1638, బతుకమ్మ, వరంగల్ 962, ఆర్ఎస్ఆర్ 2178. 29325, జగిత్యాల 1798, 24423, తెలంగాణ సోనా, ఎంటియూ 1010, ఐఆర్ 64 తదితర స్వల్పకాలిక వంగడాలను మాత్రమే సాగు చేయాలని తెలిపారు. తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు నాటుకునేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. తేలిక నేలలో 50 నుండి 60 మిల్లీ మీటర్లు, బరువు నేలలో 60 పేండి 75 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైతేనే విత్తుకోవాలని సూచించారు. ఇదే సమయంలో యాసంగిలో పంట కాలాన్ని ముందుకు జరుపుకొనేలా అవగాహన కల్పించాలని చెప్పారు. కాగా ఎరువుల సరఫరా, వినియోగంపై ప్రత్యేక దృష్టిసారించాలని, మార్క్‌ఫెడ్ బఫర్ స్టాక్ ఉంచుకోవాలని తెలిపారు. 60 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వర్చారని చెప్పారు.


ప్రసార భారతి
(భారతదేశపు ప్రజా సేవా ప్రసారిణి)
దూరదర్శన్/ఆకాశవాణి: హైదరాబాద్

**మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నియామక ఆవశ్యకత**

**హైదరాబాద్ దూరదర్శన్ / ఆకాశవాణి వద్ద కాంట్రాక్ట్ ప్రాతిపదికన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అసరమై ఉన్నారు.**

ఆసక్తి గల అభ్యర్థులు ప్రసారభారతి వెబ్ లింక్ **https://applications.prasarharati.org/** పై ఆన్‌లైన్‌లో, స్వయంగా తామే ధృవీకరించిన సపోర్టింగ్ డాక్యుమెంట్‌ల కాపీలతో సహా, వార్తాపత్రికలో ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా దరఖాస్తు చేయవచ్చును. పై లింక్ పైన అన్ని వివరాలు అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు దాఖలు చేయడంలో ఏదైనా ఇబ్బంది వచ్చినట్లయితే దాన్ని **hrcpbs@prasarbharati.gov.in** కు తప్పిదం యొక్క స్క్రీన్‌షాట్‌తో సహా ఇ-మెయిల్ చేయవచ్చును.

# ఖరీఫ్‌పై రుతుపవనాల ప్రభావం!

నైరుతి రుతుపవనాలు ఆగమనం అనేది వ్యవసాయంపై ఆధారపడి జీవనోపాధి పొందే లక్షలాది మంది ప్రజలు ఎంతో ఎదురు చూసిన సంఘటన. తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశ వ్యవసాయంలో కీలకపాత్ర పోషిస్తాయి. అంతేకాకుండా ప్రపంచ జనాభాలో ఐదవ వంతుమంది జీవనోపాధిని ప్రభావితంచేస్తాయి. రుతుపవనాల కాలం సాధారణంగా జూన్‌నుండి సెప్టెంబరు నెల వరకూ కొనసాగుతుంది. ఇది భారత దేశ వ్యవసాయ రంగానికి కీలకమైంది. ఎందుకంటే ఇది దేశంలోని వార్షిక వర్షపాతంలో 70శాతం కలిగివున్న..గత కొన్నేళ్లుగా ఎన్నడూ లేనంతగా నైరుతి రుతుపవనాల రాకలో తీవ్ర జాప్యం జరిగింది.దీంతో ఆలస్యంగాప్రవేశించిన నైరుతి రుతుపవనాల ప్రభావం ప్రస్తుత ఖరీఫ్ సాగుపైఎంతవరకూ ఉంటుందనేది పెద్దప్రశ్నార్థకమవుతోంది.గత నాలుగేళ్లుగా మేనెల, జూన్ మొదటి వారంలో రుతుపవనాలు ప్రవేశించి వర్షాలు పలకరించడం తెలిసిందే.అయితే ఈ ఏడాదినైరుతి రుతుపవనాలుజూన్ ఆఖరువారంలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రవేశించాయి.రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వర్షాభావంతో వ్యవసాయంపై ప్రభావం పడుతోంది.ఈనేపథ్యంలో ఖరీఫ్‌సాగు లక్ష్యంపై నీలినీడలుకమ్ముకునే అవకాశాలపై రైతాంగంలో ఆందోళనవ్యక్తమవుతోంది. ప్రస్తుత సీజనుకు సంబంధించి ఈనెల2,3 తేదీల్లో కేరళను తాకాల్సిన నైరుతి రుతుపవనాలు 8వతేదీకి ప్రవేశించాయి.తర్వాత క్రమంగా తమిళనాడుతోపాటు,కర్నాటక,ఆంధ్రరాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు విస్తరించాయి.ఈ నెల 15వ తేదీ నాటికి తెలంగాణలోకి ప్రవేశించే అవకాశం ఉందని తొలుతదేశంలోని వివిధప్రాంతాలకు విస్తరిస్తాయని తొలుతఅంచనా వేశారు.కానీ బిపోర్‌జాయ్ తుపాను ప్రభావంతో రుతుపవనాల కదలిక మందకొడిగా ఉందని, తెలంగాణలోకి రావడానికి మరోవారం పడుతుందని లెక్కకట్టారు. కాని మూడవవారంలో వేగంపుంజుకుని తెలంగాణలోకి ప్రవేశించాయి. ఇవి రాష్ట్రమంతటా వ్యాపించేందుకు మరికొద్ది రోజులు పడుతుంది.

**చేదులూరి వీర వెంకట రఘుబాబు**

నైరుతి రుతుపవనాలు సకాలంలో రాకపోవడంతో వానలు పడక వ్యవసాయంపై ప్రభావం పడుతోంది. రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావడం, వేడి ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పత్తి, ఆహార భద్రతకు ముప్పువాటిల్లే పరిస్థితి ఎదురుకానుంది. దేశంలో దాదాపు సగ భాగం 60 శాతం లేదా అంతకంటే ఎక్కువ వర్షపాతం లోటును ఎదుర్కొంటుండగా, మరోవైపు పశ్చిమ, ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని రాష్ట్రాలు మాత్రం వరదల్లో ఉన్నాయి.వార్షిక నైరుతి రుతుపవనాలు జూన్ నుండి సెప్టెంబరు వరకూ కొనసాగుతాయి. ఈ ఏడాది రుతుపవనాల రాక జూన్ 1 నుండి 22వ తేదీ వరకూ ఆలస్యం అయింది. ఇది 50 ఏళ్ల సగటుతో పోలిస్తే దేశ వ్యాప్తంగా 31 శాతం లోటును నమోదు చేసింది. రుతుపవనాల జాప్యం ఫలితంగా తక్కువ సాగు, దిగుబడి తగ్గి సాధారణం కంటే తక్కువ వ్యవసాయ ఉత్పత్తికి దారి తీస్తుంది. సాధారణంగా రుతుపవనాలు కేరళతో మొదలై జులై 15వ తేదీనాటికి దేశం అంతటా పూర్తిగా విస్తరిస్తాయి. రుతుపవనాల రాకను పరిశీలిస్తే 2014, 2016, 2019 సంవత్సరాల్లో వారంనుండి పది రోజుల ఆలస్యంగా వచ్చాయి. చివరిసారిగా 2019లో లేటుగా ప్రవేశించినా, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో వేగంగా పది రోజుల్లోనే దేశంలోని మెజారిటీ రాష్ట్రాలకు విస్తరించాయి. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఇది గత వందేళ్లతో పోల్చితే ఏకంగా మూడు వారాల పాటు ఆలస్యం కావడం గమనార్హం. దేశంలో దీర్ఘకాల సగటు కంటే 58 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. అయినా ఈ సంవత్సరం రుతుపవనాలు సాధారణంగా ఉండవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీర్ఘకాల సగటులో 96 శాతం వర్షాలు కురిసే అవకాశం ఉంది. రుతుపవనాల జాప్యం కారణంగా జూన్ నెలలో దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు 30 నుండి 35 శాతం తగ్గింది. ఇందువల్ల దిగుబడి, నాణ్యతపై ప్రభావం పడనుంది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఈ జూన్ నెలలో ఖరీఫ్ పంటల మొత్తం విస్తీర్ణంలో 25 శాతానికి పైగా తగ్గుదల నమోదైంది. జూన్ 9వ తేదీ నాటికి దేశ వ్యాప్తంగా 1,95,00,000 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఖరీఫ్ సాగైంది. ముఖ్యంగా తూర్పు, మధ్య, ఉత్తర భారత దేశంలో నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రావడం అనేక పంటల విత్తనాల వేయడాన్ని ప్రభావితం చేసింది. ప్రధానంగా వరి, గోధుమలు, పత్తి, చెరకు, సోయాబీన్స్, వేరుశెనగ వంటి నూనెగింజలు, పప్పుధాన్యాలు, ముతక తృణ ధాన్యాల సాగు తగ్గే ప్రమాదం ఏర్పడింది. రుతుపవనాల రాకలో జాప్యం వల్ల తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో



ఖరీఫ్ పంట సాగుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం రుతపవనాల ప్రభావం ఖరీఫ్ సాగుపై పెద్దగా చూపలేదు. ఇదే సమయానికి గత ఏడాది ఏమేరకు సాగైందో ఇప్పుడు కూడా అదేవిధంగా ఖరీఫ్ పంటలు సాగు జరిగింది. సాధారణంగా ఏటా జూన్ రెండో వారంలో తొలకరి వర్షాలు మొదలవుతాయి. అప్పటికే పొలాలను దుక్కి దున్ని సిద్ధం చేసిన రైతులు మెట్టభూముల్లో అపరాలు,చిరుధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల పంటలను వేస్తుంటారు. కానీ జూన్ నాల్గవవారం వరకూ వర్షాలు లేకపోవడంతో ఖరీఫ్ సాగు తీవ్ర జాప్యం అవుతుంది. తెలంగాణలో గత ఏడాది 22వ తేదీ నాటికి 9.16 శాతం మేర వానాకాలం (ఖరీఫ్) సాగైంది. వివిధ పంటలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 11,30,115 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఇందులో వరి, మొక్కజొన్న,జొన్న,కంది, పెసర తదితరఆహారధాన్యాలు 88,238ఎకరాల్లో వేశారు. ప్రధాన పత్తి పంట అయితే 8,82,594 ఎకరాల్లో వేశారు. అంతకు ముందు ఏడాది అంటే 2021 వానాకాలంలో జూన్ 22వ తేదీ నాటికి 18,88,499 ఎకరాల్లో వివిధ పంటలు సాగ య్యాయి. ఆ ఏడాది 2,59,782 ఎకరాల్లో ఆహారధాన్యాలు, 14,81,533 ఎకరాల్లో పత్తి సాగైంది. కానీ ప్రస్తుత వానాకాలం సీజనులో రుతుపవనాల రాక జాప్యం కారణంగా వర్షాలు లేకపోవడంతో అన్ని పంటలూ కలిపి ఇంత వరకూ 5వేల ఎకరాలు కూడా సాగుకాలేదు. తెలంగాణలో ఈసీజనులో 1.54 కోట్ల ఎకరాల్లో వ్యవసాయ,ఉద్యాన పంటలను సాగుచేస్తారని అంచనా. ఇందులో 1.40 కోట్ల ఎకరాల్లో వరి, పత్తి తదితర పంటలు, మరో 14లక్షలఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవనున్నాయి. ఇందుకు అను గుణంగా 18లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం అయితే ఒక నెల ముందుకు వానాకాలం, యాసంగి (రబీ)పంటలను వేసేలా రైతుల్లో అవగాహన కల్పించే ప్రయత్నం చేసింది. అయితే రుతుపవనాల రాక జాప్యం వల్ల నెల రోజులు ముందు సాగుచేయాలని ప్రతిపాదించినా, అందుకు అనుకూలం కాగపోగా, మరో నెల రోజులు లేటుఅయింది. జూన్ మొదటి వారంలోనే తొలకరి వర్షాలు ప్రారంభమై ఈసమయానికి రైతులు పంటలు వేసే పనుల్లో నిమగ్నమై ఉంటారు.కానీ ఈఏడాది వాతావరణం పూర్తి భిన్నంగాఉంది.వర్షాకాలంలో కూడా రుతుపవనాలు రాక వేసవితీవ్రత అధికంగా ఉండడం, రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదుకావడం, వర్షాల జాడ లేకపోవడంతో వానాకాలం సాగుకు అనుకూల వాతావరణం ఏర్పడలేదు. దీంతో సాధారణ సమయంతో పోలిస్తే మెట్ట పంటల సాగు దాదాపు నెల రోజులు ఆలస్యం అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ వానాకాలంలో దీర్ఘకాలిక రకాలసాగు శ్రేయస్కరం కాదని, మధ్య, స్వల్పకాలిక వరి వంగడాలు మాత్రమే సాగు చేయాలనేది వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీర్ఘకాలిక రకాలసాగుకు కటాఫ్‌తేదీజూన్15 కాగా మధ్యకాలికరకాల సాగుకు జూన్ 3,4 వ వారం వరకూఅవకాశం ఉంటుంది.జూలై 1వరకూ అయితే స్వల్పకాలిక రకాలు సాగు చేయాల్సిఉందే.వీటిని సాగుచేస్తే 115 రోజుల నుండి 125రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఇందులో తెలంగాణ సోనా,జగిత్యాల రైస్, కూనారం సన్నాలు, ఎంటీయూ-1001 రకాలను సాగు చేస్తే మంచిదని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలిక వంగడాల పంట కాలపరిమితి కనీసం 150 నుండి 165 రోజులు ఉంటుంది. విత్తనాలు చల్లి, నారు చేతికి రావాలంటే నెల పడుతుంది. ఈ క్రమంలో దీర్ఘకాలిక రకాల జోలికిపోవద్దని, ఒకవేళ ప్రతికూల పరిస్థితుల్లో సాగుచేస్తే దిగుబడితగ్గనుంది. కాగాఆంధ్రప్రదేశ్‌లో నైరుతి రుతుపవనాల రాక జాప్యంవల్ల ఖరీఫ్‌సాగుపై ఎటువంటి ప్రభావం చూపలేదు. రాష్ట్రంలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 92లక్షల ఎకరాలు కాగా, ఈ సీజనులో దాదాపు 20 లక్షల టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అంచనా. ఇందులో ఈ నెల 21వ తేదీ నాటికి 3 శాతం చొప్పున 2,50,000 ఎకరాల్లో వివిధ పంటల సాగు జరిగింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో ఇదే సమయానికి 2,80.000 ఎకరాల్లో పంటలు సాగుచేశారు. ఒక్క వరినాట్లు 88వేలఎకరాల్లో వేశారు.గతఏడాది అయితే ఇదే సమయానికి 68వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. ఈ లెక్కన రుతు పవనాలు జాప్యం అయినా గత ఏడాది ఖరీఫ్ సీజను కంటే ఈ సీజనులో ఎక్కువ విస్తీర్ణంలో సాగు కావడం విశేషం. ●

---

మహారాష్ట్ర

# జితుడా? అజితుడా!

**ఎ.వి.వి ప్రసాద్**

అదిచేస్తా.. ఇది చేస్తానని ప్రగల్భాలు పలికి, చివరికి ఏమీ చేయకుండా నిరుత్తరుడైనవాడు రాజకీయంగా ముందుకు వెళ్లడం కష్టమే. మహారాష్ట్రలో అజిత్ పవార్‌ను చూస్తే అదే అభిప్రాయం కలుగుతుంది. పార్టీలో చీలికతెచ్చేంత పని చేయడంతో ఎన్సీపి అధ్యక్ష పదవి నుంచి తప్పుకొంటున్నట్లుగా శరద్‌పవార్ ఆ మధ్య చేసిన ఒక ప్రకటన చాలా సంచలనంకలిగించింది. పార్టీపగ్గాలు తనకు అందించనట్లయితే తన అనుచరులతో కలిసి కొత్త పార్టీ పెట్టడమో, బిజెపిలోకిజంప్ చేయడమో తప్పదంటూ అజిత్‌పవార్ ఒక 'హెచ్చరిక' చేయడంతో పవర్ అంతటి రాజకీయ యోధుడుకూడా అందుకు తలఒగ్గి రాజీనామా ప్రకటన చేయవలసి వచ్చింది. అయితే వెంటనే ఆయన ముఖ్య అనుచరులు గట్టిగా ఒత్తిడి తేవడంతో రాజీనామా నిర్ణయాన్ని శరద్‌పవార్ వెనక్కితీసుకున్నారు. కానీ అజిత్‌హెచ్చరిక ప్రభావం బాగానే కనిపించింది. ఆయన ఏ ఉద్దేశంతో ఆ హెచ్చరిక చేశాడో కానీ, చాలా మంది ఎమ్మెల్యేలు ఆయన వెంట నడవడానికి కూడా ముందుకువచ్చారు. నిజంగానే పార్టీలోచీలిక వస్తుందేమోనని చాలా మంది ఆందోళన వ్యక్తం చేశారుకూడా.ఎన్సీపిలో కీలకస్థానంలో ఉన్న అజిత్‌ను బయటకు లాగితే, మరి కొందరు ఎమ్మెల్యేలు కూడా వస్తారు గనుక తమకు లాభం చేకూరవచ్చని బిజెపికూడా భావించింది.సిఎం ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని శివసేన గ్రూపుమద్దతు లేకపోతే, మరో గ్రూపుమద్దతు అవసరం గనుక అజిత్ గ్రూపును ఆకర్షించడానికి బిజెపి ప్రయత్నించడంలో ఆశ్చర్యమేమీ లేదు. నెలన్నర క్రితం ఎన్సీపిలో సంభించినసంక్షోభం ఎటుదారితీస్తుందోనని కూడా అంతా భావించారు.అన్న కొడుకు కావడంతో అజిత్‌కు శరద్ పవార్ కీలకస్థానమే ఇచ్చి,పార్టీలో నంబర్-2 అనుకునేట్లు చేశారు.అయితే పవార్‌కుమార్తె సుప్రియా సూలె రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉండడంతో ఆమెకూడా పార్టీ నాయకత్వం కోసం పోటీపడవచ్చని అనుకున్నారు. పవార్ నిజంగా అధ్యక్షస్థానం వదులుకుంటే, సుప్రియ, అజిత్‌లో ఎవరు నాయకత్వం స్వీకరిస్తారనే అంశంపై భారీ చర్చకూడా మొదల యింది. అజిత్, సుప్రియలతోపాటు పార్టీరాష్ట్రశాఖకు అధ్యక్షుడుగాఉన్న జయంత్‌పాటిల్ పేరుకూడా అప్పట్లో ప్రముఖంగానే వినిపించింది.మహారాష్ట్రలో అధికారాన్ని కొనసాగించుకొనడానికి అవసరమైతే ఎన్సీపిని చీల్చడం, ముఖ్యమంత్రి పదవి అప్పగించేం దుకు కూడా బిజెపి సిద్ధం కావడం రాజకీయ వాతావరణాన్ని బాగా వేడెక్కించాయి. ఏ జరుగుతుందో అనే ఉత్కంఠ కూడా బాగా పెరిగిపోయింది. ఈ దశలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనే కొత్త పదవిని సృష్టించి సుప్రియకు,మరో ముఖ్య నేత ప్రఫుల్ పటేల్‌కు పవార్ ఆ పదవిని కట్టబెట్టడంతో ఎన్సీపిలో రాజకీయం మరో కొత్త మలుపు తిరిగింది. అజిత్ సమక్షంలోనే శరద్‌పవార్ ఆ ప్రకటనచేశారు. అజిత్‌ను సంప్రదించి, ఆయన అంగీకారంతోనే వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి సుప్రియకు ఇచ్చానంటూ పవార్‌చెప్పడంతో అజిత్ కూడాఏమీ మాట్లాడకలేక పోయారు. పార్టీ అధ్యక్షుడు తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్ నంబర్-2అవుతారు గనుకపవార్ తర్వాత ఇక కీలక స్థానం సుప్రియదే అవుతుంది. ప్రఫుల్ పటేల్ నామమాత్రమే. అంటే పవార్ తర్వాత పార్టీలో చక్రంతిప్పేది సుప్రియ ఒక్కరే అవుతారు. అజిత్ నమ్మెదిగా పక్కకువెళ్లినట్లే. ఆయన ప్రతిపక్షనేత హోదాలోమాత్రమే ఇక కొనసాగుతారన్న మాట. దాని వల్ల రాజకీయంగా తనకు ఒరిగేదేమీలేదని భావించిన అజిత్ తనను ఆ బాధ్యతనుంచి కూడా తప్పించాలంటూ పవార్‌కు విన్నవించారు.దానితో మూడు రోజుల క్రితం అజిత్ చేసిన తాజాప్రకటన మరోసారి పార్టీలో సంచలనం కలిగించింది. పార్టీ రాష్ట్రఅధ్యక్ష బాధ్యతలు తనకు అప్పగించాలని ఆయన మనసులో భావించి ఉండవచ్చు.'పార్టీ పదవి ఏదైనా ఇస్తే సంతోషమే' అని ఆయన ప్రకటించడంలో ఆంతర్యం అదే కావొచ్చు. కానీ జయంత్ పాటిల్ ఆ సీట్లో ఇప్పటికే ఉన్నారు.ఆయనతో అజిత్‌కు పొసగడం లేదు. వారిద్దరు మాట్లాడుకుని కూడా చాలా కాలమైందని పార్టీలో అనుకుంటున్నారు. అజిత్‌కోసం జయంత్‌ను తొలగిస్తే అదికూడా కొత్త సమస్యలకు దారితీస్తుంది.సుప్రియను తిరుగులేని నేతగా తీర్చిదిద్దాలనే శరద్‌పవార్ సంకల్పానికి అజిత్ వల్ల ఇబ్బందిరాకుండా ఉండాలంటే ఆయనకు పార్టీపదవులేవీ ఇవ్వకూడదనే అభిప్రాయంకూడా ఉంది. అందుకే ఇప్పుడు అజిత్ ఎటునడుస్తారనే అంశాన్ని అందరు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఎన్సీపి ఆవిర్భవించడంతో, కొత్త తరం కూడా పార్టీలో మొదలయింది. ఆ తరానికి ఇప్పుడు అజిత్ ప్రతినిధిగా ఉన్నారు. సుప్రియ కూడా యువతరానికే ప్రతినిధి కావడంవల్ల ఇద్దరి మధ్యపోటీ ఎక్కువయింది. బెంగాల్‌లో మమత, ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు మనమెందుకు చేయలేకపోతున్నాం? అనికూడా అజిత్ ప్రశ్నించడం పార్టీ వర్గాలలో కలకలం రేపుతోంది. శరద్‌పవార్ వార్థక్యంలో ఉన్నా ఇంకా ఆయనే అధ్యక్షుడేమిటని కూడా ఒకసారి పరోక్షంగా అజిత్ ప్రశ్నించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే ఎన్సీపిలో త్వరలోనే మరో 'భూకంపం' రావొచ్చనే అనిపిస్తుంది. అధికార హోదా కోసం అర్రులు చాస్తున్న అజిత్ తన పార్టీలో అది దక్కదనుకొంటే పార్టీ మారడానికైనా వెనుకాడబోరని గతంలో ఒకసారి రుజువైంది గనుక ఆయన తాజా వ్యూహమేలా ఉంటుందనే అంశంపై సస్పెన్స్ కొనసాగుతోంది. ప్రస్తుతం ఆయన దృష్టి పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవిపైనే ఉంది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లభించలేదు గనుక,ఇదైనా తనకు ఇవ్వాలనే ఒత్తిడి ఆయనగట్టిగానే చేస్తున్నట్లు కనబడుతోంది. రానున్న రోజుల్లో ఎన్సీపిలో ఇంకా ఎన్ని పరిణామాలు సంభవిస్తాయోమరి! పార్టీలో చీలిక రాకుండా చేయడానికి సుప్రియ అను సరించే వ్యూహం ఎలా ఉంటుందో చూడాలి. అజిత్ జితుడో,కాదో తేలవలసి ఉంది. ●



అజిత్‌పవార్

---

రష్యా

# పుతిన్‌కు 'వాగ్నార్' తలనొప్పి!

**గన్ని మోహన్**

ఏడాదిన్నరకాలానికిపైగా ఉక్రెయిన్‌పై నలువైపుల నుంచి దండయాత్ర కొనసాగిస్తున్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఇపుడు తాను నియమించిన తిరుగుబాటుదారులనుంచే ముప్పు ఏర్పడింది. ఉక్రెయిన్‌లోని బఖుమత్‌నగరం రష్యా సేనల పరం అయ్యేందుకు కీలకంగా పనిచేసిన వాగ్నార్ ప్రైవేట్ ఆర్మీ ఇపుడు నేరుగా సోవియట్ నగరాలపైనే విరుచుకుపడుతోంది. సుమారు 50వేల మందికిపైగా రష్యా సైనిక మాజీలు ఉన్న ఈదళం అత్యంత పటిష్టంగా మారింది. కేవలం ఐదువేలమంది తో ప్రారంభమైన ఈ వాగ్నార్ ఆర్మీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు అత్యంత విధేయంగా పనిచేసింది. ఉక్రెయిన్ యుద్ధంలో కూడా పాలుపంచుకుంది. కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో ప్రముఖ పాత్రపోషించింది. క్రిమియాలోని రష్యా అనుకూల వేర్పాటువాదులకు అండగా పనిచేసింది. అలాంటి గ్రూప్ ఇపుడు రష్యాపైనే యుద్ధం ప్రకటించింది. పుతిన్‌కు చీఫ్‌గా పిలిచే 61 యేళ్ల యెవెగ్ని ప్రిగోజిన్ ఈ వాగ్నార్‌కు సారథిగా ఉన్నాడు. 2014లో ఈ వాగ్నార్‌సైన్యాన్ని గుర్తించారు. రష్యాకు చెందిన కీలక సైనిక విభాగాల్లో ఉన్నతస్థాయిలో పనిచేసిన మాజీలు కూడా ఈ వాగ్నార్‌లో ఇపుడు భాగస్వాములుగా ఉన్నారు. 2022లోనే భారీ సంఖ్యలో నియామకాలు చేపట్టింది. రానురాను రష్యా ఆర్మీనుంచి సమస్యలు ఎప్పటికైనా ఎదురుకావచ్చని భావించిన పుతిన్ వాగ్నార్‌ను ప్రోత్సహించాడు. 80శాతం వాగ్నార్ సభ్యులంతా కూడా జైళ్లనుంచి వచ్చినవారే. తిరుగుబాటుదళాలు రష్యాను అక్రమం అని చట్టాలున్నా వాగ్నార్‌గ్రూపు 2022లో రిజిస్టరు అయింది. సెయింట్ పీటర్స్‌బర్గ్ కార్యాలయంగా పనిచేస్తూ ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాదళాలకు యుద్ధతంత్రం నేర్పిందనే చెప్పాలి. మొట్టమొదటి కమాండర్‌గా డిమిత్రీ ఉట్కిన్ నియమితుడయ్యాడు. ఇపుడు ప్రివోజిన్ సారథిగా ఉన్న ఈదళానికి అత్యంత క్రూరత్వం ఉన్న దళంగా పేరుంది. ఆఫ్రికా, మధ్య ఆఫ్రికా రిపబ్లిక్, లిబియా, మాలీ దేశాల్లో అత్యంత క్రూరంగా హింసించి అణిచివేత చర్యల్లో పాల్గొన్నట్లు చరిత్ర ఉంది. అటువంటిది ఇపుడు రష్యా నగరాల్లోకి ప్రవేశించి ఒక్కసారిగా ఆక్రమించుకుంటున్నట్లు ప్రకటించిందంటే పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో తలనొప్పి పెరిగిందనే తెలుస్తోంది. వాగ్నార్ చీఫ్‌పై ఎఫ్‌ఎస్‌బి కేసు నమోదుచేసింది. రష్యాలోని రోస్తోవ్‌ను స్వాధీనం చేసుకుంది. ఇపుడు మాస్కోవైపునకు వస్తామని అవసరమైతే మాస్కోను స్వాధీనం చేసుకుంటామని మరీ ప్రకటించిన వాగ్నార్‌ను దారికి తెచ్చుకునేందుకు ఇపుడు రష్యాసేనలు సొంతదేశంలోనే కట్టడి వ్యూహం అనుసరించాల్సి వస్తోంది. రోస్తోవ్ ఆన్‌డాన్ నగరం మిలిటరీ కేంద్ర స్థావరాలున్న నగరం స్వాధీనంలోకి వచ్చిందని ప్రకటించగానే పుతిన్ ఉలిక్కిపడ్డారు. అంతర్గత రాజద్రోహంగా పరిగణిస్తున్నట్లు పుతిన్ ప్రకటించి కఠినాతికఠినమైన శిక్ష ఉంటుందని హెచ్చరించారు. రష్యాకు ఇదొక విషమ పరిస్థితి అని మాతృభూమిని పరిరక్షించుకునేందుకు ఎలాంటి ద్రోహులనైనా ఉపేక్షించబోమని పుతిన్ చెప్పారు. వాస్తవానికి గడచిన కొంత కాలంగా వాగ్నార్ చీఫ్ రష్యా రక్షణ మంత్రిత్వశాఖతో విభేదిస్తున్నారు. మాస్కోదళాలు తమ దళాలపై ప్రమాదకర క్షిపణులతో దాడిచేయడం కుట్రపూరితమేనని చెపుతూ ఇందుకుప్రతీకారం ఉంటుందని హెచ్చరిస్తూ వచ్చారు. 25వేలమంది తిరుగుబాటుదారులతో ఇపుడు వాగ్నార్‌గ్రూప్ రోస్తోవ్ హెడ్‌క్వార్టర్స్‌ను స్వాధీనం చేసుకుని మాస్కోవైపునకు దూసుకువస్తోంది. అంతటితో ఆగకుండా రష్యా సైనికులు, పౌరులు తమదళంలో చేరాలని, మాస్కో మిలిటరీ నాయకత్వాన్ని శిక్షించేందుకు ఇదే మంచి తరుణమని రెచ్చగొడుతోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రకటించిన తర్వాత వాగ్నార్ తిరుగుబాటుతో ఇపుడు పుతిన్‌కు ఊపిరాడని ముప్పు నెలకొంది. రష్యాకు దక్షిణం వైపున ఉన్న ఉక్రెయిన్ సరిహద్దు మీదుగా మాస్కోలోకి ప్రవేశిస్తున్నట్లు వాగ్నార్ చీఫ్ ప్రకటించాడు. అంతే కాకుండా తానిప్పుడు రోస్తోవ్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ లోనే ఉన్నానని ప్రకటించి పుతిన్‌కు చెమటలు పట్టించాడు. లొంగుబాటు ప్రశ్నేలేదని రష్యా అధ్యక్షుడు తనపట్ల తప్పు చేసారని వాగ్నార్ యోధులను ద్రోహులుగా చూపిస్తున్నారని ఆరోపించారు. మా మాతృభూమికి మేం దేశభక్తులమని ఎఫ్‌ఎస్‌బి, లేదా మరెవ్వరు హెచ్చరించినా లొంగేదిలేదన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యాలో జరుగుతున్న తిరుగుబాటుపై స్పందించారు. వాగ్నార్ తిరుగుబాటు ఇపుడు రష్యాలో కౌంటర్ టెర్రిస్టు ఆపరేషన్‌గా వర్ణిస్తూ ఇపుడు కేవలం ఆరంభం మాత్రమేనని భవిష్యత్తులో పుతిన్‌కు మరింత ముప్పు తప్పదని అంచనా వేసారు. మొత్తంగా చూస్తే ఉక్రెయిన్‌ను స్వాధీనం చేసుకునేందుకు నిరంతర పోరాటంతో ఏడాదిన్నర కాలంలో ఆ చిన్న దేశాన్ని స్మశానంగా మారుస్తున్న పుతిన్‌కు ఇపుడు సొంతదేశంలో, తాను ప్రోత్సహించిన ప్రైవేటు సైన్యమే తిరుగుబాటు చేస్తోందంటే పుతిన్‌కు ఇక కష్టకాలం తప్పదని తెలుస్తోంది. ఉక్రెయిన్‌లోని కీలకనగరాలను స్వాధీనం చేసుకోవడంలో రష్యాకు అండదండలందించిన ఈ వాగ్నార్ చీఫ్ ఒకదశలో తమకు ఆయుధాలు సరఫరా చేయడం లేదని, ఆయుధసామగ్రి, నిధులు కూడా సక్రమంగా అందించడంలేదని రష్యా మిలిటరీ చీఫ్, రక్షణమంత్రిపైనా ఆరోపణలు చేసారు. ఇలాగే కొనసాగితే తాము ఉక్రెయిన్ నుంచి దళాలను ఉపసంహరించుకుంటామని కూడా హెచ్చరించారు. ఇపుడు ఏకంగా తమపైనే క్షిపణి దాడులకు పూనుకున్న రష్యాకు గుణపాఠం తప్పదని చెపుతూ ఏకంగా రష్యా కేంద్ర మిలిటరీ స్థావరంపైనే దాడి చేసి స్వాధీనం చేసుకుని అక్కడే మకాం వేసిన వాగ్నార్ చీఫ్‌తో రష్యా అధ్యక్షుడికి ఎప్పటికైనా తలనొప్పి తప్పదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●



ప్రిగోజిన్

---

# ప్లాస్టిక్ వ్యర్థాలతో ఎన్నో అనర్థాలు



కె. యాదగిరిరెడ్డి

ప్లాస్టిక్ వ్యర్థాలుచాలా సంవత్సరాలుగా వెంటాడుతున్నాయి. నీటికి, గాలికి అవి చెదిరిపోయినా, సముద్రంలో చేరి కొన్ని దశాబ్దాల పాటు పేరుకుపోతుంటాయి.అక్కడ క్రమంగా మెల్లగా మైక్రోప్లాస్టిక్స్‌గా తునాతునకలవుతాయి. ఈ సూక్ష్మ ప్లాస్టిక్ తునకలు సముద్ర ప్రాణుల పాలిట ప్రాణాంతకమవుతున్నాయి. వీటిని అవి ఆరగించి ఆకలి క్షీణించి, చివరికి అనారోగ్యంతో అంతరించిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి దక్షిణాఫ్రికా తీరంలో అనేక మంది పరిశోధనలు నిర్వహించారు. అనేక సంస్థలు నడుంకట్టుకుని సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను వేరుచేసే భారీ కార్యక్రమాలను చేపట్టారు. ఇది ఒక రోజుతో పూర్తయ్యే పనికాదు. కాబట్టి నిరంతరం కొన్ని సంస్థలు ఈ పనిలో నిమగ్నమవుతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాల బెడద దక్షిణాఫ్రికా రాజధాని కేప్‌టౌన్ నగరాన్ని స్వచ్ఛమైన నీరు లేని కరవు ప్రాంతంగా మార్చుతోంది. మిగతా ప్రపంచానికి ప్రమాద సంకేతాలు పంపుతోంది. నాలుగు మిలియన్ ప్రజలతో కోస్తా స్వర్గంగా పేరొందిన ఈ అత్యంత ఆధునిక ప్రధాన నగరం నీటి వనరులకరవై అల్లాడుతుండడం ప్రపంచంలోనే అరుదైన సంఘటన. గత కొన్నేళ్లుగా సముద్రాలు మానవ ప్రమేయ కాలుష్యంతో సమతమవుతున్నాయి. జలచర జీవ ప్రాణుల వినాశనం, విపరీతంగా చేపలను వేటాడడం, సముద్ర ఆమ్లీకరణ, తదితర కారణాలు సముద్ర వాతావరణ పర్యావరణ వ్యవస్థలను నాశనం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో కలిసి అనర్థాలను తెస్తున్నాయి.ప్లాస్టిక్ కాలుష్యానికి, వాతావరణ మార్పులకు సంబంధం వల్ల కర్బన ఉద్గారాలు విపరీతంగా వెలువడుతున్నాయి. ప్లాస్టిక్‌వ్యర్థాలు నేరుగా సముద్రంలోకి కలియడంతో సముద్ర పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోంది. సున్నితమైన జీవుల నివాసాలకుముప్పు తెస్తున్నాయి. జంతువులు ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని జీర్ణించుకోలేక అనారోగ్యం పాలవుతున్నాయి. ఫలితంగా వాటి మనుగడ దెబ్బతింటోంది. ఎండకు, సముద్రజలాలకు ప్లాస్టిక్ వ్యర్థాలు ప్రభావితమై ఫొటో డిగ్రేడేషన్ ప్రక్రియకు గురవుతున్నాయి. ఫలితంగా హానికరమైన రసాయనాలు వెలువడుతున్నాయి. దానివల్ల సముద్ర జలాలు ఆమ్లీకరణమవుతున్నాయి. సముద్ర పర్యావరణ వ్యవస్థలోని ఆమ్ల, క్షార సమతుల్యత తారుమారవుతోంది. దీనివల్ల పగడాల రెమ్మల మనుగడకు ముప్పు వాటిల్లుతోంది. నత్తగుల్లలకు, ఇతరసముద్ర ప్రాణులకు ప్రమాదం కలుగుతోంది. ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగం, వ్యర్థాల పారవేత, గ్రీన్ హౌస్ వాయువులు వెలువడడానికి దారి తీస్తున్నాయి. వాతావరణ మార్పులకు దోహదపడుతున్నాయి. ప్లాస్టిక్ వస్తువులు సాధారణంగా శిలాజ ఇంధనాల నుంచితయారవుతుంటాయి. ప్రధానంగా పెట్రోలియం ఉత్పత్తుల నుంచి వీటిని తయారు చేస్తుంటారు. ఈ సందర్భంగా తయారీ ప్రక్రియ నుంచి విప రీతంగా కార్బన్ డై యాక్సైడ్, మీథేన్ వెలువడి, వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఒకంతట విచ్ఛిన్నం కావు. పర్యావరణంలో వందల ఏళ్లు ఉంటాయి. వాతావరణ సమస్యలను సమర్థంగా పరిష్కరించాలంటే శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలు, సమాజాలు వ్యక్తుల మధ్య సమన్వయం, శాస్త్రసమాచార పరిజ్ఞానం ఇచ్చిపుచ్చుకోవడం ఎంతో అవసరం. ఈ మేరకు ప్రభుత్వాలు, పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వేతర సంస్థలు సమష్టిగా ముందుకు సాగి ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలి. ఆధునిక నూతన విధానాలు అవలంబించాలి. ఈ దిశగా రువాండా ప్రభుత్వం వేసిన అడుగు అందరికీ మార్గ దర్శకం. 1999లో భూటాన్ ప్లాస్టిక్‌ను నిషేధించగా 2008లో రువాండా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించింది. ఈ దూరదృష్టి ఎత్తు గడ ప్లాస్టిక్ వ్యర్థాలను బాగా తగ్గించగలిగింది. సుస్థిరమైన ప్రత్యామ్నాయాల వైపు మళ్లించగలిగింది. ముఖ్యంగా రువాండా ప్రభుత్వ బలమైన విధానాలు, వ్యక్తుల వ్యక్తిగత కార్యాచరణ, మంచి మార్పును తీసుకురాగలిగింది. ఓషన్ క్లీనప్ అనే సంస్థ గ్రేట్ పసిఫిక్ గ్యార్బేజ్ పాచ్ క్లీనప్ అనే ప్రణాళికతో ప్లాస్టిక్ వ్యర్థాలను పసిఫిక్ సముద్రంనుంచి తొలగించే పనులనుచేపట్టడం సత్ఫలితాలను ఇచ్చింది. దీనికోసం అత్యంత ఆధునిక టెక్నాలజీని కూడా వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రం నుంచి వేరు చేస్తున్నారు. సముద్ర జీవరాశులకు ముప్పులేకుండా చూస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం,గ్రీన్‌పీస్, డబ్ల్యుడబ్ల్యుఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు చొరవ చూపిస్తున్నాయి. ప్లాస్టిక్ కాలుష్యంపై పోరాటం సాగిస్తున్నాయి. పరిశ్రమలు తమ వ్యర్థాలను తగ్గించుకునేలా ప్రయత్నిస్తున్నాయి. ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహిస్తున్నాయి. ఈ దిశగా భారత్ కూడా చెప్పుకోదగిన అత్యంత ఆధునిక విధానాలను అనుసరిస్తోంది. స్వచ్ఛభారత్ అభియాన్ ద్వారా వ్యర్థాలను నిర్మూలించడం, వాటిని రీసైకిల్ చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్‌కు బదులు ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం చేస్తోంది. ప్లాస్టిక్‌వ్యర్థాల నుంచి నగరాలకు విముక్తి అనే ప్రచారంతో వాలంటీర్లను, ప్రజలను ఉత్తేజ పరుస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించేలా చూస్తున్నారు. ఈ మేరకు పురోగతి సాధించడానికి ముందుకు కదులుతున్నా మరోవైపు ప్రధాన సమస్యలు సవాళ్లుగా ఎదురవుతున్నాయి.వ్యర్థాల నిర్వహణ యాజమాన్య వ్యవస్థకు కనీస సౌకర్యాలు లోపించడం కీలకమవుతోంది. ఇందులో అభివృద్ధి చెందుతున్న దేశాలు తగినంత సామర్థ్యం సాధించడానికి అంతర్జాతీయ సహకారం చాలా అవసరం. ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయగలిగేలా, తిరిగి వినియోగించగలిగేలా ప్లాస్టిక్ డిజైన్, దానికి తగ్గట్టు ఉత్పత్తి ఉండేలా ప్రభుత్వాలు, వాణిజ్య సంస్థలు కొత్త విధానాలకు మద్దతు ఇవ్వాలి. తిరిగి ఉపయోగపడే విధానాలను అనుసరించడమే కాదు. మరోవైపు ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రీసైక్లింగ్ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా ప్రభుత్వంతో కలిసి ప్రజలు ఈ విధానాల్లో పాలుపంచుకోవడం ద్వారా ప్లాస్టిక్ సమస్యలు పరిష్కారమవుతాయి. 2019 సంవత్సర కాలంలో ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ఆహార ఉత్పత్తులను వినియోగదారులకు చేర్చేవరకు అన్ని దశల్లో మొత్తం కోటి 25 లక్షల టన్నుల ప్లాస్టిక్‌ను విని యోగించినట్టు ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) అంచనా వేసింది. ప్రపంచవ్యాప్తంగా పంటలు, ఉద్యానవనతోటల సాగులో, పశువుల పెంపకాల్లో యేడాదికి కోటి టన్నుల ప్లాస్టిక్ వాడుతుండగా అందులో మల్చింగ్ ఫిల్మ్‌వాటా 34 లక్షల టన్నులు. చేపలవేట, ఆక్వాసాగులో 21 లక్షల టన్నులు, అటవీ ఉత్పత్తులకు సంబంధించి మరో 2 లక్షల టన్నులు ప్లాస్టిక్ సామాగ్రి వాడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా వాడుతున్న ప్లాస్టిక్‌లో సింహభాగం అంటే 60 లక్షల టన్నులు ( ప్రపంచ వినియోగంలో సగం) ఆసియా రైతులే వాడుతున్నారని ఎఫ్ఎఒ చెబుతోంది. నగరాల్లో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ అంటే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి)2022 గణాంకాలు పరిశీలిస్తే నగరంలో రోజూ 6400 టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో 73 శాతం తడి చెత్త లేదా ఆహార పదార్థాల వ్యర్థాలు కాగా, మిగతా 27 శాతం అన్ని రకాల పొడి చెత్త ఉంటుంది. ఈ పొడి చెత్త యేటా 6.3 లక్షల టన్నుల వరకు ఉంటుంది. ఇందులో 3.2 శాతం ప్లాస్టిక్. అయితే వీటిని తక్కువస్థాయిలో రీసైక్లింగ్ చేయడమే పెద్ద సమస్య. గత యేడాది కేవలం 47,000 టన్నుల పొడి వ్యర్థాలను మాత్రమే రీసైక్లింగ్ చేయగలిగారు.ఇందులో 12,402 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయి. దీని అర్థం ముంబైలోని ప్లాస్టిక్ వ్యర్థాల్లో సగానికి సగం గుంతల్లో లేదా నేలలో పూడ్చివేతతో మిగిలిపోతోంది. చివరకు ఇవి నీటి వనరుల్లో కలిసిపోతున్నాయి. ఢిల్లీ నగరంలో రోజూ 1100 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతానికి 78 శాతమే రీసైకిల్ చేయగలుగుతున్నామని ఢిల్లీ చెబుతోంది. వచ్చే యేడాది జూన్ నాటికి 100 శాతం రీసైక్లింగ్ చేయగలుగుతామని వెల్లడించింది. ఈ సమస్య దేశంలోని ప్రతి నగరం, పట్టణంలోనూ కనిపిస్తోంది. ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగం నిషేధించడానికి వీలైనన్ని విధానాలు రూపొందించాలి. దానికి ప్రజలు కూడా స్వచ్ఛందంగా శాస్త్రీయ దృష్టితో భవిష్యత్ ప్రగతి కోసం సహకరించాలి. అప్పుడే కొంతైనా సమస్య పరిష్కారమవుతుంది. ●



# పుతిన్‌కు గుదిబండగా మారిన ప్రిగోజిన్



మాస్కో, జూన్ 24: ఉక్రెయిన్‌పై సైనిక చర్యల్లో రష్యాకు కొండంత అండగా నిలిచిన వాగ్నార్ సైన్యం ఇపుడు రష్యా పైనే తిరుగుబాటును ప్రకటించింది. మాస్కో సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని వర్గాలు తీసుకుంటామని వాగ్నార్ కిరాయిసైన్యం ప్రకటించింది. ఆసంస్థ చీఫ్ యెవజెనీ ప్రిగోజిన్ ఇప్పటికే తాము దక్షిణ రష్యాలోని మిలిటరీ స్థావరాలున్న నగరం రోస్తోవ్‌ను చేరామని, మాస్కోనగరానికి సైతం వెళుతున్నట్లు ప్రకటించారు. రష్యా రక్షణ శాఖపై గత కొంతకాలంగా భారీ అసంతృప్తిని వ్యక్తంచేస్తున్న ప్రిగోజిన్ ఇపుడు ఏకంగా రష్యా అధ్యక్షుడిపైనే తిరుగుబాటుకు తెరలేపారు. మాస్కోను ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసిన ఈ ప్రిగోజిన్, ఆతడు స్థాపించిన వాగ్నార్ సైన్యానికి ఎంతో చరిత్ర ఉంది. రష్యాపాలనలో ఒలిగార్క్‌ల శక్తి వేరుగా ఉంటుంది. వారే రష్యాకు ఖనిజాలు, ఇంధనం వంటి వాటిని నియంత్రిస్తారు. దేశాన్ని శాసిస్తారు. వీరితోపాటే ప్రైవేటు మిలిటరీ కంపెనీ కూడా ఒకటి ఉంది. అదికూడా ఒక ఒలిగార్క్ చేతిలోనే ఉంది. ఆతడే యెవజెనీ ప్రిగోజిన్. ఆసైన్యంపేరు వాగ్నార్ మొత్తం కిరాయిసైనికులే ఉంటారు. రష్యాకు, పుతిన్‌కు అవసరమైన లక్ష్యాలుసాధించేందుకు రహస్యంగా పనిచేస్తారు. ఉక్రెయిన్ సైనికచర్యల్లో భఖుమత్ నగరం స్వాధీనంలో వీరిదే కీలకపాత్ర. ఇక రష్యా అధ్యక్షుడు పతిన్ పొలిటిక్ సర్కిల్లో ప్రిగోజిన్ ముఖ్యుడు. పుతిన్ చెఫ్‌గా కూడా పేర్కొంటారు. అంతరంగికుల్లో ఒకడిగా పేరున్న ప్రిగోజిన్ 1980ల్లో దొంగతనందోపిడీ కేసుల్లో సుమారు 9 ఏళ్ల జైలుశిక్ష అనుభవించాడు. 1990ల్లో పుతిన్‌కు, ప్రిగోజిన్‌కు పరిచయం అయ్యింది. 2000లో పుతిన్ రష్యా అధ్యక్షుడు అయ్యాడు. ప్రిగోజిన్ రెస్టారెంట్లు ఇతర వ్యాపారాలు విస్తరించాడు. 2001నుంచి పుతిన్‌కు అత్యంత సన్నిహితంగా ప్రిగోజిన్ మసలుతున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే వాగ్నార్ పిఎంసిని ఏర్పాటు చేశారు. గతంలో క్రిమియాను స్వాధీనం చేసుకోవడంలో లిటిల్‌గ్రీన్ మెన్ రూపంలో వాగ్నార్ జోక్యంచేసుకుంది. ప్యాట్రియాట్ ఆఫ్ డిబాల్ట్సేవ్‌లో కూడా వీరి పాత్ర ఉంది. అమెరికా ఎఫ్‌బిఐ ఆతడిపై 2.50 లక్షల డాలర్ల రివార్డు ప్రకటించింది. రష్యా సైన్యంలోని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ డిమిట్రి ఉత్కిన్ ఈ వాగ్నార్‌ను ప్రారంభించాడు. జర్మనీ నియంతకు ఇష్టమైన ఒపేరా కంపోజర్ వాగ్నార్‌పేరిట ప్రారంభించాడు. చెచెన్‌లో జరిగిన రెండుయుద్ధాల్లో వాగ్నార్ సైన్యం ప్రమేయం ఉంది. ఉత్కిన్‌ప్రిగోజిన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలున్నాయి. వాగ్నార్ బృందంలో ఉత్కిన్ తర్వాత ప్రిగోజిన్‌కు సారధ్యం వచ్చిన తర్వాత ఇక ఎదురులేకుండాపోయింది. వాగ్నార్‌లో మాజీ సైనికులే ఎక్కువ. సాధారణ సైనికుల కంటే ఎక్కువ చెల్లింపులు ఉంటాయి. మరణిస్తే కుటుంబానికి 50వేల డాలర్లు అందుతాయి. 2017లో ఈ గ్రూప్‌లో ఆరువేలమంది మాత్రమే ఉన్నారు. రష్యామిలిటరీ, ఇంటెలిజెన్స్ నియంత్రణలో వీరుంటారు. కేవలం రష్యాకు మాత్రమే పరిమితం కాకుండా లిబియా అంతర్యుద్ధం, మొజాంబిక్, మాలి, సూడాన్, దిసెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, వెనిజులా దేశాల్లో కూడా కీలకంగాపని చేసింది. సిరియాలో రష్యా అనుకూల బషర్ అల్ అసద్ ప్రభుత్వానికి అండగా వాగ్నార్ రష్యా సైన్యంతో పని చేసింది. ఉక్రెయిన్‌లను ఇపుడు రష్యాకు అండగా పోరాడు తోంది. వాగ్నార్‌వల్ల రష్యా రక్షణశాఖకు ఎంతో లాభం. శిక్షణపొందిన కిరాయి సైనికులు ఉంటారు. విదేశాల్లో లక్ష్యాలుసాధించేందుకు రష్యా యూనిఫామ్‌లో మనుషులను పంపించాల్సిన పనిలేదు. తమకు సంబంధం లేదని తప్పించుకుని విదేశీ సంబంధాలు కాపాడుకోవచ్చు. ఎప్పుడైనా సరే వాగ్నార్‌గ్రూప్‌ను రష్యాదళాలు అణచివేయవచ్చు. ఈగ్రూప్‌నేరాలను రష్యాపై రుద్దకుండా ముందు జాగ్రత్తగా ఒప్పందాలున్నాయి. ఆరోపణలున్నాయి. రష్యాసేనలు ఉక్రెయిన్ చేతిలో దారుణంగా దెబ్బతింటున్న తరుణంలో వాగ్నార్ కిరాయిసైన్యంరంగంలోకి దిగింది. రష్యాజైళ్లను చుట్టేస్తూ క్షమాభిక్ష ప్రసాదిస్తామని చెపుతూ ఖైదీలతో అవసరమైనసిబ్బందిని ప్రిగోజిన్‌ఏర్పరిచాడు. ఇలా 50వేలమందిని తయారుచేసాడు. బఖుమత్‌లో ఉక్రెయిన్ సేనల నుంచి ప్రతిఘటన ఎదురయిన తరుణంలో రష్యా రక్షణశాఖ తమకు ఆయుధాలు ఇతర వనరులు ఇవ్వలేదని ప్రిగోజిన్ ఆరోపించాడు. అప్పటినుంచి రక్షణమంత్రి సెర్గెయ్ షోయిగు, మిలిటరీచీఫ్‌పై తీవ్ర అసంతృప్తితో రగిలి పోతున్నాడు. ఒకదశలో తాము వెనక్కివచ్చేస్తామని కూడా ప్రకటించాడు. తాజాగా రష్యా సైనిక నాయకత్వంపైనే తిరుగుబాటు చేసాడు.

## బాలికను హింసిస్తున్న కేసులో మాజీ మంత్రి, భార్య అరెస్టు



అసోం, జూన్ 24: అసోం గణపరిషత్‌కు చెందిన మాజీ మంత్రి హాజీ రౌఫ్ చౌదరి, భార్య ఫర్హానా ఒక మైనర్ బాలికను కాలితో తన్నుతూ కొడుతున్న వీడియో ఒకటి వైరల్‌గా మారింది. వెంటనే బాలల హక్కుల సంరక్షణ సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ ఫిర్యాదు మేరకు అసోం పోలీసులు రంగంలోకి దిగి మాజీ మంత్రిని, అతని భార్యను అరెస్టు చేశారు. బాలల సహాయక సంస్థ ప్రతినిధి చంద్రధర్ భుయాన్ తెలిపిన వివరాల ప్రకారం మాజీ మంత్రి చౌదర్ ఫర్హానా దంపతులు ఈ 12ఏళ్ల బాలికను తీసుకొచ్చి పెంచుకుంటున్నామని చెబుతున్నారు. దానికి సంబంధించిన ఆధారాలేవైనా ఉన్నాయా అంటే లేవంటున్నారు. విడియోలో ఆ బాలికను ఎందుకలా చావగొడుతున్నావని అడిగితే స్కూల్ చదువుల్లో బాగా వెనకబడిపోయినందునే కోపంతో కొట్టానని చెబుతోంది మాజీ మంత్రి భార్య. అంతేకాకుండా ఈ విడియో స్వయంగా నేనే తీశానని నా భర్తకు ఈ విషయం గురించి ఏమీ తెలియదని చెబుతోంది. ఏది ఏమైనా ఆ బాలిక పట్ల ఆమె ప్రవర్తన అమానుషమన్నారు చంద్రధర్. కేసు నమోదు చేసిన హోజాయ్ పోలీసులు బాలిక తల్లితో పాటు మిగతా వారిని కూడా సంప్రదించి విచారిస్తున్నారు కాకుండా మరో వ్యక్తి ఎవ రైనా ఉన్నారా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. హాజీ రౌఫ్ చౌదరి పైనా అతని భార్య ఫర్హానా పైనా ఐపిసి 324, 25 సెక్షన్లతో పాటు బాల కార్మికుల చట్టం కింద కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## భారత్‌లో చాలా మంది హుస్సేన్ ఒబామాలున్నారు

### అసోం సిఎం వ్యాఖ్యలపై రగడ



గువాహటి, జూన్24: అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశించి అసోం సిఎం హిమంత బిశ్వశర్మ సంచల వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో అనేక మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారని ఆయన వ్యంగ్యంగా ట్విటర్ వేదికగా అన్నారు. అలాంటి వారిని ఎదుర్కోవడమే మొదటి ప్రాధాన్యత అని చెప్పారు. భారత్‌లో మైనారిటీల దుస్థితి ఉద్దేశించి వ్యాఖ్యలు చేసిన ఒబామాను అరెస్టు చేసేందుకు రాష్ట్ర పోలీసులు వాషింగ్టన్ వెళ్లాలా అంటూ ట్విటర్‌లో వచ్చిన ఓ ప్రశ్నకు ఆయన ఈ మేరకు స్పందించారు. అసోం పోలీసులు స్వీయ ప్రాధామ్యాల ప్రకారం నడుచుకుంటారని బిశ్వశర్మ తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విపక్షనేతపై పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లు దాఖలు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఒక పాత్రికేయుడు ట్విటర్‌లో ప్రశ్న అడిగారు. ఒబామాపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారా?అని ఆయన అడిగారు. దీనిపై అసోం సిఎం వివాదాస్పదంగా బదులివ్వడం రాజకీయంగా రగడకు దారి తీసింది. సిఎం వ్యాఖ్యలపై నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధి కార ప్రతినిధి క్లైడ్ క్రాస్టో ఫైరయ్యారు. భారత్‌లో మతం ఆధారంగా వివక్ష లేదం టూ అమెరికా పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ప్రసంగానికి పూర్తి వ్యతి రేకంగా అసోం సిఎం వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. దీనిపై హిమంత బిశ్వశర్మ క్షమాపణ చెప్పాలన్నారు. సిఎం ఈ అంశంలో క్షమాపణలు చెప్పకపోతే మోడీని ప్రపంచం ఎలా విశ్వసిస్తుందని ప్రశ్నించారు.

## రష్యా తన నాశనం తనే కొనితెచ్చుకుంది

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



క్వీవ్,(ఉక్రెయిన్),జూన్ 24: చెడుమార్గాలను అనుసరించే ప్రతి ఒక్కరూ తమ నాశనాన్ని తామే కొనితెచ్చుకుంటారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. రష్యా మిలిటరీపై ఆదేశంప్రైవేటు సైనికసంస్థ వాగ్నార్ నిర్వహిస్తున్న తిరుగుబాటుపై జెలెన్‌స్కీ స్పందించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై మరోసారి ఆయన ధ్వజమెత్తారు. చాలాక ఆలంగా రష్యా తన బలహీనతను ప్రభుత్వ మూర్ఖత్వాన్ని కప్పిపుచ్చింది. ఇపుడు ఏమీ దాచిపెట్టలేనివిధంగా అల్లకల్లోలపరిస్థితులు ఏర్పడ్డాయి. దీనంతటికీ ఒకే ఒక్క వ్యక్తి కారణమని అన్నాడు. పూర్తిస్థాయిలో రష్యా బలహీనత స్పష్టంగా కనిపిస్తోందని, మాస్కో తన బలగాలను కిరాయి సైన్యాలను ఉక్రెయిన్‌లో ఎంత ఎక్కువ కాలం ఉంచుతుందో అంత ఎక్కువనష్టాలు సమస్యలు ఎదుర్కొంటుందని జెలెన్‌స్కీ ట్వీట్‌చేసారు. తాము పూర్తి సామర్థ్యంతో ఐక్యంగాముందుకు సాగుతామని మున్ముందు ఏంచేయాలో తమ బలగాలకు తెలుసన్నారు. రష్యా చాలా బలమైన దేశం అంటూ చెప్పినవారు ఇపుడు ఏం జరిగిందో చూడాలని ఉక్రె యిన్ విదేశాంగ మంత్రి దిమిత్రో కులేబా పేర్కొ న్నారు. రష్యా పరంగా తటస్థ వైఖరి భయాం దోళనలు వీడాల్సిన సమయం వచ్చిందని పేర్కొంటూ ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు అందచేయాలని ప్రపం చదేశాలకు ఈ సం దర్భంగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు మాస్కోవైపు దూసు కువస్తున్న వాగ్నార్ దళాలు వొరొనెజ్ నగరం దాటిపోయాయి. వారిని నిలువరించేం దుకు రష్యాదాడులకు దిగుతోంది. మార్గమధ్యంలో ఉన్న లిప్‌స్టెక్ ప్రాం తవాసులు ఇళ్లకే పరిమితం కావాలని ఆదేశాలు జారీచేసింది.

## దేశాన్ని రక్షించుకోవడానికి ఏమైనా చేస్తా

### వాగ్నర్ తిరుగుబాటు నేపథ్యంలో పుతిన్ వ్యాఖ్య




మాస్కో, జూన్ 24: వ్యక్తిగత లబ్ధి కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి రష్యాకు ద్రోహం చేస్తున్నాడని అధ్యక్షుడు పుతిన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ సమయంలో దేశ ప్రజలను రక్షించుకునేందుకు తాను ఏమైనా చేస్తానని హెచ్చరించారు. వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటు నేపథ్యంలో దేశ ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. సొంతలాభం కోసం వాగ్నర్ గ్రూప్ అధిపతి ద్రోహం చేస్తున్నారు. ఇది రష్యాకు వెన్నుపోటు. ఇది దేశ ద్రోహచర్య. దీనికోసం ఆయుధాలు చేతపట్టినవారిపై కఠిన చర్యలు తప్పవు. దేశ ప్రజలు రక్షించుకునేందుకు ఎలాంటి చర్యలైనా తీసుకుంటాను' అని తీవ్ర హెచ్చరికలు పంపారు. పుతిన్ ప్రసంగానికి ముందు రక్షణ మంత్రి వాగ్నర్ సైన్యంతో మాట్లాడారు. మీరంతా మోసానికి గురయ్యారు. మిమ్మల్ని ఒక నేరంలోకి నెట్టేశారు అని అన్నారు. వారంతా స్థానిక అధికారులను సంప్రదించాలని సూచించారు. దానికి బదులుగా వారి భద్రతకు ఎలాంటి ప్రమాదం ఉండదని అన్నారు. వాగ్నర్ గ్రూప్ అధిపతి ప్రిగోజిన్‌కు స్టోమ్ జెడ్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఒక విడియో సందేశం ఇచ్చింది. ఆయన వెంట రావడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. రష్యన్ జైళ్ల నుంచి బలవంతంగా నిర్బంధించిన ఖైదీల సమూహంఇది. రష్యా రక్షణ శాఖ దీనిని ఏర్పాటు చేసింది. మరోపక్క పుతిన్ నియమించిన క్రిమియా గవర్నర్,పుతిన్‌కు మద్దతు పలికారు. లుహాన్స్క్, డొనెట్స్క్, నేతలు కూడా అధ్యక్షుడి వెంటే ఉన్నారు. ఈ పరిణామంతో వాగ్నర్ గ్రూప్‌లో ఎలాంటినియామకాలు జరగవని తెలుస్తోంది. నియామకాలకు సంబంధించిన ప్రకటనలతో మాస్కోలో ఉన్న బిల్ బోర్డులను తీసివేసిన దృశ్యాలు చక్కర్లు కొడుతున్నాయి.

## న్యూయార్క్ గగనతలంలో మోడీ, జో బైడెన్‌ల భారీ బ్యానర్



న్యూయార్క్, జూన్ 24: అమెరికాలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఒక విమానం భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆ దేశ అధ్యక్షుడు జో బైడెన్ ఫోటోలతో ఉన్న భారీ బ్యానర్‌తో న్యూయార్క్ గగనతలంలో విహరించింది. మోడీ అమెరికాలో పర్యటించినందుకు గుర్తుగా ఇరుదేశాల నేతల చిత్రాలు ఆకాశంలో మెరిశాయి. దీనికి సంబంధించిన విడియోను కేంద్రమంత్రి కిరణ్ రిజిజు ట్విట్టర్‌లో పోస్టు చేశారు. అయితే ఈ విడియోను ఎప్పుడు రికార్డు చేశారో తెలియలేదు. ఈ పర్యటనలో భాగంగా రెండుదేశాల మధ్య అనేక ఒప్పందాలు జరిగాయి. ఇదిలా ఉండగా అమెరికా పర్యటన ముగించుకుని ప్రధాని మోడీ ఈజిప్ట పర్యటన కోసం కైరోకు బయలుదేరి వెళ్లారు. ఆ దేశాధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్‌సిసి ఆహ్వానం మేరకు రెండురోజుల పాటు మోడీ అక్కడ పర్యటించనున్నారు.

## ఈ స్థాయికి వచ్చానంటే చిన్న తనంలో వారు నేర్పిన పాఠాలవల్లే: కమలా హారిస్



వాషింగ్టన్, జూన్ 24: భారత ప్రధాని నరేంద్ర మోడీ గౌరవార్థం అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్, విదేశాంగ కార్యదర్శి ఆంటోని బ్లింకెన్ శుక్రవారం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కమలా హారిస్ భారతదేశం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అమెరికాలో భారత అమెరికన్లు చూపిస్తున్న ప్రభావాన్ని కొనియాడారు. 'నా చిన్నతనంలో నన్ను, సోదరిని మా అమ్మ యుఎస్ నుంచి భారత్‌కు తీసుకెళ్లేది. మద్రాస్‌లో మా అమ్మమ్మ, తాతయ్యలను చూడడానికి మేము వెళ్లేవాళ్లం. నా జీవితంలో నాకెంతో ఇష్టమైన వ్యక్తి మా అమ్మమ్మ. మేమిద్దరం మంచి స్నేహితులుగా ఉండేవాళ్లం.నాకు ఊహ తెలిసినప్పుడు మా తాతయ్య సివిల్ సర్వెంట్‌గా తన వృత్తి నుంచి రిటైర్ అయ్యారు. ఆయన ప్రతిరోజు ఉదయం తన స్నేహితులతో బీచ్‌లో నడిచేవారు. దేశంలో ఉన్న ఆనాటి సమస్యలపై చర్చించేవారు. నేను ఆయన చేయి పట్టుకుని నడుస్తూ వారి మాటలు ఆసక్తిగా వినేదాన్ని. ఒకరి విశ్వాసం, కులంతో సంబంధం లేకుండా అవినీతికి వ్యతిరేకంగా పోరాడడం, సమానత్వం కోసం పాటుపడడం గురించి వారు మాట్లాడడం నాకింకా గుర్తుంది. ఆ సంభాషణలు నా ఆలోచనలను ప్రభావితం చేశారు. ఈ రోజు నేను ఈ స్థానంలో ఉండడానికి ప్రధాన కారణం మా తాత పి.వి.గోపాలన్, ఆయన కుమార్తె మా అమ్మ శ్యామల నుంచి నేర్చుకున్న పాఠాలే. మా తాత నాకు పాఠాలు బోధించడమే కాదు, ప్రజాస్వామ్యం అర్థం తెలిపి దానికి కట్టుబడి ఉండడం నేర్పారు. చిన్న వయసులో నేను నేర్చుకున్న పాఠాలే నన్ను ప్రజాసేవ వైపు నడిపించాయి. ఈ రోజు మీ ముందు అమెరికా ఉపాధ్యక్షురాలిగా నిలబడేలా చేశాయి అని ఆమె తెలిపారు. మన దేశంలో భారత అమెరికన్లు అసాధారణమైన ప్రభావాన్ని కనబరుస్తున్నారు. ఉదాహరణకు భారతీయ వారసత్వం కలిగిన యునైటెడ్ స్టేట్స్ కాంగ్రెస్ సభ్యుల చారిత్రక సంఖ్యను తీసుకోండి. భారత అమెరికన్ల ప్రభావం, అమెరికన్ కంపెనీల నుంచి పొరుగు వ్యాపారాల వరకు, హాలీవుడ్ స్టూడియోస్ నుంచి దేశవ్యాప్తంగా యూనివర్సిటీ రీసెర్చ్ ల్యాబ్‌ల వరకూ వ్యాపించింది. అమెరికా ఉపాధ్యక్షురాలిగా నేను ప్రపంచమంతటా తిరిగాను. భారతదేశ చరిత్ర, బోధనలు నన్ను మాత్రమే కాదు, మొత్తం ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రం, వేదాంతశాస్త్రం, ప్రజాస్వామ్యం పట్ల నిబద్ధత ద్వారా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలను ప్రేరేపించింది అని కొనియాడారు.

## ఇకపై పాస్‌పోర్ట్‌సేవా 2.0 వెర్షన్ షురూ

### విదేశాంగమంత్రి జైశంకర్



న్యూఢిల్లీ, జూన్ 24: పాస్‌పోర్ట్ సేవా దివస్ సందర్భంగా విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు. త్వరలో రెండోదశ పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇందులో కొత్త పాస్‌పోర్ట్‌లకు దరఖాస్తు చేసుకో వడంతో పాటు ఈ పాస్‌పోర్ట్‌లను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు కూడా వీలు కల్పిస్తు న్నామన్నారు. ఈ మేరకు ప్రజలకు పాస్‌పోర్ట్, సంబంధిత సేవలను సకాలంలో విశ్వసనీయంగా, పారదర్శకంగా, సమర్థంగా అందిస్తామని ప్రతిన బూనిన కేంద్రంతో కలిసి రావాలని భారత్‌తో పాటు,విదేశాల్లో పాస్‌పోర్ట్‌లు జారీ చేస్తున్న అధికారులకు జైశంకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. మనం త్వరలో పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వెర్షన్ 2.0ను ప్రారంభించబోతున్నాం. ప్రజలకు ఈజ్ ఆఫ్ లింగ్‌ను పెంపొందించాలన్న ప్రధాని మోడీ ఆలోచనకు అను గుణంగా మేం ఈ కార్యక్రమాన్ని తలపెడుతున్నాం. ఇ అంటే డిజటల్ విధానంలో పౌరులకు మెరుగైన పాస్‌పోర్ట్ సేవలు అందించడం. ఎ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సేవలను అందించడం. ఎస్ అంటే ఈ పాస్‌పోర్ట్‌లను ఉపయోగించి సులభతరమైన విదేశీ ప్రయాణాన్ని అందించడం. ఇ ంటే మెరుగైన డేటా భద్రత అని జైశంకర్ వివరించారు. జైశంకర్ ప్రకటనను కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి ట్విటర్‌లో పోస్టు చేశారు. జైశంకర్ మాటలను తూచ తప్పకుండా పాటిస్తామని, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని రాసుకొచ్చారు. కొవిడ్ వ్యాప్తి తరువాత భారత్‌లో పాస్ పోర్టులకు డిమాండ్ ఏర్పడిందని జైశంకర్ అన్నారు. రోజువారీ అపాయింట్‌మెంట్లు అమాంతం పెరిగిపోవడంతో వారాంతాల్లో స్పెషల్ డ్రైవ్‌లు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. 2022లో దాదాపు 13.32 మిలియన్ల పాస్‌పోర్ట్‌లను జారీ చేసినట్లు చెప్పిన ఆయన 2021తో పోల్చుకుంటే వీటి సంఖ 63 శాతం ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న డిజిటల్ ఇండియాను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు పాస్‌పోర్ట్ సేవా కార్యక్రమం దోహదం చేసిందని జైశంకర్ తన సందేశంలో పేర్కొన్నారు. ఎంపాస్‌పోర్ట్ సేవా మొబైల్ యాప్. డిజిలాకర్‌తో పిఎస్‌పిని అనుసంధానం చేయడంతో పాటు ఎక్కడి నుంచైనా పాస్‌పోర్ట్‌కు దరఖాస్తు చేసుకోండి లాంటి పథకాలతో డిజిటల్ ఇండియా దిశగా అడుగులు వేయడంలో పిఎస్‌పి తన పాత్ర పోషించింది అని జైశంకర్ పేర్కొన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన 2014 నాటికి దేశంలో 77 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 523 ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు.

## ఎన్‌ఎస్జీలో సభ్యత్వంపై భారత్‌కు అమెరికా సంపూర్ణమద్దతు

వాషింగ్టన్, జూన్ 24: అణుసరఫరాదారుల సమూహం (న్యూక్లియర్ సప్లయిగ్రూప్)లో భారత్‌చేరేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని అమెరికా స్పష్టంచేసింది. భావసారూప్యతకలిగిన భాగస్వాములతో కలిసి వెళ్లేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. ప్రధాని మోడీ అమెరిక ఆపర్యటన తర్వాత అమెరికా తన నిర్ణయాన్ని వెల్లడించడం గమనార్హం. ప్రధానిమోడీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సమావేశాల అనంతరం ఇరుదేశాలు సంయుక్తంగా ప్రకటన విడుదలచేసాయి. భూవాతావరణాన్ని ప్రభావితంచేసే కర్బన ఉద్గారాలను తగ్గించేప్రయత్నాల్లో అణుశక్తిపోషించే ముఖ్యపాత్రను నొక్కిచెప్పారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఇంధన అవసరాలుపరిష్కరించడం, అనువైన వాతావరణం పరిరక్షించేందుకు అణుశక్తిని ఒక వనరుగా ఇరువురునేతలు వెల్లడించారు. అణుప్రాజెక్టుకోసం ఆంధ్రప్రదేశ్‌లోని టెక్నో కమర్షియల్ ఆఫర్ వృద్ధిచేసేందుకు అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్‌కంపెనీకి ఛాన్స్‌సులభంచేసేందుకు ఇరుదేశాలు ఆమోదం తెలిపాయి. ఈ విషయంలో భారత అణుశక్తి విభాగం, అమెరికా ఇంధన విభాగం మధ్య సంప్రదింపులను ఇరుదేశాలనేతలు అహభినందించారు. రానున్న కాలంలో దేశీయ వినియోగం, ఎగుమతికోసం సహకార పద్ధతిలో చిన్న తరహా అణురియాక్టర్ టెక్నాలజీ వృద్ధి అంశాన్ని కూడా గుర్తించినట్లు మోడీ బైడెన్ తమ సంయుక్తప్రకటనలో వివరించారు. ఈ నేపథ్యంలోనే అణుసరఫరాదారుల సమూహంలో భారత్‌కు తన మద్దతు ప్రకటించింది. అణుఇంధనాన్ని సరఫరాచేసే దేశాల సమూహాన్ని ఎన్నెస్జీగా పేర్కొంటారు. అణుసంబంధిత ఎగుమతులకోసం మార్గదర్శకాలు నిర్దేశిస్తుంది. అణ్వాయుధాల వ్యాప్తిని నిరోదించేందుకు దోహదంచేస్తుంది. 1974లో దీనిని ఏర్పాటుచేసారు. ఎన్ఎస్జి మార్గదర్శకాలు వివిధ అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉంటాయి. ప్రస్తుతం ఎన్ఎస్జీలో అమెరికా, చైనా, రష్యా, ఉక్రెయిన్,మెక్సికో, అర్జంటీనా,సైప్రస్, ఐర్లాండ్‌న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇటలీ, నార్వే తదితర 48 దేశాలు సభ్యత్వంతో ఉన్నాయి. గతంలో బరాక్ ఒబామా హయాంలో ఒకసారి భారత్‌చేసిన ప్రయత్నాలకు చైనా అడ్డుపడింది. మరోవైపు భారత్ సభ్యత్వాన్ని న్యూజిలాండ్, ఐర్లాండ్, ఆస్ట్రియా దేశాలుకూడా వ్యతిరేకిస్తున్నాయి.



## బీహార్‌లో పిల్లర్ కుంగిపోయి కూలిన మరో వంతెన



పాట్నా,జూన్ 24: బీహార్‌లోని ఖగారియా జిల్లాలో నిర్మాణంలో ఉన్న వంతెన కూలిపోయిన దృశ్యం జరిగి మూడు వారాలు కాకముందే మరో బ్రిడ్జి కూలిపోయింది. కృష్ణగంజ్ జిల్లాలో నిర్మించిన ఈబ్రిడ్జి కూలిపోయిందని అధికారులు తెలిపారు. పాట్నాకు 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణగంజ్‌జిల్లాలో మేచి నదిపై నిర్మాణంలో ఉన్న ఈ బ్రిడ్జికి చెందిన ఒక పిల్లర్ కృంగిపోవడంతో వంతెన ఒరిగిపో యిందని హైవే అథారిటీ డైరెక్టర్ అరవింద్‌కుమార్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ బ్రిడ్జినిర్మాణం ఇప్పటికీ కొనసాగుతోంది. కృష్ణగంజ్ జిల్లాను కటిహార్‌తో ఈ వంతెన కలుపుతుందని హైవే అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఏఒక్కరికీ గాయాలు కూడా కాలేదని కూలిపోవడానికి కల కారణంపై ఐదుగురు నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించినట్లు హైవే డైరెక్టర్ తెలిపారు. వంతెన పైలింగ్‌ప్రక్రియలో నెలకొన్న లోపం వల్లనే ఇలా పిల్లర్ కూలిందని చెపుతున్నారు. అయితే ఈ బ్రిడ్జి కేంద్ర ప్రాజెక్టు అని చర్యలు తీసుకోవడం అనేది హైవే అథారిటీపైనే ఉంటుందని రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. డిప్యూటి ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ ఈ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్నారు. ఈ వంతెనను భారత్‌మాలాప్రాజెక్టు పరిధిలో నిర్మిస్తున్నారు. బీహార్‌ప్రభుత్వం నిధులు లేవని, ఎన్‌హెచ్ఎఐ బాధ్యత వహించాల్సి ఉంటుందని తేజస్వి చెప్పారు. బీహార్ ఇంజనీరింగ్ అసోసియేషన్ ఈ సంఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. అన్ని వంతెనలపైనా నిర్మాణప్రక్రియపరంగా ఆడిట్ నిర్వహించాలని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నవాటిని కూడా ఆడిట్ చేయాలని కోరింది.

## మణిపూర్‌లో మంత్రి ప్రైవేటు గోదాము దగ్ధం

### మంత్రి నివాసంవైపు వెళుతున్న దుండగులను అడ్డగించిన దళాలు



ఇంఫాల్,జూన్ 24: మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరం రానురాను తీవ్రస్థాయికి చేరుతోంది. మణిపూర్ మంత్రి ఎల్ సుసీంద్రోకు చెందిన ప్రైవేటు గోదామును ఆందోళన కారులు దగ్ధంచేసారు. అంతే కాకుండా మరో మంత్రి ఆహారభద్రత, వినియోగదారుల వ్యవహారాలశాఖమంత్రి నివాసాన్ని దగ్ధం చేసేందుకు విఫలయత్నం చేసారు. అయితే సకాలంలో భద్రతా బలగాలు రంగంలోకి దిగడంతో ఈ చర్యకు అడ్డుకట్ట వేయగలిగారు. అసోం రైఫిల్స్ దళాలు అనేకపర్యాయాలు టియర్‌గ్యాస్ ప్రయోగించారు. ఖురాయిలో మంత్రికి చెందిన నివాసాన్ని దగ్ధంచేయకుండా బలగాలు అనేకపర్యాయాలు కాల్పులుజరిపాయి. అయితే ఈసంఘటనల్లో ఎలాంటిప్రాణహాని జరగలేదు. అంతకుముందు రాష్ట్ర మహిళా మంత్రి నెంచా కిప్‌జెన్‌కు లాంఫెల్ ప్రాంతంలో ఉన్న అధికార నివాసానికి ఆందోలన కారులు నిప్పుపెట్టారు. ఈ సంఘటన ఈనెల 14వ తేదీజరిగిందని, కేంద్ర మంత్రి ఆర్‌కె రంజన్‌సింగ్ నివాసాన్ని కూడా ఆ తర్వాతరోజునే మిలిటెంట్లు దగ్ధంచేసారు. ఇప్పటివరకూ ఈఘర్షణల్లో వందమందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. మైటీ, కుకీ తెగలమధ్య నడుస్తున్న ఎస్టీ వివాదమే ఈ కల్లోలానికి కారణంగా మారింది. గతనెల 3వ తేదీ నుంచి ఈ అల్లర్లు నిరాఘాటంగా కొనసాగుతూనే ఉన్నాయి. మైటికులస్తుల ఎస్‌టి డిమాండ్‌కు వ్యతిరేకంగా గిరిజన జిల్లాల్లో గిరిజన సానుభూతి మార్చ్ నిర్వహించారు. మణిపూర్‌జనాభాలో 53శాతానికిపైగా మైటీ తెగ ప్రజలే ఉన్నారు. వీరంతా ఎక్కువశాతం ఇంపాల్ లోయలోనే ఉంటున్నారు. గిరిజనుల పరంగా నాగాలు, కుకీలు మరో 40శాతం జనాభా కొండప్రాంత జిల్లాల్లో నివస్తున్నారు. మైటీలకు ఎస్టీహోదా కల్పిస్తే తమకు నష్టం వాటిల్లుతుందని ఎంతమాత్రం వీలుకాదని నిరసన తెలుపుతున్న ఈ కుకీ మిలిటెంట్లే దాడులకు తెగబడుతున్నట్లు మణిపూర్‌ప్రభుత్వం సైతం ఆరోపిస్తోంది. ఇప్పటివరకూ 40 మందికిపైగా మిలిటెంట్లను హతమార్చినట్లు కూడా వెల్లడించింది.

## మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చకు అఖిలపక్ష సమావేశం



న్యూఢిల్లీ, జూన్ 24: జాతుల హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లో తాజా పరిస్థితులపై చర్చించడానికి శనివారం ఇక్కడ కేంద్ర హోమ్‌మంత్రి అమిత్‌షా నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. గత నెల 3న ఆ రాష్ట్రంలో జాతి హింస చెలరేగినప్పటి నుంచి దాదాపు 120 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, మూడువేల మందికిపైగా గాయపడ్డారు. ఈ సమావేశంలో బిజెపితోపాటు కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, వామపక్ష పార్టీలు తదితర పార్టీలకు చెందిన నేతలు భాగస్వాములయ్యారు. గత నెల మూడో తేదీన కొండ ప్రాంతాల జిల్లాలకు చెందిన కుకీలు నిర్వహించిన గిరిజన సంఘీభావ మార్చ్ సందర్భంగా మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చెలరేగాయి. మైటీ జాతుల వారు తమకు ఎస్టీ హోదా కల్పించాలంటూ చేస్తున్న డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ కుకీ జాతి వారు నిర్వ హించిన గిరిజన సంఘీభావ యాత్ర సందర్భంగా ఈ ఘర్షణలు జరిగాయి. ఇక అప్పటి నుంచి హింస, అల్లర్లు చెలరేగుతునే ఉన్నాయి. ఈ కల్లోలిత రాష్ట్రంలో గత నెలలో కేంద్ర హోమ్‌మంత్రి అమి త్‌షా నాలుగు రోజులు పర్యటించారు. కాగా శాంతి పునరుద్ధరించడానికి అన్నివర్గాల ప్రజలతో మమేక మయ్యారు. ఇదిలా ఉండగా ఈశాన్య రాష్ట్రంలో గత 50 రోజులుగా హింస కొనసాగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దాన్ని అదుపు చేయలేకపోయిందని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు -55, మృతి ఇద్దరు

పభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూన్24: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 55 కసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,872కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,60,316 మంది కోలుకోగా 1653 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,903కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మంణాల రేటు 1.18శాతంగాఉంది.

మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,736కి చేరగా,80,21,081మంది వరకు కోలుకున్నారు. 1,48,554మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,933కి చేరింది.అందులో 68,33,909మంది కోలుకున్నారు.71,940మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,597కి చేరింది. అందులో 40,48,217 మంది కోలుకున్నారు. 40,357 మంది మరణించారు.

## కర్ణాటక బిజెపి అధ్యక్షుడి రాజీనామాపై పుకార్లు

### తన రాజీనామా అంశం హైకమాండ్‌చూస్తుందని నళినీకుమార్ కతీల్ వెల్లడి



బెంగళూరు, జూన్ 24: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బిజెపి ఎంపి నళినీకుమార్ కతీల్ రాజీనామా చేస్తున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేసారని బిజెపినేతలే వ్యాఖ్యలుచేసారు. అయితే బళ్లారిలో మీడియాతో మాట్లాడిని నలిన్ కతీల్ కర్ణాటక ఎన్నికల్లో బిజెపి ఓటమికి నైతిక బాధ్యత వహిస్తున్నట్లు తెలిపారు. ఇపుడు పార్టీలో తన హోదా పదవిపై మా జాతీయస్థాయి టీమ్ ఒక నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబీన లెన్నికల్లో 66 స్థానాలు గెలిచి ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. అయితే శాసనభ విపక్ష నేతను ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఇపుడు నళినీ కుమార్ రాజీనామాచేస్తే ఆయన స్థానం ఎవరితో భర్తీచేస్తారన్నది తేలాల్సి ఉంది. దక్షిణ కన్నడ నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికైన నళిన్ కతీల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా 2019లో నియ మితులయ్యారు. మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యెడి యూరప్ప స్థానంలో ఆయన్ను బిజెపి హైకమాండ్ నియమించింది. అయితే తన రాజీనామా వార్త కేవ లం ప్రచారం మాత్రమేనని, తాను తన రాష్ట్ర అధ్య క్షపదవికి రాజీనామా చేయలేదని శనివారం స్పష్టం చేసారు. తన అధ్యక్షపదవిపై నిర్ణయం అనేది హైక మాండ్ నిర్ణయిస్తుందని ఆయన మీడియా ప్రతిని ధులకు స్పష్టం చేసారు. రాజీనామా వార్తలు కేవలం కల్పితమేనని ఆయన అన్నారు.

# వేగవంతంగా బియ్యాన్ని అప్పగించాలి



శనివారం పౌర సరఫరాల భవన్‌లో కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహిస్తున్న సంస్థ చైర్మన్ రవీందర్‌సింగ్

## ధాన్యం అమ్మినా, కొన్నా కఠిన చర్యలు

### రైస్ మిల్లర్ల సమీక్షలో పౌరసరఫరాల సంస్థ చైర్మన్ రవీందర్‌సింగ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ చేసి కస్టమ్ మిల్లింగ్ రైస్(సిఎంఆర్)ను ప్రభుత్వానికి అప్పగించాలని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ రైసు మిల్లర్లను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోగా అప్పగించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్లను హెచ్చరించారు. శనివారం పౌరసరఫరాల భవన్‌లో కామారెడ్డి జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. సిఎంఆర్‌ను వేగవంతం చేయడానికి ప్రతి జిల్లా రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
సిఎంఆర్ కోసం రైస్ మిల్లర్లకు పౌరసరఫరాల సంస్థ కేటాయించిన ధాన్యాన్ని మిల్లరు అమ్ముకున్నా, ఎవరైనా కొనుగోలు చేసినా నేరం అన్నారు. అమ్మినా, కొనుగోలు చేసిన ఇద్దరిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. రైసు మిల్లర్ల నుంచి కస్టమ్ మిల్లింగ్ సేకరణలో మరింత కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో అదే స్థాయిలో సిఎంఆర్ సేకరణలో కూడా ప్రదర్శించాలన్నారు. సిఎంఆర్‌లో జాప్యం జరగడం వల్ల సంస్థపై వడ్డీ భారం పెరుగుతుందన్నారు.
ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టిన రైతు సంక్షేమ చర్యలు, రైతు బంధు, రైతుభీమా, ఉచిత కరెంటు కొత్త చేపట్టిన సాగునీటి ప్రాజెక్టు వల్ల తెలంగాణ గణనీయంగా ధాన్యం దిగుబడి, కొనుగోళ్ల పెరిగాయన్నారు. ఒక తెలంగాణ రాష్ట్రం మినహాయించి దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయా రాష్ట్రంలో పండిన పంటలో పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం లేదన్నారు. ఒకనాడు రైసు మిల్లర్లు రైసు మిల్లును నడపలేక రేకులు అమ్ముకునే పరిస్థితి ఉండేదని, కానీ ముఖ్యమంత్రి చర్యల వల్ల కొత్త రైసు మిల్లులు ఏర్పాటు చేసే స్థాయికి ఎదిగారన్నారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు బియ్యం కావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని అడుగుతు న్నాయన్నారు. అంటే వరి ధాన్యం దిగుబడిలో తెలంగాణ రాష్ట్రం సాధించిన అభివృద్ధి ఏమిటో మీకు తెలిసిపోతుందన్నారు.

## అక్రమంగా మద్యం షాప్‌లు వద్దంటూ ఉద్యమం చేస్తే పిడి కేసులు పెడతారా?

### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం షాప్‌లు వద్దు అని ఉద్యమం చేస్తే పిడి కేసులు పెట్టి వేధిస్తారా అంటూ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ ప్రశ్నించారు. చెన్నూర్‌లో అక్రమ మద్యం, అక్రమంగా బెల్టు షాపులు అడ్డగోలుగా ఉన్నాయన్నారు. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్కసుమన్ అండదండలోనే అమ్మకాలు చేస్తున్నారన్నారు. మబడమ్రిలో అక్రమ మద్యం అమ్ముతున్నారని సామాజిక కార్యకర్త రుమాండ్ల రాధికతో పాటు పలువురు మహిళలు ఉద్యమం చేశారన్నారు. 11 మంది మహిళలపై అక్రమంగా పిడి కేసులతో పలు సెక్షన్ కింద కేసులు పెట్టారు. మహిళలకు కెసిఆర్ ప్రభుత్వం, ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. వెంటనే వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి అక్రమ మద్యం షాపులను ఎత్తివేయాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు.

## తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్య

**వరంగల్/నెక్కొండ, జూన్ 24, ప్రభాత వార్త:** తండ్రి మందలించాడని కుమారుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్‌రావుపేటలో శనివారం జరిగింది. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాషబోయిన కమలాకర్ అనే వ్యక్తి తన కొడుకు బాషబోయిన ఉదయ్(20) ఆన్‌లైన్ గేములు ఆడి తన ఖాతాలో నుంచి 46వేలు పోగొట్టుకోగా ఇలాంటి ఆటలు వద్దని శుక్రవారం ఉదయం తండ్రి మందలించాడు. దాంతో మనస్తాపం చెంది రాత్రి సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


ఉదయ్ (ఫైల్)

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

## మోడీ సర్కార్ తెచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేస్తాం

### ఐఎన్‌టియుసి జాతీయ నాయకుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మోడి ప్రభుత్వం తీసుకున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేస్తామని ఐఎన్‌టియుసి జాతీయ నాయకులు జనక్ ప్రసాద్ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు కూలీలకు 200 రోజుల కనీస పని కల్పిస్తామని, వారికి రోజువారి వేతనం రూ.400లకు పెంచుతామన్నారు. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్దీకరించనున్నట్లు తెలిపారు. సింగరేణిలో ఔట్‌సోర్సింగ్ కార్మికులను హైపర్ కమిటీ వేతనాలు ఇప్పిస్తామన్నారు. అదేవిధంగా సింగరేణిలో ఉన్న రిటైర్డ్ కార్మికుల పెన్షని రివిజన్ చేస్తామన్నారు. చట్టంలో పొందుపరిచిన విధంగా వలస కార్మికులను చట్ట ప్రకారం అన్ని వసతులు కల్పిస్తామన్నారు. అన్ని మున్సిపాలిటీలలో సఫాయి కార్మికులకు ఆరోగ్యభీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. బీడి కార్మికుల వేతనాలు పెంచుతామని చట్ట ప్రకారం వారికి వసతులు కల్పిస్తామన్నారు. ఆర్‌టిసి, ఎలక్ట్రిసిటీ బోర్డు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## గల్లీలో సిగపట్లు, ఢిల్లీలో కౌగిలింతలు

### నిజం కాదని నిరూపించగలరా?

### బిఆర్‌ఎస్, బిజెపిలది అక్రమ మైత్రి : షర్మిల

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్, బిజెపిలు గల్లీలో సిగపట్లు, ఢిల్లీలో కౌగిలింతలు ఇవి నిజం కాదని నిరూపించగలరా? అంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ట్వీట్ చేశారు. కుళ్ల కాయలను బంగారు సంచిలో దాచినా కంపు బయటపడదా ఏమిటి? బిఆర్‌ఎస్, బిజెపి అక్రమమైత్రి కొనసాగుతుందన్నారు. ఎంతదాచినా దాగదులే అన్నట్లుగా ఉందన్నారు. బిహార్‌లో జరిగిన బిజెపియేతర పక్షాల సమావేశానికి మీకు ఆహ్వానం ఎందుకు అందలేదో చెప్పే దమ్ముందా అన్నారు.
బిహార్ సిఎం నితీష్‌కుమార్ బిజెపిపై కెసిఆర్ తీరు సరిగా లేదని చెప్పారని, మరోవైపు శరద్ పవార్ అయితే ఏకంగా బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటే అన్నారు. ఇంకా మీ నాటకాలు దేనికని ప్రశ్నించారు. తమిళనాడు మాజీ మంత్రిని ఎంత రాక్షసంగా అరెస్టు చేశారో చూశామని, మరి బలమైన సాక్షలున్నాయంటూ కవితను నాలుగుసార్లు ఆఫీసుల చుట్టుతిప్పుకుని ఎందుకు అరెస్టు చేయలేదని, అసలు జాబితాలో ఆమె పేరుతో ఉండకపోవడానికి కారణం ఏమిటన్నారు. ఆమె కడిగిన ముత్యమా? లేక మీది కుదిరిన బంధమా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ మంత్రుల మీద ఈడి దాడులుంటాయి, కానీ అరెస్టులు ఉండవన్నారు. కాళేశ్వరం మీద నేను నిరంతరం పోరాటం చేస్తున్నారన్నారు. బిజెపి మంత్రులు పనికిమాలిన ప్రకటనలు తప్ప చర్యలు ఉండవన్నారు. కెసిఆర్ బిజెపిని పెద్దమనసుతో క్షమించేసి సభా ముఖంగా దాడులు చేయడం బంద్ చేస్తారు, ఆయన కుమారుడు ఆగమేఘాల మీద ఢిల్లీకి పోయి అమిత్ షాను కలుస్తారు. బిజెపి ముఖ్యమంత్రులు నెలల తరబడి ఎదురుచూస్తున్న దొరకని అపాయింట్‌మెంట్ గాలికంటే వేగంగా దొరుకుతుందన్నారు. సమాజ్దార్ కో ఇషారా కాఫీ అన్నట్లుగా ఉందన్నారు. ఆత్మను అమ్ముకుని చేతులు కలుపుతున్న వీరి నీచక్రీయడలను నాలుగుకోట్ల మంది గమనిస్తున్నారన్నారు. వీరి స్నేహాన్ని బొందపెడతారన్నారు.

### ఫింగర్ ప్రింట్ బ్యూరోలో

## తొమ్మిది మంది ఎస్ఐలకు పదోన్నతులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** సిఐడి ఆధ్వర్యంలోని ఫింగర్ ప్రింట్ బ్యూరోలో తొమ్మిది మంది ఎస్ఐలకు ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా శనివారం నాడు డిజిపి కార్యాల యంలో జరిగిన ఓ కార్య క్రమంలో డిజిపి అంజనీ కుమార్ పదోన్న తులు పొందిన అధికారులకు స్వ యంగా బ్యాడ్జిలు తొడిగారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పదోన్నతులు అందుకున్న అధికారులకు శుభాకాంక్షలు చెప్పడంతో పాటు కొత్త బాధ్యతల్లో మరింత కష్టపడి పని చేయాలని కోరారు. పో లీసు శాఖలో ఏ విభాగంలో అయినా పదోన్నతులు బాధ్యతలను పెంచుతాయని, వీటిని సమర్థవంతంగా నిర్వహించాలని, విధి నిర్వహణలో ఎక్కడా రాజీపడరాదని డిజిపి హితవు పలికారు.
పోలీసు శాఖలో ఫింగర్ ప్రింట్ బ్యూరోకు ఎంతో ప్రాధాన్యత వుందని, ఇదే సమయంలో ఈ విభాగంలో పనిచేసేవారు కూడా ఎల్లవేళలా సమ ర్థులుగానే వున్నారని ఆయన అన్నారు. పదోన్నతులు పొందిన వారిలో ఇద్దరు ఇద్దరు 2012 బ్యాచ్‌కు చెందిన వారు కాగా మిగతా వారు 2014 బ్యాచ్‌కు చెందిన వారున్నారు. ఈ కార్యక్రమంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ కూడా పాల్గొన్నారు.


పదోన్నతులు అందుకున్న అధికారులతో డిజిపి అంజనీకుమార్, సిఐడి చీఫ్ మహేష్‌భగవత్

## గురునానక్, శ్రీనిధి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రికి ఎస్ఎఫ్ఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండానే అడ్మిషన్లు తీసుకొని ఏడాదిపాటు తరగతులను బోధించిన గురునానక్, శ్రీనిధి, ఎంఎన్ఆర్ ప్రైవేటు యూనివర్సిటీ యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్‌కు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి అశోక్‌రెడ్డి తదితరులు శనివారం వినతిపత్రం ఇచ్చారు. గురునానక్, శ్రీనిధి కళాశాలల్లో యూనివర్సిటీ అనుమతి రాకముందే అడ్మిషన్లు చేసి, బోర్డులు ప్రచారం చేసి వేలాది మంది విద్యార్థులను చేర్చుకున్నారని మండిపడ్డారు. ప్రవేశాలు చేసుకుంటున్న విషయం తెలిసినప్పటికీ ప్రభుత్వం అడ్మిషన్లను చేపట్టవద్దని వారించలేదన్నారు. ఇపుడు అనుమతి రాకపోవడంతో తల్లిదండ్రులు మోసపోయామని ఆందోళన చేస్తున్న ప్రభుత్వం జోక్యం చేసుకోవడం లేదన్నారు. తక్షణమే గురునానక్, శ్రీనిధి యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థులు వారి చదువులు నష్టపోకుండా వేరే ప్రత్యామ్నాయంగా జేఎన్‌టీయూ హెచ్‌కి అనుబంధంగా ఉన్న వాటిలోనైనా విద్యార్థులను చేర్పించాలని,, విద్యార్థులు కట్టిన ఫీజులు వెనక్కి ఇవ్వాలని మూర్తి, నాగరాజు డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## 30 నుంచి జూలై 10 వరకు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

### రాష్ట్రవ్యాప్తంగా 9 కేంద్రాల్లో నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో చేరడం కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023 పరీక్షలను ఈ నెల 30 నుంచి ప్రారంభించనున్నారు. జులై 10 వరకు పరీక్షలను కొనసాగించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజూ 3 సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు మరొక సెషన్.. సాయంత్రం 4.30 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మూడో సెషన్‌ను నిర్వహించనున్నారు. మొత్తం 45 సబ్జెక్టుల్లో ప్రవేశాల కోసం పీజీ ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ మహిళా, శాతవాహన, పాలమూరు, తెలంగాణ విశ్వవిద్యాలయాల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పరీక్షలను నిర్వహించనున్నారు. మే 12 నుంచి జూన్ 20 దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 9 కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో రంగారెడ్డి జిల్లాకు చెందినవి కలిపి జీహెచ్ఎంసీ పరిధిలో పరీక్షను నిర్వహిస్తారు. హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్, కోదాడ, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్ కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు.

## బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటే

### ఆ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం

### మహారాష్ట్రలో బిఆర్‌ఎస్ ఒక్క సీటు గెలిచినా రాజకీయాలను వదిలేస్తా

### కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే


శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే

**హైదరాబాద్, జూన్ 24 ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని, వీటి మధ్య లోపాయికారి ఒప్పందంతోనే పనిచేస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావుఠాక్రే అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నేతతలో పాటు ఏఐసిసి కార్యదర్శి మన్సున్ అలీ ఖాన్, టిపిసిస వర్కింగ్ ప్రసిడెంట్, యూత్ కాంగ్రెస్ జాతీయ నాయకులు, కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల సమయంలో పనిచేసిన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్‌రావు ఠాక్రే మాట్లాడుతూ బిఆర్‌ఎస్, బిజెపిల మధ్య లోపాయికారి ఒప్పందం నేపథ్యంలో మంత్రి కెటిఆర్ ఢిల్లీ పర్యాటనకు వెళ్లారన్నారు.. ఒకవేళ ఈ రెండు పార్టీ మధ్య ఒప్పందం లేకపోతే లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవితపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. కెసిఆర్ మహారాష్ట్రంలో ఒక్కసీటు గెలిచినా తాను రాజకీయాలను వదిలేస్తానన్నారు. ఇక్కడమో బిజెపితో వైరం ఉందన అంటున్న మంత్రి కెటిఆర్ ఢిల్లీలో మాత్రం కేంద్రమంత్రులతో పాటు అమిత్ షాను కలుస్తున్నారన్నారు. శుక్రవారం సైతం అగ్రనేతలను కలిసారన్నారు. ఈ రెండు పార్టీల మధ్య అంతర్గత వ్యవహారం నడుస్తుందన్నారు. కూటమి ఏర్పాటు కోసం ఈ రెండు పార్టీలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో సమస్యలపైనే తాము బిజెపి నేతలను కలుస్తున్నామని నేతలు చెప్తున్నారని, కానీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. బిజెపి నేతలతో కలిసి ముందుకు వెళ్లేందుకు బిఆర్ఎస్ నేతలు వారిని ఆ పార్టీ నేతలతో కలుస్తున్నారన్నారు. అయితే వచ్చే ఎన్నికలలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకుండా ఎవరూ అడ్డుకోలేదన్నారు. తెలంగాణ ప్రజల్లో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరుగుతుందని, ఈ సారి తప్పకుండా అధికారంలోకి వస్తామన్నారు.
జూలై 11, 12, 13 తేదీలలో యూత్ కాంగ్రెస్ ప్లీనరి తెలంగాణలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని మాణిక్‌రావు ఠాక్రే పేర్కొన్నారు. జూలై 11, 12,13 తేదీలలో యూత్ కాంగ్రెస్ ప్లీనరి జరగబోతుందన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలపై యూత్ కాంగ్రెస్ ప్లీనరీ చర్చిస్తామన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర : శివసేనారెడ్డికర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో పనిచేసిన వారికి తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరి చొప్పున, పార్లమెంటు నియోజకవర్గానికి ఇద్దరు చొప్పున ఇంచార్జ్‌లను నియమించబోతున్నామన్నారు. ఇప్పటికే 60 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇంచార్జ్‌లను ఫైనలైజ్ చేశామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు టికెట్లు ఇస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ చింతన్ శిబిరంలో తీసుకున్న నిర్ణయం మేరకు యుతకు అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ల విషయంలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి ఉంటామన్నారు.

## షర్మిల ఆంధ్రలో ఉంటే ఆమెకు ఉపయోగం

### ఆమె కాంగ్రెస్‌లోకి వస్తుందని నాకు తెలియదు

### కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు బయటకు వెళ్లడం లేదని ఆ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సేవ్ డెమోక్రసీ పేరుతో పాట్నాలో విపక్షాల సమావేశం జరిగింద న్నారు. నితీష్‌కుమార్ విపక్షాలను ఏకం చేయాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. సిమ్లాలో ఖర్గే నేతృత్వంలో మరోసారి సమావేశం జరుగుతుందన్నారు. మోడి ఆగడాలను ఆపాలంటే అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. పబ్లిక్ సెక్టార్ కంపెనీలు అమ్మేస్తుంటే ఓబిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు ఉండవన్నారు. 2024లో మోడి పోవాలని, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాలన్నారు. హెచ్‌సిపి భూములు లీజు తీసేస్తారా? రాజీవ్‌గాంధీ పేరు తొలగించాలని చూస్తున్నారన్నారు. ఎన్నికల కోసం బిసి బంధు, లక్ష రూపాయలు ఇచ్చి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారన్నారు. ముస్లింలు కాంగ్రెస్ వైపు ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ వేవ్ మళ్లీ మొదలైందన్నారు. ఎవరి నోట చూసిన కాంగ్రెస్ పేరు వినిపిస్తుందన్నారు. వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లోకి వస్తుందన్న విషయం తనకు తెలియదన్నారు. ఇంటింటికి గ్రామగ్రామన తిరిగిందన్నారు. షర్మిల ఇక్కడ ఉండటం కంటే ఆంధ్రలో ఉంటే ఆమెకు ఎంతో ఉపయోగం అన్నారు.

## మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పిపిసిపై మాట్లాడే నైతిక అర్హతలేదు

### మాజీ విప్ ఈరపత్రి అనిల్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ పథకం ప్రవేశపెట్టి అందులో అవినీతి తాండవం చేస్తుందని మాజీ విప్ ఈరపత్రి అనిల్ మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. ప్రశాంత్‌రెడ్డి మంత్రి పదవి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ పదవులు రావడానికి కారణం కెసిఆర్‌కి మందు, సోడా పోయడం వల్లే వచ్చిందన్నారు. బాల్కొండ ప్రజలు ప్రశాంత్‌రెడ్డిని కెసిఆర్‌కి పెద్ద జీతగాడు అంటున్నారన్నారు. మిషన్‌భగీరథ వైస్ చైర్మన్‌గా ఉండి వేల కోట్లు దోచాడన్నారు. కాళేశ్వరంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఎన్ని డబ్బులు బెడ్ ఇళ్లు కట్టారో కూడా ప్రశాంత్‌రెడ్డికి తెలియదన్నారు. అమరవీరుల స్తూపంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. అమరవీరుల స్థూపంలో అవినీతి జరగలేదా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు సిద్దమా? మేము వస్తామని నిరూపిస్తామన్నారు. అమరవీరుల ఆత్మగోష విలపిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వీటిపై విచారణ జరిపిస్తామన్నారు. చర్లపల్లి జైలుకు పంపించి అక్కడ డబుల్ బెడ్ ఇళ్లు కట్టిస్తామన్నారు. బాల్కొండ యువతకి గంజాయి అటవాటు చేస్తున్నారడన్నారు.

## కొడుకుని చంపి.. తానూ ఉరేసుకున్న వివాహిత

### అత్తింటి వేధింపులే కారణం : తల్లిదండ్రుల ఆరోపణ

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ఓ మహిళ తనకుమారుడిని చంపి, అనంతరం ఆమె ఉరేసుకుంది. ఈవిషాద ఘటన హైదరాబాద్‌నగరంలో ఫిలింనగం వినాయకనగర్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ..శిరీష (22) అనే మహిళకు నాలుగేండ్ల క్రితం విశ్వనాథ్ అనే వ్యక్తితో వివాహమైంది. ఈదంపతులకు మూడేండ్ల వయసున్న కుమారుడు మనీష్ ఉన్నాడు. అయితే శుక్రవారం రాత్రి శిరీష తన కుమారుడిని ఇంట్లోనే ఉరేసింది. అదే ఇంట్లో శిరీష ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబసభ్యులు అందించిన సమాచారంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. అయితే భర్త, అత్తామామల వేధింపలవల్లే శిరీష ఆత్మహత్య చేసు కుందని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతురాలి తల్లిదండ్రులు, బంధవులు శోకసంద్రంలో మునిగిపోయారు.

## సోమవారం నుంచి పాఠశాలల్లో పఠనోత్సవం

### జూలై 31 వరకు ప్రతిరోజూ గంటపాటు కొనసాగింపు

### డిఇఒలతో జూమ్ మీటింగ్ విద్యా శాఖ కార్యదర్శి సూచనలు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవాన్ని నిర్వహించనున్నారు. పఠనోత్సవాన్ని జులై 31 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. పఠనోత్సవాన్ని పకడ్బందీగా, సక్రమంగా నిర్వహించాలని విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పఠనోత్సవాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్వహించాలని పేర్కొన్నారు. సోమవారం నుంచి జులై 31 వరకు కొనసాగించాల్సిన పఠనోత్సవంపై డీఈవోలతో విద్యా శాఖ కార్యదర్శి, పాఠశాల విద్య డైరక్టర్ శనివారం జూమ్ మీటింగ్‌ను నిర్వహించారు. పాఠశాలల్లో ప్రతి రోజూ గంట సేపు పఠన పిరియడ్‌ను కొనసాగించాలన్నారు. ఒక్క విద్యార్థి ఉన్నప్పటికీ కొనసాగించాలని ఆదేశించారు. సుమారు నెల 5 రోజుల పాటు కొనసాగే క్యాంపెన్ ముగిసే నాటికి విద్యార్థులు ధారళంగా చదవగలిగేలాగా తయారు కావాలన్నారు. పిల్లలతో చదివించడంలో ఉపాధ్యాయులు సహకరించాలని.. ఇందుకోసం లైబ్రరీలను ఉపయోగించుకోవలని సూచించారు. అవసరం అయితే.. అవకాశం ఉంటే సొసైటీలో ఉన్న వారి నుంచి పుస్తకాలను సేకరించడం.. గ్రామాల్లో ఉన్న వారి నుంచి నవలలు, జీవిత చరిత్రలు ఇతరత్రా పుస్తకాలను సేకరించి పఠనోత్సవాన్ని పకడ్బందీగా కొనసాగించాలని సూచించారు. ఈ క్యాంపెయిన్ అనంతరం విద్యార్థులకు చదవడం అలవాటుగా మారేలా తయారు చేయాలన్నారు. విద్యార్థులు చదవడాన్ని ఆనందించేలా చూడాలని, విద్యార్థులు స్వతంత్ర పాఠకులుగా ఎదిగేలా తయారు చేయాలన్నారు. పాఠ్యపుస్తకాలు, ఇతర పుస్తకాలు, వార్త పత్రికలు, కథల పుస్తకాలు వంటివి కూడా ధారళంగా చదవ గలగాలి.

### జులై 6 వరకు బడిబాట కొనసాగింపు

బడిబాట కార్యక్రమాన్ని జులై 6 వరకు కొనసాగించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రొసిడింగ్స్‌ను పాఠశాల విద్య డైరక్టర్ జారీ చేశారు. పాఠశాల సమయాలకు ఆటంకం కలగకుండా బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే రాజయ్యపై సర్పంచ్ నవ్య ఆరోపణలు ..

## సుమోటోగా తీసుకున్న మహిళా కమిషన్!

### ఆధారాలు ఇవ్వాలని పోలీసులకు నోటీసులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యపై జానకీపురం మహిళా సర్పంచ్ నవ్య చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు పెనుసంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై రాజయ్య స్పందించి ఇవన్నీ తప్పుడు ఆరోపణలు అని... తనపై కుట్ర జరుగుతోందని అంటూ వివరణ కూడా ఇచ్చారు. ఆ తరువాత రాజయ్య నవ్యకు క్షమాపణ చెప్పారని... తానుకూడా క్షమించానని చెప్పారు నవ్య. ఈ క్రమంలో మరోసారి నవ్య ఎమ్మెల్యే రాజయ్యపై మరోసారి ఆరోపణలు చేశారు. దీనిపై నవ్య తన భర్త ఎమ్మెల్యే రాజయ్య ట్రాప్‌లోపడి తనను సంతకం పెట్టుమంటు ఒత్తిడి తెస్తున్నాడంటు భర్తపైనే ఆరోపణలు చేశారు. మీరు ఆర్థికంగా దెబ్బతిని ఉన్నారని, గ్రామ అభివృద్ధికోసం రూ.25లక్షలు ఇస్తున్నానని వ్యక్తిగతంతో మరో రూ.25లక్షలు ఇస్తానని దానికోసం తనను సంతకం పెట్టాలని తన భర్తతోనే చెప్పించారని నవ్య ఆరోపించారు. ఇలా రాజయ్య ట్రాప్‌లో పడ్డ తన భర్త పాతికలక్షలకోసం ఆశపడుతున్నాడని, ఆ డబ్బులు తీసుకుని సర్పంచ్‌గా తనను సంతకం పెట్టమని వేధిస్తున్నాడని ఆరోపించారు. ఇప్పుడు రూ.పాతికలక్షలు తీసుకుని సంతకం పెట్టమని ఒత్తిడి చేస్తున్న తన భర్త రేపు మరికొంత డబ్బు తీసుకుని తనను చంపమంటే చంపేస్తాడు కదా అంటూ నవ్య ఆవేదన వ్యక్తంచేశారు.


ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

### చెప్పినట్లు వినాలని బెదిరిస్తున్నారు..: నవ్యసంచలన ఆరోపణలు

తాను ఎమ్మెల్యే రాజయ్య ఇచ్చిన రూ.25లక్షలు తీసుకున్నానని.. అందరూ అడుగుతున్నారని కానీ నేను ఒక్కపైసా కూడా ముట్టుకోలేదని కానీ అందరు ఇలా అడుగుతుంటే భరించలేకపోతున్నానంటు కన్నీరుపెట్టుకున్నారు. తనకు అండగా ఉండాల్సిన తన భర్త కూడా రాజయ్యట్రాప్‌లో పడి తనను వేధిస్తున్నాడని... తనకు ప్రాణహాని ఉందంటు నవ్య వాపోయారు. ఇక ఈ వేధింపులను తన భర్త చేసే ఒత్తిడిని భరించలేనంటు నవ్య ఎమ్మెల్యే రాజయ్యపై, తన భర్తపై, అదేవిధగా ఎమ్మెల్యే చెప్పినట్లుగా వినాలని తనపై ఒత్తిడి తీసుకవస్తున్న మరో మహిళా నేతపైన పోలీసులకు ఫిర్యాదు చేస్తానంటు తెలిపారు. ఈ క్రమంలో సర్పంచ్ నవ్య చేసిన ఆరోపణలను మహిళ కమిషన్ సుమోటోగా తీసుకుంది. నవ్య ఆరోపణలపై నిజానిజాలను విచారించాలని పోలీసులను ఆదేశించింది. దీంతో పోలీసులు నవ్య కేసును సీరియస్‌గా తీసుకున్నట్లు నవ్య కుటుంబానికి నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యే రాజయ్య లైంగికంగా వేధిస్తున్నట్లుగా ఆధారాలు సమర్పించాలని నోటీసులు ఇచ్చారు.



శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న చెరుకుసుధాకర్,కోదండరాం, ఎర్రసత్యనారాయణ, సర్వే సత్యనారాయణ,విహెచ్ తదితరులు

# ప్రజా ఉద్యమాలవల్లే ప్రత్యేక రాష్ట్రం

## కెసిఆర్ ఒక్కరే చేస్తే మరో 50యేళ్లయినా రాకపోయేది

## త్యాగధనులు, ఉద్యమకారుల ఆకాంక్షలు పోయి దోపిడీ వ్యవస్థ ఏర్పాటైంది

## తెలంగాణ తొలి-మలిదశ ఉద్యమకారుల సమావేశంలో వక్తలు

**హైదరాబాద్,జూన్ 24,ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమం విస్తృతమైన ప్రజా ఉద్యమం అని ఆఉద్యమం లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని ,కెసిఆర్ ఒక్కడే ఉద్యమం చేస్తే మరో 50ఏళ్ళ వరకు రాష్ట్రం రాకపోయేదని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ బిసి సంక్షేమసంఘం, ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన ప్రజా త్యాగాల తోనే తెలంగాణ (తెలంగాణ తెచ్చింది మేమే -కెటిఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో) అనే అంశంపై తొలి-మలిదశ ఉద్యమకారులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి టిజెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ,మాజీ మంత్రి విజయరామారావు, కాంగ్రెస్‌నేతలు వి.హను మంతరావు, చెరుకుసుధాకర్, రాములు నాయక్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రజాస్వామిక పద్ధతిలో జరిగిన ఈఉద్యమంలో ప్రజల భాగస్వామ్యం ఉందని ..తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ప్రజల భాగస్వామ్యం పోయిందన్నారు. కెసిఆర్‌ను ప్రశ్నించినా విమర్శించినా కేసులు పెట్టడం జైలుకు పంపడం నిత్యకృత్యమైందన్నారు. రాష్ట్రంలో నిరసన తెలిపే అవకాశం కూడా ఇవ్వడం లేదని ప్రభుత్వ యంత్రాంగాన్ని తమస్వార్థం కోసం వాడుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో త్యాగధనుల, ఉద్యమకారుల ఆకాంక్షలు ఆవిరైపోయి ..దోపిడీ వ్యవస్థ ఏర్పడిం దన్నారు. సర్వేసత్యనారాయణ మాట్లాడుతూ సోనియాగాంధీ తనపుట్టినరోజు బహుమతిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటించారన్నారు. ప్రత్యేక రాష్ట్రం మద్దతు తెలిపిన అప్పటి బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్‌ను కలిస్తే తెలంగాణ రాదని చెప్పిందని ..నరేంద్రమోదీ తెలంగాణను ఒప్పుకోవడం లేదని తెలిపిం దన్నారు. ఏకస్వామ్యం వల్లనే తెలంగాణ రాలేదని ,అన్నివర్గాల ప్రజలపోరాటంతోనే రాష్ట్రం వచ్చిం దన్నారు. తాను ప్రజల ఆకాంక్షను ,త్యాగాలను సోనియాగాంధీ, సుష్మాస్వరాజ్ దృష్టికి ఎలా తీసుకెళ్ళానో ఆయన వివరించారు. మాజీ మంత్రి విజయరామారావు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో ఉద్యమకారులు, అమరవీరులకు సముచిత స్థానం దక్కాలన్నారు. ఎక్కడో ఒక చోట అందరం తప్పటడుగు వేశామని ,పార్టీల సహకారం లేకపోతే రాష్ట్రం వచ్చేది కాదన్నారు. కెసిఆర్ ఒక్కరే చేస్తే 50ఏళ్ళు గడిచినా తెలంగాణ రాకపోయేదన్నారు. అవినీతి,నిరంకుశ పాలనను అంత మొందించి కెసిఆర్‌ను గద్దెదించేవరకు అందరం కలిసికట్టుగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా సర్వే సత్యనారాయణ మోదీపై చేసిన వ్యాఖ్యలకు కొంతమంది ఉద్యమకారులు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొద్దిసేపు గందరగోళం ఏర్పడింది. ఈసమావేశంలో తొలిమలిదశ ఉద్యమకారులు జంగం రావుగౌడ్, సోమయ్య, పాశంయాదగిరి, డి.శంకర్, సూర్యప్రకాశ్,స్వప్న, సౌమ్య, అరుణ, గుజ్జసత్యం, సుధాకర్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమలుపు తిరుగుతున్న టాలీవుడ్ నిర్మాత ఎస్‌కెపి చౌదరి కేసు

సెలబ్రిటీలు, సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు క్రీడాకారులతో చౌదరికి సంబంధాలు

ఇందులో అనేక మందికి డ్రగ్స్‌తో లింకులున్నట్లు పోలీసులకు ఆధారాలు

చౌదరితో సంబంధాలు లేవంటున్న ఆషురెడ్డి, బ్యాట్మింటన్ క్రీడాకారిణి సిక్కిరెడ్డి కుటుంబీకులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన టాలీవుడ్ నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి డ్రగ్స్ వ్యవహారం కొత్త మ లుపు తిరుగుతోంది. ఈ నెల 14వ తేదీన శివార్లలోని కిస్మత్‌పూర్‌లో 82.750 గ్రాముల కొకైన్‌తో ఎస్‌కెపి చౌదరి పట్టుబడడం తెలిసిందే. దీనిని ఇతను గోవా నుంచి కారులో తీసుకువచ్చిన క్రమంలో దొరికిపోయాడు. ఎస్‌కెపి చౌదరి పట్టుబడిన సమయంలో అతని వద్ద రెండు లక్షల రూపాయలకు పైగా నగదుతో పాటు నాలుగు సెల్ ఫోన్లు కూడా దొరికాయి. ఈ సెల్‌ఫోన్లలోని నంబర్లను పోలీసులు ఆరా తీయగా ఇందులో అనేక నంబర్లు సెలబ్రటీలు, సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు క్రీడాకారుల విగా వున్నట్లు తేలింది. వీరంతా తెలుగు రాష్ట్రాలలో పేరున్న వారు కావడం గమనార్హం. ఇందులో కొందరితో ఎస్‌కెపి చౌదరి వందలసార్లు మాట్లాడినట్లు తేలింది. మరి కొందరితో 30 నుంచి 50 సార్లు మాట్లాడినట్లు తేలింది. వీరిలో అనేక మందికి మాదకద్రవ్యాల వినియోగం లేదా స్మగ్లింగ్‌తో సంబంధాలున్నట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. కాగా ఎస్‌కెపి చౌదరిని మూడు రోజుల పాటు పోలీసు కస్టడీలోకి తీసుకుని విచారించిన పోలీసులు ఇతన్ని శుక్రవారం నాడు తిరిగి చర్లపల్లి జైలుకు తరలించా రు. ప్రస్తుతం ఈ జైల్లో వున్న ఎస్‌కెపి చౌదరిని పోలీసులు తాజాగా వెలుగుచూసిన వివరాల నేపథ్యంలో మరోసారి కస్టడీలోకి తీసుకుని విచారించాలని భావిస్తున్నారు. మరోవైపు ఎస్‌కెపి చౌదరి సెల్‌ఫోన్ కాల్ లిస్టులో బిగ్ బాస్ కాంటెస్ట్ ఆషురెడ్డితో పాటు బ్యాట్మింటన్ క్రీడాకారిణి సిక్కి రెడ్డి, సినీ నటులు సుశాంత్ రెడ్డి, రఘు తేజా, సనా మిశ్రా, శ్వేత, నితినేష్, బెజవాడ భరత్, ఠాగూర్ ప్రసాద్, రతన్ రెడ్డి, వంటేరు సవన్ రెడ్డి, చింతా రాకేష్ రోషన్ అతడి భార్య సాయి ప్రసన్న తదతరుల పేర్లు వున్నాయి. దీంతో పాటు ఇతని సెల్‌ఫోన్‌లో పలువురు టాలీవుడ్ నటీమణులతో కౌగిలించు కున్నట్లుగా వున్న ఫోటోలు, ఒకరికి మరొకరు ముద్దులు ఇస్తున్నట్లుగా వున్న ఫోటోలు కూడా వుండడం గమనార్హం. వీరిలో టాలీవుడ్‌కు చెందిన తల్లీ, కూతుళ్లతో చౌదరి బాగా సన్నిహితంగా వున్న ఫోటోలు వైరల్ అయ్యాయి. దీంతో పాటు సే న్నహా హిల్స్ లో బ్యాట్మింటన్ క్రీడాకారిణి సిక్కిరెడ్డి వుండే అపార్ట్‌మెంట్‌లో ఎస్‌కెపి చౌదరి కొన్ని నెలల క్రితం ఓ పార్టీ నిర్వహించినట్లు, ఈ పార్టీకి 12 మంది సెలబ్రటీలు వచ్చారని, వీరందరికి చౌదరి మాదకద్రవ్యాలు అం దించాడని పోలీసులకు ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ విషయమై పోలీసులు ఓవైపు ఆరా తీస్తుండగానే దీని గురించి సిక్కి రెడ్డి తల్లి మాధవి మాట్లాడుతూ ఇదంతా అబద్ధమని కొట్టి పారేశారు. 2013లో తాము అత్తాపూర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లో వుండేవారిమని ఆ సమ యంలో కింది భాగంలో చౌదరి అద్దెకు వుండేవాడని, ఈ క్రమంలో పలుమార్లు తమను కలిశాడని, అంతకు మించి తమతో పెద్దగా పరిచయం లేదని ఆమె తెలిపారు. తన కూతురికి ఎలాంటి చెడ్డ అలవాటు లేదని ఆమె తెలిపారు. 2019లో సిక్కి రెడ్డి వివాహానికి చౌదరి వచ్చాడని ఆమె తెలిపారు. కాగా ఇదే అంశమై సిక్కిరెడ్డి భర్త సుమిత్ మాట్లాడుతూ తమకు చౌదరితో పరిచయం వుందని, ఒక సందర్భంలో తమ ప్లాట్‌ను వారం రోజుల పాటు వాడుకున్న మాట నిజమేనని, అయితే ఇందులో ఏం జరిగిందనేది తమకు తెలియదని తెలిపారు. చౌదరి పార్టీ ఇచ్చివుంటే, అందులో డ్రగ్స్ వాడి వుం టే దానికి తమకు ఏ సంబంధం వుంటుందని ఆయన ప్రశ్నించా రు. కాగా చౌదరి కాల్ లిస్టులో తన పేరు వుందని వస్తున్న వార్తలకు బిగ్ బాస్ కాంటెస్ట్ ఆషురెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇదంతా పూర్తిగా అబద్ధమని ఆమె తెలిపారు. చౌదరి గురించి తనకు ఏమీ తెలియదని ఆమె స్పష్టం చేశారు. కాగా ఈ కేసులో చౌదరి వాట్సాప్ కాల్స్ లో టాలీవుడ్‌కు చెందిన అనేక మంది పేర్లు వుండడం, ఇందులో అనేక మందికి ఇతను మాదకద్రవ్యాలు సరఫరా చేసినట్లు వుండడంతో ఇప్పుడు ఈ అంశం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. పోలీసు కస్టడీలో చౌదరి వెల్లడించి న వివరాల ఆధారంగా పోలీసులు మరింత మందిని విచారించే వీలుంది. ఇందులో డ్రగ్స్ స్మగ్లింగ్‌లో సంబంధం వున్న వారిని అరెస్టు చేసే అవకాశం కూడా వుంది.

దీ నిపై పోలీసులు కసరత్తులు చేయసాగారు. రెండు మూడు రోజుల్లో చౌదరి మొబైల్ డాటాలో వున్న వారం దరికి తాఖీదులు జారీ అయ్యే వీలుంది.

# నెల్లూరులో అట్టహాసంగా లలితా జుయెలరీ 50వ షోరూం ప్రారంభం

## ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఒకే రోజు మూడు షోరూంలు ప్రారంభం, పుట్టిన ఊరులో ప్రజలకు అత్యల్పధరల్లో బంగారం ఇవ్వటమే ధ్యేయం,లలితా జుయెలరీ చైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ వెల్లడి



శనివారం నెల్లూరులో లలితా జువెలరీ50వ షోరూమ్‌ను ప్రారంభిస్తున్న చేస్తున్న మంత్రి కాకాణి, ఎంపి వేమిరెడ్డి

**నెల్లూరు,జూన్24 ప్రభాతవార్త-విద్య:** వజ్రాభరణాలు, బంగారు, వెండి విక్రయాల్లో అగ్రగామిగా దూసుకుపోతున్న లలితా జువెలరీ సంస్థ వారి నూతన 50వ షోరూంను శనివారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా కేంద్రంలోని మినిబైపాస్‌రోడ్డులో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. మంత్రి కాకాణి మాట్లాడుతూ నెల్లూరు నగరానికి చెందిన పేద కుటుంబంలో జన్మించిన కిరణ్ నేడు లలితా జ్యువెలరీ సంస్థ చైర్మన్‌గా ఎదగటం సంతోషంగా ఉందన్నారు. కృషితో నాస్తి దుర్భిక్షం అనే సామెతకు ప్రత్యక్ష నిదర్శనం కిరణ్ జీవితమేనని కొనియాడారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని సూళ్లురుపేట, గూడూరు, నెల్లూరుల్లో ఒకే రోజు మూడు షోరూంలో ప్రారంభించటం గర్వకారణమని, రానున్న రోజుల్లో ఆయన మరో 150 షోరూంలు ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఎంపీలు మేమిరెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహా నగరాలకు దీటుగా బంగారు నగలదుకాణాల్లో పేరుగాంచిన లలితా జ్యువెలరీ షోరూం నగరంలో ప్రారంభం కావటం సంతోషదాయకమన్నారు. భవిష్యత్‌లో లలితా గ్రూప్స్ మరిన్ని విజయాలుసాధించాలని కోరారు. లలితా జ్యువెలరీ చైర్మన్ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ మాట్లాడుతు గత 39 సంవత్సరాలుగా దక్షిణ బారతదేశంలో తమ సంస్థ బంగారు విక్రయాల్లో అగ్రగామిగా పేరుగాంచిందని, ప్రస్తుతం ఉమ్మడి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటలో 48వ షోరూం, గూడూరు లో 49వ షోరూం, నెల్లూరు నగరంలో 50వ షోరూంను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నగరంలోని షోరూంను తమ కుమారైలు భక్తికిరణ్, భవ్య కిరణ్‌లను ప్రారంభించటం మిక్కిలి సంతోషాన్ని కలిగిందిదన్నారు. పుట్టిన ఊరులో నేడు 50వ షోరూంను ప్రారంభించి స్థానికులకు తక్కువ ధరల్లో బంగారాన్ని అందిచటమే తమ ధ్యేయమన్నారు. వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్, కూకట్‌పల్లి, సోమాజీగుడ, దిల్‌షుఖ్‌నగర్, చందానగర్, షోరూంలలో వినియోగదారుల ఆదరణ మరువలేనిదని, తనను నమ్మి ఆదరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. తమను ఆదరించిన వినియోగదారులకు ధన వందనం పేరుతో సరికొత్త నగల పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకంలో వినియోగదారులు వారు చెల్లించే నగదును డబ్బు రూపంలోనూ, లేదా బంగారం లాగానూ ఆదా చేసుకోవచ్చన్నారు. తమ షోరూంలలో ధరలను ఇతర దుకాణాల్లో బేరీజువేసుకుని కొనుగోలు చేసే అవకాశాన్ని కల్పించటం జరిగిందన్నారు. తనకు ధనార్జనమీద వ్యామోహం లేదని, గూడూరు, సూళ్లూరుపేట వంటి చిన్న ప్రాంతాల్లో తమ షోరూంలు ప్రారంభిస్తే వాటిని చూసి మరికొన్ని సంస్థలు ఆప్రాంతాల్లో వారి వ్యాపారాలను ప్రారంభిస్తాయని తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశం లభిస్తుందన్నారు.

అత్యాధునికమైన పద్ధతుల్లో తయారుచేసిన సరికొత్త మోడల్స్‌ను అత్యుత్తమ క్వాలిటీతో అత్యల్పధరలకు విక్రయించటమే తమ విజయరహస్యమని, తాము విక్రయించిన నగలను ఏ క్షణంలోనైనా తామే బైబ్యాక్ చేసే సౌకర్యాన్ని అందిస్తున్నామని ఆయన స్పష్టంచేశారు. పేదరికం, మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చిన తనకు డబ్బు, బంగారం విలువ బాగా తెలుసని, అందువల్లే సామాన్యుని బంగారు కొనుగోలు కలను నిజం చేసేందుకే తమ సంస్థలు నిత్యం తపిస్తుంటాయన్నారు. తమ నూతన షోరూంలను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాద్, వైకాపా నాయులు రూప్‌కుమార్ యాదవ్, పుర ప్రముఖులు, షోరూం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

# ఉపాధ్యాయులు, విద్యార్థులపై ‘ఉపా’ కేసులను ఎత్తివేయాలి

## తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 24 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ బాగుపడాలంటే ఈ రంగానికి నిధులు పెంచాల్సిన అవసరం ఉందని తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ హరగోపాల్ పేర్కొన్నారు. 2014లో విద్యారంగానికి బడ్జెట్‌లో 11శాతం కేటాయించగా ఇప్పుడు కేవలం 6.5శాతానికి తగ్గించిందని, ఈ రంగం బాగుపడాలంటే ఈ రంగానికి నిధులు కనీసం 20శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడితే రాష్ట్రంలో పాఠశాల విద్య, ఉన్నత విద్యలో 70వేల ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు అవసరం అని, సంవత్సరానికి సగటున 6లక్షల చొప్పున జీతాలు లెక్కకడితే రూ.4200కోట్లు అవసరమవుతాయని, సుమారు 60వేల వరకు తరగతి గదులు ఇతర భవనాలు అవసరం అవుతాయని అన్నారు. ఉన్నత విద్యను తీసుకుంటే జూనియర్ కళాశాలలో 5వేల పోసుటలు, డిగ్రీ కళాశాలలో 2650పోస్టులు, వర్సిటీలలో 1868 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ఉన్నతంగా ఉండాలంటే బడ్జెట్‌లో 18శాతం నుంచి 20శాతం వరకు తప్పకుండా కేటాయిస్తే బాగుచేసుకోవచ్చన్నారు. విద్యారంగం బాగుకోసం ఇటువంటి ప్రశ్నలు లేవనెత్తి, పరిష్కారం కోసం సూచనలు చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఉపా కేసులను బనాయించారని, వెంటనే కేసును ఎత్తివేయాలని డిమాండ్‌చేశారు. అదే విధంగా పరిష్కార మార్గాలను అమలు చేయాలన్నారు. ఈ సభలో తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ప్రొఫె సర్ కె.చక్రధరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ కె.లక్ష్మినారాయణ, పిడిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఆజాద్, పివైఎల్ నేత కాశీనాథ్, ఎంఎన్.కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# దాటిన ఎఫ్‌ఆర్‌బిఎం పరిధి

## నిలిచిన కేంద్ర విద్యుత్ రుణ సంస్థల నిధులు

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్రాజెక్టులకు మంజూరైన నిధుల విడుదల నిలిచిపోయింది. ఇప్పటి వరకూ వివిధ కార్పొరేషన్లు తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీగా ఉంది. దీంతో ఈ రుణాలన్నీ రాష్ట్ర సర్కార్ ఖాతాకు జమ కావడంతో అసలు సమస్య ఉత్పన్నమైంది. వాస్తంగా ప్రభుత్వం తీసుకున్న రుణాలతో పాటు, వివిధ ప్రభుత్వం సంస్థలకు గ్యారెంటీగా ఉన్న రుణాలు కలిపిమొత్తంగా ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌బీఎం) పరిధి దాటిపోవడంతో రుణదాతలైన కేంద్ర విద్యుత్ సంస్థలు రుణాల మంజూరుకు సంబంధించిన నిధులను నిలపివేశాయి.తెలంగాణలోని వివిధ కార్పొరేషన్లు, సంస్థలకు వాటి కార్యకలాపాల నిమిత్తం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్లు రుణా లను మంజూరుచేశాయి. ఇప్పుడా రుణాలకు సంబంధించి విడుదల చేయాల్సిన వాయిదా నిధులు నిలిపివేయడంతో తెలంగాణ సర్కార్‌కు మరింత ఆర్థిక ఇబ్బందులు తప్పేటట్లు కనిపించడం లేదు.

# ఐఏఎస్, ఐపీఎస్‌లు అవార్డులు తీసుకోవద్దు

## హెచ్చరించిన కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** ప్రైవేటు సంస్థలు, ఇతర సంస్థలు ఇచ్చే అవార్డులను స్వీకరించవద్దని అచల భారత సర్వీసుల సభ్యులకు (ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్) కేంద్ర సిబ్బంది, శిక్షణ విభాగం, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు శనివారం వీటికి సంబం ధించిన ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల నుండి ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులచే అవార్డుల అంగీకారంపై తాజాగా మార్గదర్శ కాలను జారీ చేసింది. ప్రైవేటు సంస్థల నుండి అవార్డులను స్వీకరించడం సరికాదని తేల్చిచెప్పింది.డిపార్ట్‌మెంట్, ప్రైవేట్‌సంస్థల నుండిఇటువంటి వాటిని ప్రోత్సహిం చాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. ప్రభుత్వానికి వివిధ పద్దతులు అందు బాటులో ఉన్నాయని,ఇండియా సర్వీసెస్‌నుండి సభ్యులమెరిట్, సేవలను గుర్తిస్తుందని తెలిపింది.

# మంత్రి గంగుల, ఎంపి సంజయ్ మధ్య చీకటి ఒప్పందాలు

## కాంగ్రెస్ నాయకుడు రోహిత్ హౌజ్ అరెస్ట్



**కరీంనగర్ ప్రభాతవార్త::** కరీంనగర్ నియోజకవర్గ నాయకుడు, ఎమ్మెస్సార్ మనుమడు మేనేని రోహిత్‌రావు ఇంటివద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చీకటి ఒప్పందాలపై తడిబట్టలతో మహాశక్తి దేవాలయంలో ప్రమాణం చేస్తానని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మహాశక్తి దేవాల యానికి బయలుదేరుతున్నారన్న సమాచారంతో పోలీసులు రోహిత్‌రావు హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో రోహిత్ రావ్ ఇంటి వద్ద హై డ్రామా నెలకొంది. కాంగ్రెస్ శ్రేణులకు పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. ఇంట్లోనే అమ్మవారిపై చీకటి ఒప్పందాలపై ప్రమాణం చేశాడు. ఈ సందర్భంగా రోహిత్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్, బీజేపీ స్టేట్ చీఫ్ సంజయ్ కుమార్‌ల మధ్య చీకటి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. గంగుల సహకారంతో బండి సంజయ్ వందల కోట్ల సంపాదించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విలాసవంతమైన విల్లాలు, లగ్జరీ కార్లు, కొడుక్కు ఖరీదైన బైకులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సాధారణ కుటుంబం నుండి వచ్చిన బండి వేల కోట్లు ఎలా సంపాదించారని మండిపడ్డారు. ఇవన్నీ చూసి బీజేపీ కార్యకర్తలే బండిని ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌ని నమ్మద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు రహస్య ఒప్పందంతోనే పరస్పరం సహకరించుకుంటున్నాయని అన్నారు. నేను చేసిన ఆరోపణలు నిజం కావని బండి సంజయ్ తడిగుడ్డలతో మహాశక్తి దేవాలయంలో ప్రమాణం చేస్తాడా అని ప్రశ్నించారు. ఒకరి మీద ఒకరు కనీస విమర్శలు చేసుకోవడం లేదంటే వారిద్దరి మధ్య ఉన్నసఖ్యత ఏంటో కరీంనగర్ ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యయుతంగా చేసే నిరసనను పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గంఅన్నారు. అధికార పార్టీకి పోలీసులు వంతపాడడం సరికాదన్నారు.అనంతరం రోహిత్‌రావును పోలీసులు అరెస్ట్‌చేసి పీటీసీకి తరలించారు.

# 26న ఎబివిపి పాఠశాల బంద్ పాటించాలి

## రాష్ట్ర నాయకులు శ్యామ్‌కిరణ్ పిలుపు

**ఘట్‌కేసర్, జూన్ 24, ప్రభాతవార్త:** విద్యారంగసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ఈనెల 26న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్‌ను జయప్రదం చేయాలని ఎబివిపీ రాష్ట్ర నాయకులు అంకం శ్యామ్‌కిరణ్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని, మౌలికవసతులు కల్పిస్తామని ప్రకటించి విద్యాసంవత్సరం ప్రారంభమైనా పుస్తకాలు, డ్రెస్సులు సరఫరా చేయకపోవడంలో విఫలమయ్యిందన్నారు. ప్రైవేటు కార్పొరేట్ దోపిడిని నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించినా చర్యలు తీసుకోలేదని, దీనికి నిరసనగా సోమవారం పాఠశాలల బంద్ తనలపెట్టామని యాజమాన్యాలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి బంద్ పాటించి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బిసిలకు 17 డిగ్రీ కాలేజీలు మంజూరు చేసిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు

## తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు కిషోర్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ విద్యార్థుల కోసం కొత్తగా మరో 17డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కె కిశోర్‌గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలను తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యాప్రదాతగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతి ఏడాది అన్ని రకాల గురుకుల పాఠశాలలను దశల వారీగా పెంచుతూ పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు నూతన గురుకులాలను ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో కేవలం 19 బీసీ గురుకులాలు ఉంటే.. ఇప్పుడు 327కి పెరిగాయన్నారు. వాటిల్లో సుమారు 2 లక్షల మంది విద్యార్థులు నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా పొందుతున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి విద్యా విధానం లేదని.. సీఎం కేసీఆర్ ఆలోచన మేరకే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఇంత గొప్ప నిర్ణయాలు తీసుకుంటూ లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విద్యార్థులు అందరూ జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు.

# ఢిల్లీలో తెలంగాణ పొలిటికల్ హీట్

## కేంద్ర మంత్రులతో కెటిఆర్ వరుస సమావేశాలు

## బిజెపి పెద్దలతో కిషన్‌రెడ్డి,రాజగోపాల్,ఈటల భేటీ

## రాహుల్‌తో భేటీకి పొంగులేటి, జూపల్లి ఢిల్లీ బాట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్24:** ఢిల్లీలో తెలంగాణ పాలిటిక్స్ హీట్ కనిపిస్తోంది. ఓవైపు పార్టీ రాష్ట్ర నాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్న ఈటల రాజేందర్,కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ, మరోవైపు అధిష్ఠానం పిలుపు మేరకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కూడా వీరితో కలిసి పెద్దలను కలిశారు. శనివారం రాత్రి బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి,సీనియర్ నేతలు ఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమావేశమయ్యారు. ఢిల్లీలో సమావేశమైన నేతలు దాదాపు మూడున్నర గంటల పాటు తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. భేటీ ముగిసిన తర్వాత ఈటల రాజేందర్‌తో కలిసి రాజగోపాల్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాజా రాజకీయ పరిణామాలు,అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చించామని, రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను నిర్మొహమాటంగా,ముక్కుసూటిగా వివరించామన్నారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితోనే కెసిఆర్ దోపిడీ పాలనకు అడ్డుకట్ట పడుతుందని తెలంగాణ ప్రజలు నమ్మారని, ఆ విషయంలో ఎలా ముందుకెళ్తే బాగుంటుందో వివరించా మన్నారు. వారికి అన్ని విషయాలు తెలుసు, కానీ మా బాధ్యతగా చెప్పాం, కర్ణాటక ఫలితాల తర్వాత అక్కడక్కడ ఏదో మాట్లాడుతున్నారు. ప్రధాని మోడీ, అమిత్‌షా,జేపీ నడ్డా నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంది అని పేర్కొన్నారు. కొన్ని నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యమైనందు వల్లే వేరే విధంగా ఆలోచించే అవకాశం ఉంది, త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని ముందుకెళ్లాలని కోరం, తప్పకుండా తెలంగాణ ప్రజలు బిజెపిని విశ్వసిస్తారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపే ఆస్కారం ఉంది, అందుకు ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పామన్నారు.రెండు రోజులుగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారక రమారావు కేంద్ర మంత్రులను కలిశారు. ఇప్పటికే రాజ్‌నాథ్‌సింగ్, హర్దీప్ సింగ్‌పూరి, పీయూష్ గోయల్‌లతో భేటీ అయ్యారు. శనివారం రాత్రి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షాతో కలిసేం దుకు కెటిఆర్ ఢిల్లీలో యత్నించారు. కానీ చివరి క్షణంలో అమిత్‌షాతో కెటిఆర్ అప్పాయింట్‌మెంట్ రద్దయింది.కాగా, కెటిఆర్ కేంద్రమంత్రులతో వరుస భేటీల క్రమంలో బిఆర్ఎస్,బిజెపి ఒకటేనని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. అయితే కేంద్రమంత్రులు కెటిఆర్‌కు అప్పాయింట్‌మెంట్ ఇవ్వడాన్ని రాజకీయ కోణంలో చూడవద్దని తెలంగాణ బిజెపిఅధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఇది అధికారిక కలయికఅన్నారు.

ఇదిలా ఉండగా తెలంగాణ కాంగ్రెస్ నేతలకు హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. ఆదివారం సాయంత్రం టి.కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వెళ్లనున్నారు. పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలతో పాటు ఖమ్మం,మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్యనేతలకు ఆహ్వానించారు. సోమవారం ఉదయం 11గంటలకు రాహుల్ గాంధీతో భేటీఅయ్యేందుకు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు నేతలకు ముహూర్తం ఫిక్స్అయ్యింది. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు ఇద్దరుకాంగ్రెస్‌లో చేరికపై స్పష్టత వచ్చింది. ఢిల్లీలో కాకుండా ఖమ్మంలో భారీ బహిరంగసభ పెట్టి పొంగులేటి, మరోవైపు నాగర్‌కర్నూల్ వేదికగా జరిగే సభలో జూపల్లి కాంగ్రెస్ కండువాలు కప్పుకోనున్నారు.మరోవైపు తెలంగాణ వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనంచేసే అవకాశాలు ఉన్నట్లుగా జోరుగా ప్రచారం సాగుతోంది. రెండు,మూడు రోజుల్లో ఆమె కూడా ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం.

# విజయవాడలో నడిరోడ్డుపై మహిళ దారుణ హత్య

**విజయవాడ,జూన్24, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారులోని చనుమోలు వెంకట్రావు ప్లైవోవరు వద్ద నడిరోడ్డుపై అత్యంత కిరాతకంగా శనివారం రాత్రి సమయంలో హత్య చేసారు. జక్కంపూడి జెఎన్ఎన్ యూ ఆర్ఎం కాలనీకి చెందిన గోగులు నాగమణి రెండవ కుమార్తెతో అల్లుడికి నడుమ విబేధాలు తలెత్తాయి.ఈ వ్యవహారంలో కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది.ఈ క్రమంలో అత్తమామలపై కక్ష పెంచుకున్న అల్లుడు రాజేష్ పథకం వారితో మాట్లాడాలని ప్లైవోవర్ ప్రాంతానికి రావాలని పిలిచాడు. వారు వచ్చిన వెంటనే ద్విచక్రవాహనంపై ఉన్న మామను నరికేందుకు ఉన్నట్లుండి ఆయనపై దాడికి ప్రయత్నించాడు.దాంతో బండి దిగి పక్కకు పరుగులు తీయగా, మామ అల్లునికి దొర్కకుండా తప్పించుకుని పారిపోయాడు. ఆ తరువాత రాజేష్ భయంతో పరుగులు తీస్తున్న అత్తపై వెంటాడి, వేటాడి కత్తితో విచక్షణా రహితంగా దాడిచేసి పొడిచి చంపాడు.ఆమె మరణించిందని తెలుసుకున్న తరువాత ఆమె శవాన్ని కాలితో తన్నుతూ కొద్ది సేపు భయానక వాతావరణం సృష్టించాడు. అక్కడి నుంచి పరారయ్యాడు.ఘటన స్థలికి చేరుకున్న టూటౌన్ కొత్త పేట పోలీసులు మృత దేహన్ని స్వాధీనం చేసుకున్నారు.శవాన్ని విజయవాడ జీజీహెచ్‌కు శవపంచనామా నిమిత్తం పంపించారు.రద్దీగా జనం రాకపోకలు సాగిస్తున్న కూడలిలో ఈ హత్య జరుగుతున్న ఎవ్వరు ప్రతిఘటించడంగాని పోలీసులకు సమాచారం ఇవ్వడంగాని చేయలేదు.హత్య చేస్తున్న వ్యక్తి చూస్తూ పక్క నుంచి సాదాసీదాగా నడిచివెళ్ళినట్లు సమాచారం.

# దళితబంధు రెండో విడత అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్24:** దళితబంధు కోసం ఎంతో ఆత్రుతంగా ఎదురు చూస్తున్న లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దళితబంధు రెండో విడత ఆర్థిక సాయానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. రెండోవిడతలో 1.30లక్షలకుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని, లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దళితబంధు రెండో విడత ఉత్తర్వులు జారీపై సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ హర్షం వ్యక్తం చేశారు.

# అమిత్‌షా అఖిలపక్ష భేటీలో పాల్గొన్న బోయినపల్లి వినోద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్24:** మణిపూర్ అల్లర్లపై కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఢిల్లీ పార్లమెంట్ లైబ్రరీ బిల్డింగ్‌లో శనివారం అఃలపక్ష సమావేశం జరిగింది. బిఆర్ఎస్ తరఫున సీనియర్ నాయకులు, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ హాజరై పార్టీ తరఫున అభిప్రాయాలను తెలిపారు. అక్కడ క్షేత్ర స్థాయిలో పర్యటించేందుకు అన్ని పార్టీలను అనుమతించాలని కోరారు.

# బసవ తారకరామ క్రియేషన్స్ 'బ్రీత్'

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, నందమూరి తారక రామారావు పెద్ద కుమారుడు నందమూరి జయకృష్ణ, బసవతారక రామ క్రియేషన్స్ పేరుతో నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి, తొలి చిత్రంగా తన తనయుడు చైతన్యకృష్ణను హీరోగా పరిచయంచేస్తూ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్' చిత్రాన్ని నిర్మిస్తునానరు.. ఈచిత్రానికి వంశీ ఆకెళ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ పోస్టర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రం టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. టీజర్ లాంచ్ వేడుకలో నిర్మాత నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ, బ్రీత్ ఎమోషనల్ థ్రిల్లర్ అన్నారు.. అన్నివర్గాల వారిని అలరించేలా ఉంటుందన్నారు.ఈసినిమాకు పనిచేసిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. మా అమ్మానాన్నల పేరుతో బసవతారక రామ క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఈచిత్రాన్నిమా అమ్మానాన్నలకు అంకితం చేస్తున్నానని అన్నారు.. నాన్నగారి



శతజయంతి ఉత్సవాలు సందర్భంగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు. హీరో చైతన్యకృష్ణ మాట్లాడుతూ, వంశీ కృష్ణ ఆకెళ్ల గారు చక్కనికథ, కథనంతో ఈచిత్రాన్ని మలిచారని అన్నారు. ప్రతిపాత్ర , సన్నివేశం అర్థవంతంగా ఉంటుందన్నారు. నా తొలి చిత్రానికి ఆయన దర్శకత్వంలో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాతో నాకు ఆయన బ్రీత్ ఇచ్చారనానరు..హీరోయిన్ వైదిక అద్భుతంగా నటించిందని అన్నారు. ఆమె పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇవాళ నేను మీ ముందుకు వచ్చానంటే దానికి కారణం మా నాన్న గారు, తాతగారు, నానమ్మ అన్నారు. అందరి ఆశీస్సులతోపరిచయం అవుతున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు వంశీ కృష్ణ ఆకెళ్ల మాట్లాడుతూ, మా నిర్మాత జయకృష్ణ, హీరో చైతన్య కృష్ణలకు జీవితాంతం రుణపడిఉంటానన్నారు. ఇంత మంచి థ్రిల్లర్‌ను చేసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కూడిన యూనిక్ థ్రిలర్ అన్నారు.. టీం అంతా హార్డ్‌వర్క్‌చేసిందని, ఈచిత్రం కచ్చితంగా ప్రామిసింగ్ మూవీ అవుతుందని అన్నారు.

# సురేష్‌బాబుచే 'హర్' రిలీజ్ డేట్ పోస్టర్




చిలసౌ మూవీతో రుహాని శర్మ టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఆసినిమాతో క్లాస్ ప్రేక్షకులను కట్టిపడేసింది.. మాస్ ఆడియెన్స్‌ను మెప్పించే చిత్రాలను సైతం చేశారు. ఇపుడు రుహానిశర్మ కొత్త జానర్‌ను ఎంచుకున్నారు. కెరీర్ పరంగా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటున్న ఈ బ్యూటీ ఇపుడు హర్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్ లేడీ ఓరియెంటెడ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తెరకెక్కిన ఈసినిమాకు శ్రీధర్ స్వరామన్ దర్శకత్వం వహించారు. డబుల్ ఆఫ్ మీడియాస్‌సంస్థ ఫస్ట్ ప్రొడక్షన్‌గా ఈసినిమాను రఘు సంకురాత్రి, దీపా సంకురాత్రి నిర్మించారు. ఈచిత్రంలో వికాస్ వశిష్ట, ప్రదీప్ చంద్ర, జీవన్ కుమార్, అభిగ్న, సంజయ్ స్వరూప్, బెనర్జీ, రవివర్మ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఇప్పటికే పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తిచేసుకున్న ఈచిత్రం విడుదలకు సిద్ధమైంది.. హర్ ఫైనల్‌కాపీ చూసిన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఈచిత్రానిన థియేటర్లలో విడుదల చేయబోతోంది.. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మేకర్స్ ఇదివరకే ఇచ్చారు. ఈసినిమాకు టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ అయిన సురేష్ ప్రొడక్షన్స్ సపోర్ట్ లభించటమే తమ విజయానికి తొలిమెట్టు అని దర్శక,నిర్మాతలు తెలిపారు.. తాజాగా ఈసినిమాకు సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను నిర్మాత డి.సురేష్‌బాబు రిలీజ్ చేశారు. అనంతరం యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. సురేష్ ప్రొడక్షన్స్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ద్వారా ఈసినిమా జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..

# పాన్‌ఇండియా స్థాయిలో 'ఓసాథియా'



ప్రేమ కథల్లో కొత్త కోణం తీసుకుని నేటితరం ఆడియెన్స్ కనెక్ట్ అయ్యేలా సరికొత్త ప్రేమకథగా రూపొందిన చిత్రం ఓ సాథియా.. ఆర్యన్ గౌరా, మిస్టీ చక్రవర్తి జంటగా నటించారు. ఈ చిత్రాన్ని తన్వికా-అశ్వికా క్రియేషన్స్ పతాకంపై తెరకెక్కించారు.. ఈ మూవీతో దివ్య భావన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. చందన కట్టా, సుభాష్‌కట్టా నిర్మాతలుగా వ్యవహరి స్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం జూలై 21న పాన్‌ఇండియా స్థాయిలో భారీగా విడుదల కానుందని తెలిపారు. ఈచిత్ర విడుదల తేదీ ప్రకటించిన తర్వాత నిర్మాత సుభాష్ మాట్లాడారు. . చిన్ని సినిమా అయినా పెద్ద బ్యాక్‌అప్‌తో పాన్‌ఇండియా స్థాయిలో సినిమా విడుదల కావటానికి ముఖ్యకారణం యుఎఫ్ఓ మూవీస్ సంస్థ ఎపి, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జి.లక్ష్మణ్ అని అన్నారు. ఈసినిమానుచూసి చాలా బాగుందన్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ అయ్యేందుకు తాము సపోర్ట్‌చేస్తామని ఆయన ముందుకొచ్చినట్టు తెలిపారు. ఇందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.



# నాకు హద్దుల్లేవ్, సరిహద్దుల్లేవ్..

## -'భోళాశంకర్' మెగామాస్ టీజర్ రిలీజ్

మెగాస్టార్ చిరంజీవి తన వింటేజ్, స్టైలిష్ మాస్ అవతార్‌లో కన్పించటం ఎపుడూ కనులపండువగా ఉంటుంది దర్శకుడు మెహర్‌రమేష్, మెగా మాస్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ భోళాశంకర్ లోమెగాస్టార్ చిరంజీవిని పవర్‌ప్యాక్డ్ రోల్‌లో ప్రజెంట్ చేస్తున్నారు.. ఈసినిమా టీజర్‌ను శనివారం లాంచ్ చేశారు.. 33 మందిని దారుణంగా చంపిన వ్యక్తి కోసం కోల్‌కతా పోలీసులు వెతుకుతున్నారని చెప్పే వాయిస్ ఓవర్‌తో టీజర్‌ప్రారంభమవుతుంది.. చిరంజీవి




ఇంట్రడక్షన్ సీక్వెన్స్‌లో తన స్వాగ్, స్టయిల్‌తో అదరగొట్టారు. డెన్‌లో గూండాలను చితకొట్టి, షికార్ కొచ్చిన షేర్‌ని బే..అని చెప్పిన డైలాగ్‌పవర్‌ఫుల్‌గా పేలింది.. 'ఈ స్టేట్ డివైడ్ అయినా అందరూ నావాళ్లే..అన్ని ఏరియాలు అప్నా హై... నాకు హద్దుల్లేవ్, సరిహద్దుల్లేవ్.. 11 ఆగస్టు దేఖ్‌లేంగే.. అంటూ మెగాస్టార్ చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను అలరించింది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో దర్శకుడు మెహర్‌రమేష్ మాట్లాడారు.. మెగాస్టార్ గారిలో మనకు నచ్చే అంశాలన్నీ ఈసినిమాలో ఉంటాయన్నారు.. అభిమానులను, ప్రేక్షకులను అందరినీ ఈ సినిమా అలరిస్తుందని అన్నారు. అన్నయ్య సంక్రాతికి వాల్తేరు వీరయ్యగా వచ్చారని, ఆగస్టు 11న మనం మళ్లీ మెగా ఫెస్టివల్ చేసుకుంటామనానరు. ఈసినిమా విడుదలలే మనకు పండుగ అన్నారు. నిర్మాత అనిల్ సుంకరగారితో పాటు అందరం మెగాస్టార్ గారికి ఒక బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని ప్రేమతో కష్టపడ్డామన్నారు.. ప్రేక్షకులను అభిమానులను అలరించాలని చిరంజీవిగారు అహర్నిశలు కష్టపడుతున్నారని, ఆయన వేగాన్ని అందుకోవటం మనకి కష్టం అన్నారు. ఆగస్టు11న థియేటర్లలో కలుద్దాం అని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ, టీజర్ అదిరిపోయిందన్నారు. సినిమా దీనికి మించి ఉంటుందన్నారు. చిరంజీవిగారి కెరీర్‌లో ఈచిత్రం నెంబర్1 అవుతుందని బలంగా నమ్ముతున్నానని అన్నారు.మార్తాండ కె.వెంకటేష్, డిఓపీ డడ్లీ మాట్లాడారు. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మెగా మాసివ్ యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది.. అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. భోళాశంకర్ చిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా థియేట్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.



# 'వావ్'అంటూ పోస్టులు

అందాల భామ రకుల్‌ప్రీత్ సింగ్.. తెలుగులో 'కెరటం' మూవీతో అడుగు పెట్టినప్పటికీ, 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' ఇండస్ట్రీలో టర్న్ తీసుకుంది.. ఈసినిమా విజయం కావటంతో వరుస ఆఫర్లు ఆమె ఇంటి తలుపులు తట్టాయి.. దీంతో ఈ భామస్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఏకంగా నాలుగైదేళ్లపాటు తిరుగులేని స్టార్‌భామగా చాలా బిజీ కెరీర్‌ను కొనసాగించింది..అంతేకాదు బాలీవుడ్‌లోసైతం ఎంట్రీ ఇచ్చింది.. అక్కడ కూడ వరుస చాన్సులు దక్కాయి.. హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నప్పటికీ సోషల్ మీడియాలో అభిమానులతో నిత్యం టచ్‌లోనే ఉంటుంది.. అందాల ఆరబోత ఫొటోలు, వీడియోలను రెగ్యులర్‌గాషేర్ చేస్తుందనే సంగతి తెలిసిందే..తాజాగా మరోసారి కొన్ని ఫొటోలను షేర్ చేసి ఆకట్టుకుంటోంది.. ఈ ఫొటోలను వీక్షించిన నెటిజన్లు పలు కామెంట్లు చేస్తున్నారు. ఈ సూపర్ హిట్ పిక్స్ సూపర్‌అంటూ తమ అభిమాన హీరోయిన్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఫుల్‌డ్రెస్‌లో కన్పించినప్పటికీ 'వావ్' అంటూ తెగ లైక్స్ పెడుతున్నారు.

# ఘనంగా 'తొలిప్రేమ' రీరిలీజ్ ట్రైలర్ వేడుక

## ఈ ఒక్క సినిమా నా జీవితాన్ని మార్చేసింది:దర్శకుడు కరుణాకరన్

తెలుగు సినీ పరిశ్రమలో క్లాసిక్ హీరోగా నిలిచిన ప్రేమకథా చిత్రాల్లో 'తొలిప్రేమ' ఒకటి. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , కీర్తిరెడ్డి జంటగా నటించారు. ఈచిత్రానికి ఎ.కరుణాకరన్ దర్శకుడు.. ఎస్ఎస్‌సి ఆర్ట్స్ పతాకంపై జివిజి రాజు నిర్మించారు. 1998 జూలైలో విడుదలై ఘన విజయం సాధించింది.. ఓ మధ్యతరగతి యువకుడి తొలిప్రేమ కథగా తెరకెక్కిన ఈచిత్రం యువతను కట్టిపడేసింది.. ప్రేమ సన్నివేశాలు హాస్య సన్నివేశాలు, దేవా సంగీతం మళ్లీ మళ్లీ చూసేలా చేశాయి.. ఇపుడు ఈసినిమాను మళ్లీ వెండితెరపై చూసే అద్భుతమైన అవకాశం కలి ్పంచారు.. తొలిప్రేమ విడుదలై ఈ ఏడాదితో 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా 4కెలోవిడుదల చేస్తున్నారు. శ్రీ మాతా క్రియేషన్స్ విడు దల చేస్తున్న ఈచిత్రం జూన్ 30న 300కిపైగా థియేటర్లలో భారీగా




విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా ఈ మూవీ రీరిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ వేడుక శనివారం ఉదయం రామానాయుడుస్టూడియోస్‌లోజరిగింది.. యూనిట్‌తోపాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. ప్రముఖ నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, తొలిప్రేమ అనేది ఒక గొప్ప జ్ఞాపకం అన్నారు. ఇందులో భాగమైన పవన్‌కల్యాణ్‌గారికి , కరుణాకరన్ గారికి, జివిజి రాజుగారికి అందరికీ మర్చిపోలేని జ్ఞాపకం అన్నారు. ఈచిత్రం నా సినీ ప్రయాణంలో తొలిప్రేమకి అంటూ ఓ ప్రత్యేక పేజీ ఉంటుందన్నారు. డిస్ట్రిబ్యూటర్‌గా అపుడప్పుడే నా ప్రయాణం మొదలైందని గుర్తుచేసుకున్నారు. ఈ రోజు ఇంతలా ఉన్నానంటే నాకు అడుగులు నేర్పించిన సినిమా తొలిప్రేమ అన్నారు. అలాంటి తొలిప్రేమలో నేను భాగమైనందుకు ఎప్పటికీ గర్వపడతానని అన్నారు. దర్శకుడు కరుణాకరన్ మాట్లాడూత, నా కథ అనేది కళ్యాణ్‌గారి చేతిలో పడింది.. అందువల్లే ఇంత పెద్దహిట్ అయ్యింద న్నారు. నిర్మాత జీవిజి రాజుగారికి కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా చేయటం నా అదృష్టమని, ఈసినిమా గురించి మాట్లాడుతుంటే భావోద్వేగానికి లోనవుతున్నానని అన్నారు. ఈ ఒక్క చిత్రం నా జీవితాన్ని మార్చేసిందన్నారు. అన్నయ్య పవన్‌కల్యాణ్ వల్లే ఇంత పెద్దహిట్ ఇవ్వటం జరిగిందన్నారు. అన్నయ్యకు ఎప్పటికీ కృతజ్ఞుడినై ఉంటానన్నారు. చిత్ర నిర్మాత జివిజి రాజు మాట్లాడుతూ, తొలి ప్రేమ విడుదలై 25 ఏళ్లు అవుతోందనానరు.. చాలా మంది ఈచిత్రంలో భాగమై ఎంతో పేరుతెచ్చు కున్నారన్నారు. తొలిప్రేమ ఎన్నో జ్ఞాపకాలు ఇచ్చిందన్నారు. ఈసినిమాను రీరిలీజ్ చేస్తున్న రఘు రాంరెడ్డి, రవికాంత్‌రెడ్డిగార్లకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, నటి వాసుకి, ప్రముఖ నిర్మాత వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు

**జనసేన రైతుభరోసా యాత్రకు విరాళం:** శ్రీమాతా క్రియేషన్స్ నిర్మాతలు రఘురాంరెడ్డి, రవికాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఈసినిమాను రీరిఈలజ్ చేయటానికి కారణం, అభిమానిగా ఈసినిమాను విడుదల చేయాలని భావించామని, ఈసినిమాను రీరిలీజ్ చేసే అవకాశాన్ని కల్పించిన రాజుగారికి ధన్యవాదాలు అన్నారు. జూన్30న భారీగా రీరిలీజ్ చేస్తున్నామని, ఈసినిమా ద్వారా వచ్చేఆదాయంలో కొంత మొత్తాన్ని పవన్‌కల్యాణ్‌గారి జనసేన రైతుభరోసా యాత్రకు విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు

# 'నిదురించు జహాపన' మోషన్ పోస్టర్

పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు ఆనంద్‌వర్ధన్ హీరోగా పరిచయం అవుతున్నారు.. ఆనంద్ వర్ధన్ హీరోగా ప్రసన్నకుమార్ దేవరపల్లి దర్శకత్వంలో ఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీజ మూవీ మేకర్స్ బ్యానర్లపై సామ్‌జి., వంశీ కృష్ణ వర్మ ఓయూనిక్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'నిదురించు జహాపన' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను లాక్ చేశారు. ఈ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. సముద్రీతరంలో హీరో మంచంపై నిద్రపోతుం డగా, చాలా ప్రశాంతంగా ఉన్న ఇతని జీవితంలోకి ఒకరోజు నిద్రముంచుకొచ్చింది నాయన.. అనే వాయిస్ విన్పిస్తూ వచ్చింది నిదరే అయినా అది ప్రమాదకరం అనే అర్థం డేంజర్



బోర్డ్ చూపించటం క్యూరియాసిటీని పెంచింది. ఈసందర్భంగా మీడియాతో ఆనంద్ వర్ధన్ మాట్లాడారు. చైల్డ్ ఆర్టిస్టుగా పలు చిత్రాలు చేశానని ఇపుడు ఈచిత్రంలో హీరోగా చేస్తున్నానని అన్నారు. ఈసినిమా కోసం చాలా హార్డ్‌వర్క్‌చేశామన్నారు. ఇది గ్రేట్ జర్నీ అన్నారు. అనూప్ రూబెన్స్‌గారు మంచిసంగీతం అందించారని తెలిపారు. జీవితాంతం సినిమాల్లో ఉంటానని, సినిమా నా ప్రాణం అన్నారు. అందరినీఅలరించటానికి కృషిచేస్తానన్నారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో మా హీరో 6నెలలుగా కంటిన్యూగా నిద్రపోతూ ఉంటాడని అన్నారు. అందుకే ఈ టైటిల్ పెట్టామని తెలిపారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని అన్నారు.అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, దర్శకుడు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారనానరు. కథ చాలా నచ్చిందనానరు. పాటలన్నీ బాగా వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో రోష్మి సాహోత, నవమి గయాక్ తదితరులు మాట్లాడారు.

# ఆసక్తికర సన్నివేశాలతో 'పరమపద సోపానం' టీజర్

మాఫియా అక్రమాల నేపథ్యంలో ఎస్ఎస్ మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతున్న చిత్రం పరమపద సోపానం.. గుడిమిట్ల సువర్ణలత సమర్పణలో తెరకెక్కుతున్న ఈచిత్రంలో అర్జున్ అంబటి హీరోగా నటిస్తున్నారు. జెన్నిఫర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కొన్ని నెలలుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించి టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. ఆయువు కోసం అరువులు చాస్తూ నోరు తెరిచిన కాల సర్పం కంట పడకుండా ఎగిరిపోవాలి.. అనే డైలాగ్‌తో ప్రారంభమైన టీజర్‌లో ఆసక్తికర ఎలిమెంట్స్ చూపించారు. సినిమా సోల్ తెలిసేలా యాక్షన్ సన్ని వేశాలతోకట్ చేసి కథపై క్యూరియాసిటీని పెంచారు. టీజర్‌లో విన్పించిన ఒకటిరెండు డైలాగులు , బ్యాగ్రౌండ్ సోకర్ హైలెట్‌గా నిలిచాయి.. పోలీసు ఇన్వెస్టిగేషన్,మాఫియా ప్రధానంగా ఈ మూవీ రూపొందుతోందని తెలిపారు. అజయ్ రత్నం, పిల్లా ప్రసాద్, అనంత్, చింటూ, బాషా, సంతోష్, నమిత తదితరులు నటించారు.. అతిత్వరలో రిలీజ్ డేట్, ఇతర వివరాలను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.



# మట్టి నుంచి పుట్టిన 'భీమదేవరపల్లి బ్రాంచి'

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ చెప్పాల రచన, దర్శకత్వంలోడాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్ ,రాజా నరేందర్ చెట్లపెల్లి నిర్మించినచిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఈచిత్రంలో బలగం ఫేమ్ సుధాకర్‌రెడ్డి, అంజి వల్గమాన్, సాయి ప్రసన్న, అభి, రూప ప్రధానపాత్రల్లో నటించారు. గ్రామీణ నేపథ్యంలో అత్యంత సహజమైన పాత్రలతో నవ్విస్తూనే భావోద్వేగానికి గురిచేసేలా రూపొందిన ఈచిత్రం ఈనెల 23న విడుదలైంది.. తొలి ఆట నుంచే ఆర్గానిక్ హిట్ టాక్‌ను అందుకుంది. ఈసందర్భంగా శనివారం ప్రసాద్ ల్యాబ్స్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. తెలంగాణ బిసి కార్పొరేషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రముఖ దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వకుళాభరణం మాట్లాడుతూ, ఇటీవలే బలగం అనే



సినిమా తెలంగాణ పల్లె జీవితాలను చాలా సహజంగా చూపి సక్సెస్ అందుకుం దన్నారు. అదేకోవలో ఇపుడు ఈ భీమదేవరపల్లి బ్రాంచి కూడ విజయవంతం కావటం సంతోషంగా ఉందన్నారు. ఇందులో పల్లె ప్రజల జీవితాలను, వారి జీవన చిత్రాన్నిచాలా సహజంగా చూపించిన దర్శకుడు రమేష్ చెప్పాలకు అభినందనలు అన్నారు.. ప్రజల ఆశలను అడ్డుపెట్టుకుని రాజకీయ పార్టీలు కొన్ని సంస్థలు చేస్తున్న దురాగతాలను ఇందులో ధైర్యంగాచూపించారన్నారు. ఇంత మంచి సినిమాను నిర్మించిన నిర్మాత కీర్తిలత గౌడ్ మా గ్రామానికి చెందిన అమ్మాయి కావటం నాకు మరింత సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ యాస, భాష, సంస్కృతి, ఔన్నత్యం, ఔచిత్యం, సంప్రదాయాలకు పెద్దపీట వేసిన ఇలాంటి సినిమాలను ప్రజలకు తప్పకుండా ప్రోత్సహించాలన్నారు.. ఈచిత్రం ఇప్పటికే మంచి విజయం సాధించిందని, ఇది మరింత సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా నని అన్నారు. కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతలురాజా నరేందర్ చెట్లపెల్లి, డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, దర్శకుడు రమేష్ చెప్పాల, అంజి వల్గమాన్ , సుధాకర్‌రెడ్డి, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, హీరో అభిరామ్‌తోపాటు యూనిట్ సభ్యులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో తినాల్సిన పండ్లు..

వర్షాకాలంలో వచ్చే వ్యాధుల్ని ఎదుర్కొనేందుకు వ్యాధి నిరోధక శక్తిని పెంచే కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి. చాలా మంది వర్షాకాలం వచ్చిందంటే చాలా గరం గరం సమోస, మిర్చి బజ్జీలు లాగించాలి అనిపిస్తుంది. అయితే వర్షాకాల సీజన్‌లో రోగనిరోధక శక్తి పెంచుకునేందుకు కొన్ని ప్రత్యేక పండ్లు తినాలి వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దూరంగా ఉంచేందుకు మనకు అందుబాటులో ఉండే ఈ పండ్లు దోహదపడుతాయి

**నేరేడు :** వర్షాకాలంలో ఎక్కువగా దొరికేవి నేరేడు పండ్లు. నేరేడును పండ్లలో రాజు అని కూడా అంటారు. ఇందులో కేలోరీలు తక్కువగా ఉంటాయి. ఇనుము, ఫోలేట్, పొటాషియం విటమిన్లు అధికంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు నేరేడును తీసుకోవాలి. అజీర్తి సమస్యను ఇవి తగ్గిస్తాయి.

**దానిమ్మ :** రోగనిరోధక శక్తి పెంచడంలో దానిమ్మ కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ రోజూ ఓ పండు తింటే ఆరోగ్యంగా ఉంటారు.

**యాపిల్:** వర్షాకాలంలో జీవక్రియల రేటు కాస్త నిదానంగా ఉంటుంది. దీంతో శరీరం కూడా చురుగ్గా ఉండదు. కావున యాపిల్ ముక్కలు తింటే ఆరోగ్యంగా, చురుగ్గా కూడా ఉంటాం.

**అరటి :** అరటిలో విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. జీర్ణ వ్యవస్థను శుభ్రం చేసే శక్తి అరటికి ఉంది. అజీర్తి సమస్య ఉండదు. పిల్లలకు రోజూ ఓ పండు తినిపించాలి. దీంతో శరీరానికి శక్తి అందడమే కాదు. పొట్ట నిండిన భావన కూడా కలుగుతుంది.

**బొప్పాయి:** విటమిన్ 'సి' అధికంగా లభించే బొప్పాయి కూడా రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. వానాకాలంలో వచ్చే అనారోగ్య సమస్యలను దూరం చేస్తుంది. ఇందులో పీచు ఎక్కువ. అయితే బొప్పాయిని మితంగా తీసుకుంటేనే మంచిది. ❑

# సెకండ్ ఇన్సింగ్‌లో పెద్ద వ్యాపారం..

**అరవయ్యేళ్లు వచ్చాయంటే ఇంకేముందిలే జీవితం అయిపోయింది అనుకుంటారు చాలా మంది. కానీ 67 ఏళ్ల వయసులో ఉత్సాహానికి చిరునామాగా ఉన్నారామె. మూడు దశాబ్దాలకు పైగా టీచర్‌గా చేసి రిటైరైన అనిసా బిలాల్‌కృష్ణా రామా అంటూ కాలక్షేపం చేద్దామనుకోలేదు. సెకండ్ ఇన్సింగ్‌లో పెద్ద వ్యాపారమే ఆరంభించి, విజయవంతంగా దూసుకుపోతున్నారు. ఆ స్ఫూర్తి ప్రయాణం ఆవిడ మాటల్లోనే..**



ప్రభుత్వ పాఠశాలలో 32 ఏళ్లు టీచరుగా చేసి రిటైరయ్యా. ఖాళీగా ఉండటం నచ్చక ఏదైనా చేయాలి. అది నాకు, ఇతరులకూ కూడా మేలు చేసేదై ఉండాలి అనుకున్నప్పుడు.. కశ్మీరీ ఆహార ఉత్పత్తుల ఆలోచన వచ్చిందావిడకు. రిటైర్మెంట్ సొమ్మును, దాచుకున్న ధనాన్ని పెట్టుబడిగా పెట్టి బాదం, వాల్‌నట్స్, తేనె, కుంకుమ పువ్వు, జీడిపప్పులతో 2021లో వ్యాపారం ఆరంభించారు. వాటి నాణ్యత కనిపెట్టే కనీస జ్ఞానం కూడా అప్పట్లో లేదు. నా తపన, అంకితభావాలే అన్నీ నేర్పించాయి. 'వైల్డ్ వ్యాలీ ఫుడ్స్' పేరుతో ఇన్‌స్టాగ్రామ్ పేజి ప్రారంభించాను. రెండేళ్లు కష్టపడితే 7.5 వేల మంది ఫాలోయర్లు వచ్చారు. ఆ కొండా కోనల్లో రైతులను కలుస్తూ రసాయనాల వాడకంపై అవగాహన కల్పించేదాన్ని. కుంకుమ పూలు, పుల్వామా, జీలకర్ర కోసం కార్గిల్, నేరేడుపండ్లకు లాద్దాఖ్, పుట్టగొడుగుల కోసంకశ్మీర్ ఇలా అత్యుత్తమమైనవి ఎక్కడ దొరికితే అక్కడికి వెళ్లేదాన్ని ఎక్కువ ఆర్డర్లు ఇన్‌స్టాగ్రామ్ నుంచి తర్వాత వాట్సప్, ఫేస్‌బుక్‌ల నుంచి వస్తున్నాయి. కశ్మీరు వాతావరణం గురించి చెప్పేదేముంది? ఈ లోయల్లో తేనె, కుంకుమ పువ్వు, అడవి పుట్టగొడులు, ఎండు కూరగాయలు, తాజాపండ్లు, సోయాబీన్స్, అలసందలు లాంటివన్నీ సేంద్రియ ఎరువులతో పండిస్తారు. వీటికి ఎరువులు వాడకపోవడమే కాదు. సూర్యరశ్మిలోనే ఎండబెడతాం. అందుకే ఆ రుచీ, పరిమళం వేరేవాటికి రాదు. ఇక్కడి 'గుచ్చి' మాష్రూమ్స్ మహా అరుదైనవి. అవి కుళ్లిపోతున్న కలపపై పెరుగుతాయి. వాటిల్లో ఐరన్, కాపర్, డి-విటమిన్ ఉంటాయి. వీటి ధర వందగ్రాములేరూ. 2.5వేలు ఉంటుంది. ఇవి ఒక్కో రైతు వద్ద కిలో, కిలోన్నర కంటే దొరకవు. ఇక్కడి పర్వతవెల్లుల్లి సాధారణ వాటి కంటే ఏడింతలు మెరుగైంది. కొండవాలులోని కొన్ని పంటలకు పరికరాలు ఉపకరించవు. చేతులే సాధనాలు. ఇంత క్లిష్టం కనుక ఖరీదూ ఎక్కువే. కశ్మీరీ ఎర్రబియ్యం పాకిస్థాన్ సరిహద్దులోని భారతదేశపు చివరి ఊరుగా పిలుచుకునే తంగ్దర్‌లో పండుతాయి. రుచీ, ఆరోగ్యం కూడా. తేనెలో నానబెట్టిన డ్రైఫ్రూట్స్, ఎండిన గులాబిరేకులు, ఎండు సీమదానిమ్మ, బీన్స్ రకాలు, ఎండు ద్రాక్ష,మష్రూమ్ ఖర్జూర, బెర్రీపళ్లు, బాదం నూనె, నేరేడు నూనె, మిర్చి రకాలు, ఎండబెట్టిన కూరగాయలు కూడా సరఫరా చేస్తున్నా. ముందు అనుకున్నదానికంటే వ్యాపారం బ్రహ్మాండంగా సాగుతోంది. రైతుల సహకారం వల్లే ఇదంతా సాధ్యమైంది.



ప్రతి దశలోనూ పరిశుభ్రత పాటిస్తాం. స్టీలు, గాజు జార్లలో భద్రపరుస్తాం. కానుకగా ఇచ్చేవారి కోసం అందమైన గిఫ్ట్ బాక్సులు, బాస్కెట్లను కశ్మీరీ కళాకారులు వద్ద కొంటాను. సంచుల్లాంటివన్నీ పర్యావరణ హితమైనవే ఉపయోగిస్తా. కాశ్మీర్‌లో దొరికే మరెన్నో కూరగాయలను, ఇక్కడి మసాలాల ఘుమఘుమలనూ ప్రపంచానికి పరిచయం చేయాలనుకుంటున్నా. కాలం వృథా చేయడం కంటే నలుగురికి మేలుచేసే పనిలో ఆనందం ఉంటుంది కదా. నా వల్ల స్థానికులకు ఉపాధి దొరకడం, కొనుగోలుదారులు సంతృప్తి వ్యక్తం చేయడం సంతోషాన్ని కలిగిస్తుంది' అంటున్న అనిసా బిలాల్. ఆశయాలను నెరవేర్చుకోవడానికి వయసు ఎన్నడూ అడ్డంకి కాదని చాటిచెప్పారు. ❑

### చెలి చిట్కా

బాదంపొడిలో కొద్దిగా ఆముదం కలిపి ముఖానికి రాసుకొని మర్దన చేస్తే మర్నాటికి చర్మం తాజాగా మారుతుంది. పిగ్మెంటేషన్ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. ❑

# ఉంగరాల జుట్టు సంరక్షణ కోసం ..

**కొంత మంది అమ్మాయిల ముఖానికి అందాన్నిచ్చేవి ఉంగరాల జుట్టే అంటారు. అయితే శిరోజాలు రాలే సమస్య మొదలవడంతో తన జుట్టునెలా సంరక్షించు కోవాలో తెలియడంలేదామెకు. ఈ తరహా జుట్టును కాపాడుకోవడంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు సౌందర్య నిపుణులు.**



ఉంగరాల జుట్టును పరిరక్షించుకోవడం కాస్త కష్టమే. ఒత్తుగా ఉండటంతో ఈ జుట్టు ఎక్కువగా చిక్కుపడుతూ ఉంటుంది. పొడిగా మారిందంటే ఈ సమస్య పెరుగుతుంది. తలస్నానం చేసేటప్పుడు షాంపూ తక్కువగా వాడాలి. లేదంటే ఇందులోని సల్ఫేట్స్ శిరోజాలను పొడి బారేలా చేస్తాయి. సహజంగానే నొక్కుల జుట్టు ఉన్నవారికి పొడిగానే అనిపిస్తుంది. ఎక్కువ షాంపూ ఈ సమస్యను ఇంకా పెంచుతుంది. మాడుకు షాంపూ ఎక్కువగా తగలకుండా శిరోజాలకు మాత్రమే వేయాలి. దువ్వెన లేదా బ్రష్‌తో కాకుండా చేతివేళ్లతోనే మృదువుగా రుద్దాలి. వేడినీటి స్నానం చేసినా, చివరిగా ఓ మగ్గు చన్నీటితో జుట్టును తడపాలి. ఇది జుట్టును బిగిసేలా కాకుండా మృదువుగా మారుస్తుంది. చివరిగా సీరం ఉపయోగిస్తే ఉంగారాల జుట్టు మరింత మృదువుగా కనిపిస్తుంది. మృదువైన వస్త్రంతో తలను తుడిచి సహజంగా ఆరేలా చూడాలి.

**నూనెతో..** మాడుకు గోరువెచ్చని కొబ్బరినూనె లేదా నువ్వుల నూనె మర్దనాతో ఈ విటమిన్, ఫాటీ యాసిడ్స్ రక్తప్రసరణను మెరుగుపరిచి కుదుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. అయితే ఈ తరహా జుట్టు ఉన్నవారు మాడుకు మాత్రమే నూనె అంటేలా జాగ్రత్తపడాలి. లేదంటే నూనె జిడ్డు పోవడం కోసం ఎక్కువగా షాంపూ వాడాలి. దాంతో మళ్లీ పొడిబారే సమస్య ఎదురవుతుంది. ఆరకుండా.. తల స్నానం తర్వాత తడి జుట్టును దువ్వెనతో దువ్వొకూడదు. చేతి వేళ్లతో చిక్కును వీలైనంత విడదీయాలి. లేదంటే జుట్టు దెబ్బతినే ప్రమాదం ఉంది. పూర్తిగా ఆరనివ్వకుండా, అలాగే తడి ఎక్కువగా లేకుండా పెద్ద దువ్వెనతో దువ్వితే చిక్కు పోతుంది. రకరకాల హెయిర్‌స్టైల్స్ కోసం బిగుతుగా బ్యాండ్స్‌ను ఉపయోగించినా శిరోజాలు రాలే సమస్య ఎదురవుతుంది. ప్రతి సారీ డ్రయర్ వాడితే శిరోజాలు పొడిబారి, చివర్లు చిట్లిపోతాయి. మృదుత్వాన్ని కోల్పోయి సహజ అందానికి దూరమవుతాయి. తరచూ ట్రిమ్ చేయించుకోవడమూ మంచిది కాదు. ఇది శిరోజాల ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. ❑

# ఈ దుంపలో పోషకాలు ఎన్నో



**తియ్యటి రుచితో.. అందుబాటు ధరలో దొరికే చిలగడదుంపల్లో పోషకాలు ఎక్కువే. వీటిని క్రమం తప్పక తింటే.. పోషకాహార లేమిని అధిగమించొచ్చు.**

- చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్థులూ తీసుకోవచ్చు. ఇవి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. అంతర్గత అవయవాల వాపుని తగ్గిస్తాయి. ఫైబ్రినోజెన్ రక్తం గడ్డకట్టకుండా సాయపడుతుంది.
- ఇందులో ఉండే కెరొటినాయిడ్స్, విటమిన్ ఏ వంటివి కంటిచూపుని మెరుగు పరుస్తాయి. వ్యాధినిరోధక శక్తి పెంపొందిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తాయి.
- ఈ దుంపల్లో మనికి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయ పడతాయి. ❑

# సోయా రుచులు

**ఇంట్లో ఏం లేకపోతే.. మీల్‌మేకర్లు ఉరఫ్ సోయా వడియాలు ఉంటే చాలు రుచులతో మాయాజాలం చేసేయొచ్చు. నాన్‌వెజ్ రుచిని తలపించే ఈ సోయాతో మంచూరియాలు, బిర్యానీలు చేసి ఇంట్లో మంచి మార్కులు కొట్టేయొచ్చు. పోషకాలు నిండుగా ఉండే సోయా వంటకాలివి.**




## సోయా ఫ్రై

**కావాల్సినవి :** సోయాచంక్స్-రెండు కప్పులు, ఉల్లిపాయ-1, పచ్చిమిర్చి-మూడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు- చెంచా, నూనె-4 చెంచాలు, ఆవాలు-తాలింపుకోసం, కరివేపాకు రెబ్బ-ఒకటి, కారం-చెంచా, ధనియాలపొడి-2 చెంచాలు, జీలకర్రపొడి-పావు చెంచా, గరంమసాలా-అరచెంచా, పసుపు-పావుచెంచా, మిరియాలపొడి-పావుచెంచా.

**తయారీ :** కొద్దిగా ఉప్పువేసిన వేడినీళ్లలో సోయాచంక్స్‌ని పావుగంటపాటు నానబెట్టుకోవాలి. తర్వాత చంక్స్‌ని పిండి పక్కనపెట్టుకోవాలి. ఒక కడాయిలో కొద్ది నూనె వేసి వేడెక్కాక అందులో ఆవాఉ, కరివేపాకు, ఉల్లిపాయ ముక్కలు, మిర్చి వేసి ఎర్రగా వేయించుకోవాలి. అల్లం, వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేంతవరకూ వేయించుకోవాలి. సోయాచంక్స్ వేసికలిపి పావుకప్పు నీరుపోసి మూతపెట్టి ఆ నీళ్లన్నీ ఇగిరిపోనివ్వాలి. ఆ తర్వాత మసాలా పొడులన్నీ వేసుకుని మరో రెండు చెంచాల నూనె వేసుకుని మంట పెంచి చంక్స్‌ని వేయించుకోవాలి. ఆ పొడులు అందుబాటులో లేకపోతే.. చికెన్ మసాలా వేసి వేయించుకున్నా సరిపోతుంది.

## కట్‌లెట్....



**కావాల్సినవి :** మీల్‌మేకర్-కప్పు, ఉడికించిన బంగాళదుంపలు-రెండు, అల్లం-చిన్నముక్క, ఉల్లిపాయ-ఒకటి, కొత్తిమీర తరుగు-రెండు చెంచాలు, పచ్చిమిర్చి-రెండు, జీలకర్ర-చెంచా, కారం-చెంచా, గరంమసాల-అరచెంచా, ధనియాపొడి-అరచెంచా, ఆమ్‌చూర్‌పొడి- అరచెంచా, చాట్ మసాల-అరచెంచా, బ్రెడ్‌పొడి- ముప్పావు కప్పు, ఉప్పు తగినంత, నూనె-డీప్ ఫ్రైకి సరిపడా, బైడిగ్

**తయారీ :** మీల్‌మేకర్‌ని పావుగంట పాటు వేడినీళ్లఓ నానబెట్టి.. వాటిల్లోని నీరంతా పిండేయాలి. తర్వాత వాటిని మిక్సీలో వేసి చిన్నముక్కలు చేసుకోవాలి. వీటిని ఒక పాత్రలోకి తీసుకుని ఉడికించిన బంగాళదుంపల్ని చేత్తో మెదుపుకొని వేసుకోవాలి. ఇందులోని ఉల్లిపాయముక్కలు అల్లం తురుము కొత్తిమీర తరుగు, పచ్చిమిర్చి ముక్కలు వేసుకోవాలి. తర్వాత జీలకర్ర, కారం, గరంమసాల, ధనియాల పొడి, చాట్‌మసాల, ఆమ్‌చూర్‌పొడి, తగినంత ఉప్పు వేసి ముద్దగా కలపాలి. నచ్చిన ఆకృతిలో కట్‌లెట్‌లుగా చేసి పక్కన పెట్టుకోవాలి. కార్న్‌ఫ్లోర్, మైదాలతో తగినన్ని నీళ్లు పోసి కలపి పక్కన పెట్టుకోవాలి. బాండీలో నూనె పోసి డీప్ ఫ్రైకి తగ్గట్టుగా వేడి చేయాలి. ఇపుడు కట్‌లెట్లని మైదా మిశ్రమంలో ముంచి తర్వాత బ్రెడ్‌పొడిలో దొర్లించి నూనెలో వేయాలి. రెండు వైపులా దోరగా వేయించుకోవాలి. వీటిని గ్రీన్ చట్నీ లేదా టొమాటో సాస్‌తో సర్వ్ చేసుకోవచ్చు.

## మంచూరియా...

**కావాల్సినవి :** సోయాచంక్స్-రెండు కప్పులు, నీళ్లు-4 కప్పులు, మైదా-పావుకప్పు, మొక్కజొన్నపిండి-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లిపేస్ట్ చెంచా, ఉప్పు, మిరియాలపొడి రుచికి తగినంత, నూనె-ఒకటిన్నర కప్పు, గ్రేవీకోసం: నూనె-నాలుగు చెంచాలు, వెల్లుల్లి పలుకులు-రెండు చెంచాలు, అల్లం తురుము-చెంచా, పచ్చిమిర్చి తురుము-చెంచా, ఉల్లిపాయ ముక్కలు-అరకప్పు, క్యాప్సికమ్ ముక్కలు-అరకప్పు, వైట్ వెనిగర్-చెంచా, సోయాసాస్-చెంచా, చిల్లీసాస్-2, చెంచాలు, టొమాటో సాస్-2 చెంచాలు, ఉప్పు తగినంత, నీళ్లు కప్పు, ఉల్లిపొరక ఒక కాడ.



**తయారీ :** ఒక పాన్‌లో నీళ్లు పోసుకుని కొద్దిగా ఉప్పు వేసుకుని సోయాచంక్స్ మృదువుగా అయ్యేంతవరకూ ఉడికించుకుని తర్వాత నీళ్లు వార్చి చంక్స్‌లోని నీరంత పోయేలా పిండేయాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె పోసుకుని అందులో సోయాచంక్స్‌ని వేసి కరకరలాడేలా వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో మైదా, కార్న్‌ఫ్లోర్, ఉప్పు, మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లి ఫేస్ట్, వేయించిన సోయాచంక్స్ వేసుకుని కలుపుకోవాల. వీటిన నూనెలో డీప్ ఫ్రై చేసుకుని పక్కన పెట్టుకోవాలి ఇక గ్రేవీ కోసం.. ఒక పాన్‌లో కొద్ది నూనెపోసి అందులో వెల్లుల్లి పలుకులు, అల్లం పచ్చిమిర్చి పలుకులు వేసి నిమిషం పాటు వేయించుకోవాలి. మాడిపోనివ్వద్దు. ఆ తర్వాత ఉల్లిపాయలు, క్యాప్సికమ్ ముక్కలు, వెనిగర్, సోయాసాస్, చిల్లీసాస్, టొమాటోసాస్ వేసి మరో నిమిషంపాటు వేయించాలి. ఎక్కువ సేపు వేయిస్తే ముద్ద అయిపోతాయి. ఇందులో కప్పు నీళ్లు కాస్త ఉప్పు వేసి అఇ దగ్గరకు వస్తున్నప్పుడు అందులో సోయా చంక్స వేసి రెండు నిమిషాలు ఉంచితే మంచూరియా సిద్ధం.

## సోయా రైస్

**కావల్సినవి :** మీల్‌మేకర్-కప్పు, ఉల్లిపాయలు-రెండు, నానబెట్టిన బఠానీలు-పావుకప్పు, బిర్యానీ ఆకు-ఒకటి ఉప్పు-తగినంత, పచ్చిమిర్చి, నాలుగు, జీలకర్ర-అరచెంచా, తరిగిన కొత్తిమీర-రెండు చెంచాలు, గడ్డ పెరుగు-రెండు చెంచాలు, సన్న బియ్యం-రెండు కప్పులు, టొమాటో-ఒకటి, లవంగాలు-రెండు, దాల్చినచెక్క-చిన్నది, పసుపు-పావుచెంచా, నీళ్లు నాలుగు కప్పులు, నెయ్యి-మూడు చెంచాలు, నిమ్మరసం-చెంచా.



**తయారీ :** బియ్యాన్ని 10 నిమిషాలు నీళ్లలో నానబెట్టుకోవాలి. మీల్ మేకర్లని వేడి నీళ్లలో 20 నిమిషాలు పాటు నాననివ్వాలి. స్టౌపై కుక్కర్ పెట్టి నెయ్యి వేసి వేడి చేయాలి. అందులో జీలకర్ర, లవంగాలు చెక్క వేయించాలి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు, టొమాటో, పచ్చిమిర్చి ముక్కలు, బిర్యానీ ఆకు, బఠానీలు వేసి కలియబెట్టాలి. కాసేపటి తర్వాత నీళ్లు పిండేసిన మీర్ మేకర్లని కడాయిలో వేసుకోవాలి. తర్వాత పెరుగు, బియ్యం పసుపు వేసి సరిపడా నీళ్లు, ఉప్పు వేయాలి. చివర్లో నిమ్మరసం కూడా వేసి మూత పెట్టి మూడు విజిల్స్ రానివ్వాలి. దాన్ని మరో గిన్నెలోకి తీసుకొని కొత్తిమీర చల్లుకుంటే వేడి వేడి మీల్ మేకర్ రైస్ రెడీ. దీన్ని రైతాతో తింటే అద్భుతం అనాల్సిందే. ❑

# దేవుడిని ప్రార్థిస్తే చాలు..

'అయితే ఇశ్రాయేలీయులు ఆరిననేలను సముద్రము మధ్యనున్నప్పుడు ఆ నీళ్ల వారి కుడి యెడమ ప్రక్కలను గోడవలె నుండెను. ఆ దినమున యెహోవా ఐగుప్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించెను. ఇశ్రాయేలీయులు చచ్చిన ఐగుప్తీయులను సముద్రతీరమున చూచిరి. యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవాయందును ఆయన సేవకుడైనా మోషేయందును నమ్మకముంచిరి' (నిర్గ 14:29,30,31).



యెహోవా దేవుడు ఎర్రసముద్రాన్ని ఆరిన నేలగా చేసి, ఇశ్రాయేలీయులను కాపాడిన సంగతి మనకందరికీ తెలిసిందే. అదే సముద్రంలో ఐగుప్తీయులను హత మార్చాడు. ఈ దృశ్యాన్ని ఆనాటి ఇశ్రాయేలీయులు కళ్లారా చూశారు. తమను దేవుడు ఏవిధంగా రక్షించాడు, తమ శత్రువులైన ఐగుప్తీయులను ఎలా నాశనం చేశాడో చూశారు. దేవుడిని విశ్వసించారు. మోషేపై నమ్మకాన్ని ఉంచారు. అయితే ఈ నమ్మకం ఎక్కువ కాలం నిలబడలేదు. వారికి తాగేందుకు నీరు లేనప్పుడు, తినేందుకు మాంసం లేనందుకు గొణిగారు, సణుగుకున్నారు. మోషేకు, దేవుడికి వ్యతిరేకంగా మాట్లాడి, దేవుడి ఉగ్రతకు గురయ్యారు. వారి అపనమ్మకమే వారిని కనాను దేశానికి చేర్చలేకపోయింది. ఐగుప్తుదేశం నుంచి బయలుదేరిన వారిలో కేవలం యెహోషువ, కాలేబులు తప్ప మిగిలినవారంతా అరణ్యంలోనే మరణించారు. మరణించిన వారి సంతానం కనాను దేశంలోకి చేరుకుని, దేవుడి దీవెనలను అనుభవించారు. మనజీవితంలో కూడా దేవుడు చేసిన అనేక అద్భుతాలను అనుభవించాం. దేవుడిని విశ్వసించాం. అయితే ఈ విశ్వాసం అన్నివేళల్లో స్థిరంగా ఉండడం లేదు. కష్టాలు, బాధలు, నష్టాలు వచ్చినప్పుడు అసలు దేవుడు ఉన్నాడా? అనే అనుమానం కలుగుతుంది. లేదా దేవుడు నన్ను పట్టించుకోవడం లేదని భావిస్తాం. తద్వారా ఆధ్యాత్మిక బలహీనతలో పడిపోతున్నాం. 'యేసుక్రీస్తు నిన్న, నేడు, ఒక్కటే రీతిగా ఉన్నాడు' (హెబ్రీ 13:8). ఆయన మారని, మార్పులేని దేవుడు. 'యెహోవానైన నేను మార్పులేనివాడను గనుక యాకోబు సంతతివారైన మీరు లయముకాలేదు' (మలాకీ 3:6). ఈ వాగ్దానాన్ని నమ్మి, తిరిగి దేవుడి కృపాసనం వద్దకు చేరి, విన్నవించుకుందాం. చాలాసార్లు మనం ప్రార్థనలోను, విశ్వాసంలో బలహీనంగా ఉండిపోవచ్చు. అయినా మారని దేవుడి వద్దకు విశ్వాసంతో ప్రార్థిస్తే, తిరిగి మనల్ని బలపరుస్తాడు. అవిశ్వాసంతో పతనమైన మన పితరులవలె ఉండకుండా, విశ్వాసంతో దేవుడిని వెంబడిద్దాం. ఒకవేళ విశ్వాసంలో పడిపోయినా పర్వాలేదు. ప్రార్థన అపివేసినా బాధపడవద్దు. ఇప్పటికైనా దేవుడు మనల్ని తనవద్దకు రమ్మని పిలుస్తున్నాడు. క్షమించమని వేడుకుని, 'దేవా! నన్ను తిరిగి బలపరచు, పడిపోకుండా కాపాడు' అనే చిన్న ప్రార్థన చాలు. దేవుడు ఆయనే మనల్ని ఆదుకుంటాడు.

అంతర్వాణి

-పి.వాణిపుష్ప

# శరీరాన్నీ మెదడునూ సేదతీరుస్తుంది..

జబ్బు చేశాక మందులు వేసుకోవడం కంటే రాకుండానే జాగ్రత్తపడటం మేలు కదా! అందుకు యోగాను మించింది లేదు. పిల్లలు అనారోగ్యాల బారిన పడకుండా ఉల్లాసంతో, ఉత్సాహంగా ఉండాలంటే గుప్తపద్మాసనం వేయించండి.

**ఇలా చేయాలి ..** ముందుగా పద్మాసనంలో కూర్చోవాలి. ఆ భంగిమలోనే నెమ్మదిగా బోర్లా పడుకుని రెండు చేతులూ ముందుకు చాచాలి. పొట్ట మీద ఒత్తిడి తగులుతుండగా.. నెమ్మదిగా చేతులను వెనక్కి తీసివెళ్లి నమస్కార ముద్రలో ఉంచాలి. ఇలా ఎంత సేపు ఉండగలగతే అంతసేపు ఉండి తర్వాత రెండు అరచేతులనూ కింద ఉంచి వాటిపై బరువు మోపుతూ మోకాళ్ల మీద పైకి లేవాలి. ముడిచి ఉన్న కాళ్లను నెమ్మదిగా తీసి మామూలుగా కూర్చుని సేదతీరాలి.



# ఆరెంజ్ ఆర్మీలోకి పృథ్వీషా



**న్యూఢిల్లీ:** ఈఏడాది ఐపిఎల్‌లో దారుణంగా విఫలం అయిన సన్‌రైజర్స్ వచ్చే ఐపిఎల్‌కోసం ఇప్పటి నుంచే ఫోకస్ పెంచింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు మాత్రమే విజయం సాధించిన ఆరెంజ్ ఆర్మీ టేబుల్‌లో చివరిస్థానిలో నిలిచింది. టీమ్ హెడ్‌కోచ్ బ్రియాన్ లారా తీరుపైనా యజమాని కావ్యమారన్ అసంతృప్తితో ఉన్నారు. జట్టుతోపాటు సపోర్టింగ్ సిబ్బందినికూడా మార్చేందుకు నిర్ణయించుకున్నారు. మినీవేలంకోసం ఇప్పటినుంచే ప్రనణాళికలు సిద్ధంచేస్తున్నారు. ప్రతిభ కలిగిన యువ ఆటగాళ్లను అన్వేషించేందుకు టాలెండ్ స్కౌట్స్ కూడా నియమించారు. శుభమన్‌గిల్‌తో పాటు పృథ్వీషాను ట్రేడింగ్ విండోద్వారా తీసుకొచ్చే ప్రయత్నాలుచేస్తున్నారు. ఇప్పటికే ఆఫ్రాంచైజీలతో చర్చలుకూడా జరిపారు. వారికోసం స్టార్ పేసర్లను కూడా వదులుకుంటామనే ఆఫర్ ఇచ్చారని టీమ్ మేనేజ్‌మెంట్‌ప్రతినిధులు చెపుతున్నారు. ఢిల్లీ కేపిటల్స్ వదులుకోవాలనిచూస్తున్న పృథ్వీషాను రాబట్టుకోవాలనిచూస్తోంది. మిని వేలంలో నైనా ఆతడిని తీసుకోవాలనిచూస్తోంది. టాప్‌ప్లేయర్లను తీసుకుని చేతులు కాల్చుకున్న సన్‌రైజర్స్ యువ ఆటగాళ్లను ఎంపికచేసేపనిలోపడింది.

## టీమిండియా జట్టులోకి ట్యాక్సీవాలా కొడుకు!



**పాట్నా:** టీమిండియాకు వెస్టిండీస్ పర్యటనలో ఒక ట్యాక్సీ వాలా కుమారుడు ఎంపికయ్యాడు. మహ్మద్‌షమీకి రెస్ట్ ఇచ్చిన సెలక్టర్లు ఆతనిస్థానంలో ముకేష్ కుమార్‌కు ఛాన్స్ ఇచ్చారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ముకేష్ ఎంతో కష్టపడి టీమిండియాలో స్థానం సాధించాడు. గత ఏడాది దక్షిణాఫ్రికాతో వన్డేల సిరీస్‌కు ఎంపికయినా తుది జట్టులో చోటు సాధించలేదు. తర్వాత ఐపిఎల్‌లోభారీ ధర పలికి ఆర్థికంగా బలపడిన ముకేష్ కుమార్ తన బౌలింగ్‌లో జోరు చూపిస్తూ వచ్చాడు. దేశవాళీ క్రికెట్‌లో బెంగాల్‌కు ఆడుతున్నా ముకేష్‌కుమార్ బీహార్‌లోని గోపాల్‌గంజ్‌కు చెందిన వాడు. క్రికెట్‌పై ఆసక్తితో ఆర్మీ పరీక్షలకు వెళ్లినా ఉద్యోగం సాధించలేకపోవడంతో క్రికెట్‌పైనే ఎక్కువ ఫోకస్‌పెట్టాడు.

2008లో ప్రారంభం అయిన ముకేష్ క్రికెట్ జర్నీ పాట్నావేదికగా జరిగిన 25 ఓవర్ల టోర్నీలో ఏడు మ్యాచ్‌లు ఆడాడు. ముకేష్ 34 వికెట్లతో సత్తా చాటి బీహార్ అండర్19 టీమ్‌కు ఎంపికయ్యాడు. 2012లో డిగ్రీపూర్తిచేసిన ముకేష్‌కు క్రికెట్‌పై మక్కువ ఉందని తెలిసిన తండ్రి ఆతడిని కోల్‌కత్తాకు పంపించాడు. కోల్‌కత్తాలో ట్యాక్సీ నడుపుతు జీవనం కొనసాగించాడు. కోల్‌కత్తాకు వచ్చాక కాళీఘాట్‌క్లబ్‌లో ముకేష్‌చేరాడు. ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న తండ్రికి సాయంగా డివిజన్‌లీగ్‌క్రికెట్ ఆడుతూ రోజుకు 500 సంపాదించేవాడు. బెంగాల్‌క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ట్రయల్స్ ముఖేష్ టర్నింగ్‌పాయింట్‌గా నిలిచింది. ఐపిఎల్‌లో ఐదు కోట్ల భారీ ధర పలికాడు. ఢిల్లీకేపిటల్స్ తరపున మంచి ప్రదర్శన చూపించాడు. ఇపుడు వెస్టిండీస్ పర్యటనకు ఎంపికయ్యాడు. బిసిసిఐ మాజీ అద్యక్షుడు గంగూలీకి ఎంతో రుణపడి ఉంటానని ముకేష్ చెప్పాడు.



## విండీస్‌టూర్‌కు ఎంపికపై సైనీ ఆశ్చర్యం!

**ముంబయి:** కౌంటీ క్రికెట్‌లు ఆడుతున్న తనకు ఒక్కసారిగా విండీస్‌టూర్‌కు అవకాశం రావడంతో ఎంతో ఆశ్చర్యం కలిగిందని సీనియర్‌క్రికెటర్ నవదీప్‌సైనీ పేర్కొన్నాడు. ఉమేశ్ యాదవ్ స్థానంలో నవ్‌దీప్‌సైనీని ఎంపికచేసారు. 2021 నుంచి టెస్టులే ఆడని సైనీ వెస్టిండీస్ టూర్‌కు ఎంపికకావడం ఆతనికే ఆశ్చర్యం వేస్తోంది. కౌంటీ క్రికెట్‌కోసం యుకెకు వచ్చానని, ఎయిర్‌పోర్టునుంచి బయటకు వస్తుంటేనే వెస్టిండీస్‌టూర్‌కు ఎంపికయ్యానని తెలిసిందన్నాడు. విండీస్ పర్యటనకు రెండోసారి వెళుతున్నానని, మొదటిసారి నాకు ఆడే అవకాశం రాలేదని, పిచ్‌లు చాలా స్లోగా నెమ్మదిగా ఉండే విండీస్‌లో తప్పక రాణిస్తానని ధీమా వ్యక్తంచేసాడు. కౌంటీల్లో వర్సెస్టర్‌షైర్ తరపున నాలుగు మ్యాచ్‌లు ఆడేందుకు సైనీ ఒప్పందం చేసుకున్నాడు. ఆదివారం డెర్బీషైర్‌తో మ్యాచ్ ఆడిన తర్వాత సైనీ విండీస్‌కు బయలుదేరే ఛాన్స్ ఉంది.

## స్వగ్రామంలో నటరాజన్ సొంత క్రికెట్ స్టేడియం



**చెన్నై:** టీమిండియాపేసర్ సన్‌రైజర్స్ జట్టు యార్కర్ల కింగ్ టి నటరాజన్ తన స్వగ్రామంలో సొంతంగా క్రికెట్ స్టేడియం నిర్మించాడు. తన లాంటి పేద క్రికెటర్ల కోసం మైదానం నిర్మించి ఉచితంగా కోచింగ్ ఇస్తానని ఐపిఎల్‌లోకి వచ్చిన కొత్తలో చెప్పిన నటరాజన్ అన్నమాట నిలబెట్టుకున్నాడు. తమిళనాడు సేలం జిల్లాలోని తన స్వగ్రామం చిన్నప్పంపట్టిలో క్రికెట్‌స్టేడియం ప్రారంభించాడు. అంతర్జాతీయ స్థాయిలోనిర్మించిన స్టేడియంను టీమిండియా వెటరన్ వికెట్ కీపర్ దినేశ్‌కార్తీక్ ప్రారంభించాడు.

తమిళనాడుక్రికెట్ అసోసియేషన్ పెద్దలతోపాటు తమిళనాడు క్రికెటర్లు అభిమానులు హాజరయ్యారు. దినేశ్ కార్తీక్‌తో పాటు నటరాజన్ తల్లితండ్రులు రిబ్బన్ కట్‌చేసి ఈస్టేడియం ప్రారంభించారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ నటరాజన్‌కృషిని ప్రశంసించింది. బ్యాటింగ్‌కోచ్ హేమాంగ్ బదోని కూడా స్టేడియం సందర్శించాడు. ఐపిఎల్‌లో భారీ ధరపలికిన నటరాజన్ సొంత గ్రామంలో స్టేడియం నిర్మిస్తానని చెప్పాడు. మైదానం కోసం భూమిని కొనుగోలుచేసి నిర్మించాడు. 2019-20లో ఆస్ట్రేలియా పర్యటనకు నెట్ బౌలర్‌గా వెళ్లిన నటరాజన్ అనూహ్య పరిస్థితుల్లో జట్టులోకి వచ్చి మూడు ఫార్మాట్లలో అరంగేట్రం చేసాడు. ఆ తర్వాత మోకాలి గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఐపిఎల్ 2023లోనూ రాణించలేకపోయాడు.

## టీమిండియాకు లెఫ్ట్‌హ్యాండర్స్ ఎంతో అవసరం: రవిశాస్త్రి

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌లో టీమిండియా ఎలా ఉండాలనేదానిపై మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అంచనాలు చెప్పాడు. టాప్‌సిక్స్‌లో కనీసం ఇద్దరు లెఫ్ట్‌హ్యాండర్లను చూడాలని ఉందన్నాడు. టీమిండియాలో సీనియర్లను రీప్లేస్ చేసేంత లెఫ్ట్‌హ్యాండ్ ట్యాలెంట్ మనవద్ద ఉందని, ఇప్పటినుంచే వారిలో కొందరని సాన పెడితే ప్రపంచ కప్ సమయానికంతా మెరికలుగా మారతారన్నాడు. వన్డే వరల్డ్‌కప్‌లో భారత జట్టు బ్యాటింగ్ టాపార్డర్‌లోకనీసం ఇద్దరు లెఫ్ట్ బ్యాటర్లను చూడాలనుకుంటాననన్న రవిశాస్త్రి ఈ ఇద్దరూ ఓపెనర్లే కానవ సరంలేదన్నాడు. టాప్‌ఫోర్‌లో ఒకరు, టాప్ సిక్స్‌లో ఇద్దరుఅయితే జట్టు సమతూకంగా మారుతుందన్నాడు. లెఫ్ట్ బ్యాటర్లలో యశస్వీజైస్వాల్, తిలక్‌వర్మ, సాయిసుదర్శన్‌లకు మంచి ట్యాలెంట్ ఉందని, సీనియర్లను భర్తీచేసే సామర్థ్యం ఉందన్నాడు. నేహాల్ వధేరా, రికూసింగ్ వంటివారుకూడా లైన్‌లోఉన్నారన్నాడు. వీరికి ఇప్పటినుంచే శిక్షణ ఇస్తే మెరికల్లా తయారవుతారన్నాడు.







**HYDERABAD: SOMAJIGUDA:** RKS: 9848866685 | **MALAKPET:** RKS: 9866819121 | **KUSHAIGUDA:** RKS: 7799779999 | **KOMPALLY:** RKS: 9553395534 | **BACHUPALLY:** SAI SERVICE: 7331144960 | **GACHIBOWLI:** JAYABHERI AUTOMOTIVES: 7799758228 | **HAYATNAGAR:** JAYABHERI: 9281054821 | **VARUN MOTORS–VANASTHALIPURAM**: 6303952406 | **LB NAGAR**: 9701223576 | **BEGUMPET:** 9985575557 | **MADHINAGUDA:** 9515637317 | **HABSIGUDA:** 9703378143 | **B.N.REDDY NAGAR**: 9573816767 | **BANJARAHILLS**: 9989474453 | **SERILINGAMPALLY:** PAVAN MOTORS: 7995013112 | **SHAMSHABAD:** ADARSHA AUTOMOTIVE: 9581906633 | **TRIMULGHERRY:** ACER: 9154073240 | **OLD ALWAL:** ADARSHA AUTOWORLD: 6309888308 | **SECUNDERABAD:** AUTOFIN: 8885040011 | **MADHAPUR:** GEM: 9912458000 | **KHARMANGHAT:** KALYANI MOTORS: 9100102754 | **HIMAYATNAGAR:** MITHRA: 9949213607 | **MEDIPALLY:** MITHRA: 7799886249 | **NACHARAM:** 7386780127. **TELANGANA: NALGONDA:** PAVAN MOTOR: 8790902165 | **NIZAMABAD:** VARUN MOTOR: 8886622323 | **MAHABUBNAGAR:** SRI JAYARAMA MOTOR: 8096990091 | **KARIMNAGAR:** ADARSHA AUTOWORLD: 7337442380 | VARUN MOTORS: 9640248417 | ADARSHA AUTOMOTIVES: 7799784428 | **WARANGAL:** ADARSHA AUTOMOTIVES: 8886236633 | WIN MOTORS: 9160170946 | ADARSHA AUTO WORLD: 8121008962.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.